ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

★★★★★★

అమరావతి కృష్ణా


బుధవారం 23 ఆగస్టు 2017



జయహో జానపదం.!

- అలరించిన నృత్య ప్రదర్శనలు
- కిటకిటలాడిన సంగీత కళాశాల ప్రాంగణం
- ఇతర జిల్లాల నుంచి హాజరైన కళా బృందాలు
- అంగరంగ వైభవంగా ప్రపంచ జానపద దినోత్సవం

6 లో



20

ఆరుగురితో కమిటీ



- దుర్గ గుడి ఈవో నిర్ణయాలపై దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి వద్ద పంచాయితీ
- ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- సీఎం ప్రణాళిక ప్రకారమే అభివృద్ధి

ఇంద్రకీలాద్రి పైన, పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పంచాయితీ ప్రభుత్వ పెద్దల వద్దకు వెళ్లింది. ఈవో సూర్యకుమారి నిర్ణయాలపై రెండు రోజుల క్రితం మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వద్ద పంచాయితీ పెట్టిన కమిటీ సభ్యులు మంగళవారం దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి మన్మోహన్‌సింగ్‌తో భేటీ అయ్యారు. పాలక మండలి సభ్యులు, ఈవో అభిప్రాయాలను కూలంకషంగా విన్న ముఖ్య కార్యదర్శి ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో గౌరంగబాబు, ఈవో సూర్యకుమారి, ఇద్దరు సభ్యులతో పాటు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ ఉంటారు. సీఎం ఆలోచనలకు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేయాలో ఈ కమిటీ నిర్ణయిస్తుంది.

12 లో

దరఖాస్తుల వెల్లువ



పామర్రు మండలంలో వందల్లో వచ్చిన దరఖాస్తులు

- కుటుంబ ప్రయోజన పథకానికి స్పందన
- పామర్రు మండలంలో అత్యధికంగా 15 రోజుల్లో సుమారు 500 దరఖాస్తులు
- అవగాహనా లేమితో ఆర్థిక వ్యయం
- రెవెన్యూ సిబ్బందికి అధిక భారం

19




మంగినపూడి పోలీసు అవుట్‌పోస్టు ప్రాంగణంలో తాగి పడేసిన మందుసీసాలు, వాటర్ ప్యాకెట్లు

దీనస్థితి

- అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా...
- నిర్వీర్యం అయిపోతున్నాను...
- సార్... ఓ సారి నా మొర ఆలకించండి

19 లో

ఎస్పీ త్రిపాఠికి మంగినపూడి బీచ్ అవుట్ పోలీస్‌స్టేషన్ వేడుకోలు



కిలో ఒక్క రూపాయే!

- జిల్లాలో 4,865 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు
- పాల ఉత్పత్తి పెంపే లక్ష్యం
- మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగుకు చర్యలు

8 లో

ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం

- బ్యాంకుల సమ్మె విజయవంతం



మచిలీపట్నం ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి ఎదుట సమ్మె చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

8 లో

నేత్రదానమే మేలు





- మరణంలోనూ వేరొకరి జీవితానికి వెలుగులు ● అందరూ ముందుకొస్తే అంధత్వాన్నే తరిమేయొచ్చు
- దేశంలో 40 లక్షల మంది అంధులు ● ఏటా కోటి మంది మృతి ● నేత్రదానం చేసే వారి సంఖ్య 22 వేలే
- సెప్టెంబరు 8 వరకు నేత్రదాన పక్షోత్సవాలు ● అందరిలోనూ అవగాహన పెంచే దిశగా కృషి

ఒక్క క్షణం కళ్లు మూసుకుంటేనే చీకటి ప్రపంచంలో ఉంటున్నామనే భావన. అలాంటిది శాశ్వతంగా కంటి చూపును కోల్పోయిన వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేం. శరీరంలోని అన్ని అవయవాలూ చురుగ్గా పనిచేస్తున్నా అంధత్వం కారణంగా ఈ ప్రపంచాన్ని చూడలేని వారు దేశంలో 40 లక్షల మంది ఉన్నారు. వారిలో కొంతమందికి శాశ్వతంగా చూపురాని పరిస్థితి. మరికొంత మందికి చూపువచ్చే అవకాశం ఉన్నప్పటికీ అవసరమైన నేత్రాలు లభించని దుస్థితి. ప్రమాదాలు, ప్రకృతి వైపరిత్యాలు, బలవన్మరణం, గుండెపోటు ఇంకా అనేక కారణాలతో నిత్యం దేశంలో వేలాది మంది చనిపోతున్నారు. వారంతా తమ నేత్రాలను దానం చేస్తే ఆ ఈ దేశంలో అంధత్వాన్నే నిర్మూలించవచ్చు. అందరి జీవితాల్లోనూ వెలుగులు నింపొచ్చు.


పటమట : సంవత్సరానికి కోటి మంది మృత్యువాత పడుతుంటే 22 వేలమంది మాత్రమే నేత్రదానం చేస్తున్నారు. వారిలోనూ అధికంగా 40 సంవత్సరాలు దాటిన వారే ఉంటున్నారు. 40 సంవత్సరాల లోపు వారి నేత్రాలు మరొకరికి చూపునివ్వడానికి సహకరిస్తాయని వైద్యులు చెబుతున్నారు. అందుకే నేత్రదానంపై అవగాహన కల్పించడం కోసం 1996వ సంవత్సరం నుంచి ఆగస్టు 25 - సెప్టెంబరు 8 మధ్య దేశంలో నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహించడం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ 15 రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ఐ బ్యాంకుల ద్వారా సేవలు

నేత్రదానం ద్వారా అంధులకు చూపువ్వాలనే సద్దుద్దేశంతో కొంతమంది ఎప్పటి నుంచో ఐ బ్యాంకులను స్థాపించి నేత్రదానంపై విస్తృత ప్రచారాలను చేస్తున్నారు. మరణించిన వ్యక్తుల కుటుంబ సభ్యుల అనుమతితో వారి నేత్రాలను సేకరించి, అంధులకు అమర్చి, వారి జీవితాల్లో వెలుగునివ్వడంలో చాలా వరకు విజయం సాధిస్తున్నారు. దేశంలో 400 ఐ బ్యాంకులను ఏర్పాటు చేయగా, నగరంలో మొట్టమొదటి సారిగా అరవింద ఐ బ్యాంకును, తరువాత స్వేచ్ఛా గోరా ఐ బ్యాంకును స్థాపించారు.

నేత్రదానం చేయాలంటే..

నేత్రాలను దానం చేయడానికి ఎలాంటి ఒప్పంద పత్రాలూ ఉండవు. కొంతమంది మానవతావాదులు స్వయంగా ముందుకు వచ్చి తమ మరణం తరువాత నేత్రాలను సేకరించవచ్చని ఆయా ఐ బ్యాంకులకు దరఖాస్తు సమర్పించినా, ఆ వ్యక్తులు చనిపోయిన తరువాత కుటుంబ సభ్యులు అందుకు వ్యతిరేకిస్తే వారి నేత్రాలను సేకరించరు. ఆకస్మికంగా వ్యక్తులు మరణిస్తే, అప్పటికపుడు కుటుంబ సభ్యులు సమాచారమిచ్చినా, వారి ఆమోదంతోనే నేత్రాలను తొలగిస్తారు. మరణించిన ఆరు గంటల లోపు మృతిని ఐబాల్స్ సేకరించాలి. వాటిని 24 గంటల వ్యవధిలో వేరొకరికి అమర్చాలి. ముందుగా సేకరించిన నేత్రాలు ఆరోగ్యంగా ఉన్నదీ లేనిదీ పరీక్షిస్తారు. ఆ ఆరోగ్యంగా ఉంటేనే వేరొకరికి అమర్చుతారు.



చూపు కోల్పోవడానికి కారణాలు...

పౌష్టికాహార లోపం, చక్కెర వ్యాధి, బీపీ వల్ల కంటిలో శుక్లాలు ఏర్పడి క్రమంగా కంటిచూపును కోల్పోతారు. చూపు మసకబారుతున్న సమయంలోనే శుక్లాలను గుర్తించి, ఆపరేషన్ చేయడం ద్వారా అంధత్వ సమస్యను నివారించవచ్చు. పౌష్టికాహార లోపం వల్ల రెటీనా, కంటి గుడ్డుకు గాయాలవడం, కంటికలకలు, కళ్ళలో నీరు నిల్వ ఉండటం ద్వారా ఇన్‌ఫెక్షన్ వచ్చి కంటి చూపు కోల్పోతారు. ఈ సమస్యల ద్వారా చూపు కోల్పోయిన వారికి తిరిగి వేరే వారి నేత్రాలను అమర్చి చూపునివ్వొచ్చు. అయితే కంటినరం బలహీనపడినా, లేదా కార్నియాలో ఎండోతీరియల్ కణాలు నశించినా, శాశ్వతంగా చూపును కోల్పోతారు. విటమిన్ ఏ లోపం వలన కంటి సమస్యలు సంక్రమిస్తాయి. విటమిన్ ఏ లోపించకుండా పాలు, గుడ్లు, ఆకుకూరలను తీసుకోవాలి.

నేత్రదాన సంవత్సరంగా ప్రకటించాలి



ప్రభుత్వం ఏదో ఒక సంవత్సరాన్ని నేత్రదాన సంవత్సరంగా ప్రకటించాలి. ఇలా చేస్తే దేశంలో కంటిచూపు కోల్పోయిన 40 లక్షల మందిలో 20 లక్షల మందికి ఏడాది తిరిగే సరికి తిరిగి కంటిచూపును ఇవ్వగలం. దీనిని ఆచరణలోకి తీసుకురావాలి. పలు మార్లు అధికారులు, రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్ళాం. వినతి పత్రాలను కూడా అందజేశాం. స్వేచ్ఛ గోరా ఐ బ్యాంకు ద్వారా కళాశాలలు, గ్రామాలు, నగర పరిధిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నాం. వివిధ మతాల పెద్దలను పిలిచి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నం. స్వేచ్ఛా గోరా ఐబ్యాంకు ద్వారా ఇప్పటి వరకు 900 మందికి కంటి చూపునిచ్చాం.

- డాక్టర్ జి. సమరం

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 25 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 21, 22 తేదీలకు కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను బుధవారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజ పాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

కోలుకుంటున్న పాములలంక

- 91 మందికి వైద్య పరీక్షలు
- కొత్తగా నలుగురికి జ్వరం నిర్ధారణ
- ప్రత్యేక వైద్యశిబిరాన్ని సందర్శించిన డీప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో సీతమ్మ

పాములలంక(తోట్లవల్లూరు) : మండలంలోని పాములలంక జ్వరాల నుంచి కోలుకుంటోంది. వారం రోజులుగా జ్వరాల విజృంభణతో ప్రజలు అల్లాడిపోగా, ఒక మహిళ జ్వరంతో మృతిచెందిన విషయం విదితమే. ప్రతి ఇంటిలో జ్వరం బాధితులు నమోదయ్యారు. అయితే మంగళవారం జ్వరాలు కొంత తగ్గుముఖం పట్టాయి. డాక్టర్ గోపాల నాయక్ ప్రత్యేక వైద్య శిబిరంలో ఓపి నిర్వహించగా 91 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో కేవలం కొత్తగా జ్వరం సోకిన వారు నలుగురు మాత్రమే నమోదయ్యారని డాక్టర్ తెలిపారు. జ్వరంతో నీరసించిన 30మందికి ప్రత్యేక వైద్య శిబిరంలో సెలైన్‌లు ఎక్కించారు. డిప్యూటి డీఎంఅండ్ హెచ్‌వో సీతమ్మ ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు. జ్వరాల బాధలు చాలా వరకు తగ్గాయని, డాక్టర్లు సకాలంలో స్పందించి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు గట్టి చర్యలు తీసుకోవటం మేలు జరిగిందని సర్పంచ్ పాముల శ్రీనివాసరావు చెప్పారు. జ్వరాల నేపథ్యంలో పాములలంకలో

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

పెద్దఎత్తున పారిశుధ్య చర్యలు చేపట్టారు. దీంతో గ్రామం పరిశుభ్రంగా తయారయ్యింది.

పెద్ద బజారులో వైద్య శిబిరం ఏర్పాటు

కంచికచర్ల: స్థానిక పెద్ద బజారులో మంగళవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి డాక్టర్ టి. ప్రవీణ్ రోగులను పరీక్షించి మందులు అందజేశారు. వైరల్ జ్వరాలు ప్రబలకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. వైరల్ జ్వరాలు గురించి ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించిన డీఎంఅండ్ హెచ్‌వో ఆదేశాల మేరకు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరాలు నమోదు చేయటంతో పాటు రక్తం నమూనాలు సేకరించారు. మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని చెప్పారు. ఖాళీ డబ్బాలు, కొబ్బరి బొండాలు, ఇతర ప్లాస్టిక్ వస్తువుల్లో నీళ్లు నిల్వఉండకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమా వెంకట్రావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లాడి కోటేశ్వరరావు, సీహెచ్ఓ జీవీబీ స్వామి, హెల్త్ సూపర్‌వైజర్లు భిక్షాలు, శారద పాల్గొన్నారు.


పాములలంకలో చికిత్స అందిస్తున్న డాక్టర్



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రవీణ్

పాతుకుపోయిన సంఘాలపై నివేదిక

- ఆంధ్రజ్యోతి కథనానికి కదిలిన అధికార యంత్రాంగం
- రైతు బజార్‌లో అధిక ధరకు అమ్ముతున్న వారిపై చర్యలు
- దారిలోకి రాకుంటే స్టాల్స్ యజమానులపై సివిల్ కేసులు
- తహసీల్దార్ అబ్దుల్ రెహమాన

గుడివాడ టౌన్ : గుడివాడ రైతు బజారు లో స్టాల్స్ నిర్వహిస్తూ ఏళ్ల తరబడి పాతుకుపోయిన సంఘాలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తున్నట్టు తహసీల్దార్ అబ్దుల్ రెహమాన అన్నారు. రైతు బజారుల్లో అరాచకం అనే శీర్షికపై ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన కథనానికి స్పందించిన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన రైతు బజారులో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతు బజారులో ప్రతిస్టాల్‌ను తనిఖీ చేశారు. డ్వాక్రా స్టాల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదేళ్లుగా బినామిలతో రైతుబజారులో స్టాళ్లు నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

దన్నారు. రైతు బజారులో జరుగుతున్న అంశాలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతున్నామని, త్వరలో చర్యలు ఉంటాయన్నారు. నిర్దేశించిన ధరలకంటే రూ. మూడు ఎక్కువగా అమ్ముతున్న కొర్నిపాడుకు చెందిన బెండ రైతులు ముగ్గురిని ఒకరోజు సస్పెండ్ చేశారు. కూరగాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిస్తే సంబంధిత స్టాల్స్ వ్యాపారులపై సివిల్ కేసులు పెట్టేందుకు కూడా వెనుకాడమన్నారు. బెండ కేజీ ధర రూ.17 కాగా రూ. 20 లు అమ్ముతున్నారన్నారు. అదే విధంగా టమోటాలు, ఇతర కూరగాయలు కూడా అధిక రేట్లకు అమ్ము తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, బోర్డు రేటుకంటే అధికంగా విక్రయిస్తే వినియోగదారులు తహసీల్దార్ కార్యాలయానికి తక్షణమే ఫిర్యాదు చేస్తే సంబంధిత రైతులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతు బజారులో బినామిల పేరుతో స్టాల్స్ ఉన్నాయని వస్తున్న ఆరోపణలపై కూడా ఉన్నతాధికారులకు నివేదిక పంపుతున్నామన్నారు. అధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయన్నారు. ప్రతి స్టాల్‌లో బోర్డు నిర్ణయించిన రేట్ల పట్టికను వినియోగదారుడు చూసేలా ఎదురుగా పెట్టాలన్నారు. బోర్డుల్లో ఉన్న ధరకంటే అధిక ధరకు అమ్మటమేకాకుండా వినియోగదారులపట్ల వ్యాపారులు దురుసుగా ప్రవర్తిస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని అలాంటివి పునరావృతమైతే స్టాల్స్‌ను రద్దు చేస్తామని తహసీల్దార్ రైతు బజారు వ్యాపారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎ కృష్ణసౌజన్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


ధరలపై ఆరా తీస్తున్న తహసీల్దార్

ఆదిభొట్ల ఆదర్శప్రాయుడు

మచిలీపట్నం - కల్చరల్ : హరికథా పితామహుడు ఆదిభొట్ల నారాయణ దాసు కళాకారులకు ఆదర్శనీయుడని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. తెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఈడేపల్లి ఆంజనేయస్వామి వారి కళ్యాణ మండపంలో జరిగిన ఆదిభొట్ల నారాయణ దాసు ఆరాధనోత్సవ సభలో బాలాజీ మాట్లాడారు.ఆయనతోపాటు పైడిపాటి రాందేవ్, మడమల రాంబాబు, వెంకటేశ్వరరావు , పోతురాజు, దత్తాత్రేయశర్మ మాట్లాడుతూ నారాయణ దాసు హరికథను రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో విస్తరింపజేయడానికి చేసిన కృషి మరువలేనిది అన్నారు. నేడు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో నారాయణ దాసు శిష్యులు విస్తరించి ఉన్నారన్నారు.

కార్మికులకు అండ కాగడ

ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.డి.పి.రావు

గుడివాడ టౌన్ : ఆర్టీసి కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న కాగడా జెండా కార్మికులకు అండగా ఉందని ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.డి.ఎ.రావు అన్నారు. నేషనల్ మజ్దూర్ యూనియన్ గోల్డెన్ జూబ్లి ఉత్సవాలను గుడివాడ డిపోలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులను తాకట్టుపెట్టి స్వలాభం చూసుకుందన్నారు. రాష్ట్రం విడిపోయినప్పటికీ ఎన్ఎంయూకు నాయకత్వం లేని లోటును తీర్చి సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. కార్మికులు ప్రమాదంలో చనిపోతే రూ. పది లక్షలు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిందన్నారు. సాధారణ మరణానికి రూ. ఐదు లక్షలు ఇవ్వాలని డి మాండ్ చేస్తుందని చెప్పారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు రూల్స్‌ను తిరగరాసి 800 మందికి సెక్యూరిటీ గార్డుల పోస్టులను ఇప్పించిన ఘనత ఎన్ఎంయూదేనన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యదర్శి ఆర్ సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు దారం ఏడుకొండలు, రీజనల్‌చైర్మన్ మండలి ప్రసాద్, జోనల్‌కార్యదర్శి టి.వి.రెడ్డి, డిపో నేతలు మూర్తి, సి.వి.కె.రావు, నానిబాబు, నాయక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

25 విజన్ ఐకేర్ సెంటర్లు

వీరులపాడు : సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో రూ. 1.92 కోట్లతో 25 విజన్ ఐకేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ సీఈవో ఏకేరావ్ పేర్కొన్నారు. మంగళవారం వీరులపాడు మండలం పొన్నవరంలో కేంద్ర మంత్రి సుజనా చౌదరి ఓఎస్‌డి భవాని శంకర్‌తో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో గతంలో పది విజన్ ఐకేర్ సెంటర్లను ప్రారంభించామని, కొత్తగా మరో 25 సెంటర్లను సెప్టెంబర్ మాసంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

భవాని శంకర్ మాట్లాడుతూ గ్రామంలో శానిటరీ నాప్‌కిన్ యూనిట్ కింద గ్రామంలో 40 మంది మహిళలకు స్వయం ఉపాధి సాధించేందుకు ఎంపీ నిధుల నుంచి రూ. 20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రెండు యూనిట్‌లలో ఒకటి దళితవర్గాలకు, మరో యూనిట్ వెనుకబడిన తరగతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఘన వ్యర్థ పదార్థాల నుంచి ఎరువు తయారి కేంద్రం పలు మండలాలకు శిక్షణ సంస్థగా ఏర్పడిందన్నారు. దీని ద్వారా పది మందికి ఉపాధి కలగడంతోపాటు పలు మండలాల్లోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామంలో పశువులకు ఒక హాస్టల్ నిర్మించి అక్కడే పశువులు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కొనసాగుతున్న వైద్యశిబిరం

తునికిపాడు - గంపలగూడెం: విషజ్వరాలకు సంబంధించి తునికిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉటుకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఉటుకూరు మెడికల్ ఆఫీసర్ వై. పల్లవి 43 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో రోగులసంఖ్య 270కి చేరుకుంది. వైద్యశిబిరాన్ని 24వ తేదీ వరకు కొనసాగిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పీఆర్‌ఆర్‌డీ చతుర్వేదుల శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌వో సోమరాజు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఇంజనీరింగ్ విద్యార్థులు దేశ నిర్మాతలు

మచిలీపట్నం-టౌన్ : ఇంజనీరింగ్ విద్యార్థులు దేశాన్ని అభివృద్ధి పథంలో నిర్మించే ఆదర్శ విద్యార్థులని కె.యూ ఉపకులపతి ఆచార్య ఎస్. రామకృష్ణారావు అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విద్యార్థులనుద్దేశించి మంగళవారం వీసీ ప్రసంగించారు. ప్రతి వారం వ్యక్తిత్వ వికాసంపై అతిధి ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీహెచ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డిజి శాస్త్రి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుందర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్: ఆనందో బ్రహ్మ, **కోమల:** నేనే రాజు నేనే మంత్రి, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 26 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 24న

(ఆగస్టు 23వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

చిరుధాన్యాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి



మోపిదేవిలో మాట్లాడుతున్న బుద్ధప్రసాద్

మోపిదేవి: సమాజంలో ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఆహారజ్యోతి కార్యక్రమంలో భాగంగా పోషకాహారం, చిరుధాన్యాలపై ప్రతి ఒక్కరూ సమగ్ర అవగాహన కలిగి ఉండేలా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఉపసభాపతి బుద్ధప్రసాద్ విజ్ఞప్తి చేశారు. జడ్పీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'పోషకాహారం- చిరుధాన్యాల'పై మంగళవారం స్థానిక మండల కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీడీపీవో పద్మావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసని బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, రక్తహీనత, శిశుమరణాలు తగ్గించేందుకు చిరుధాన్యాలు ఎంతో ఉపయోగపడతాయనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. శిశు మరణాలు తగ్గించటం, గర్భిణీలు, బాలింతల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన చిరుధాన్యాల వంటకాలను ఆయన పరిశీలించారు. ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు ఎం.మల్లిఖార్జునరావు, ఎంపీడీవో స్వర్ణభారతి, తహసీల్దార్ విమలకుమారి, పీహెచ్‌సీ వైద్యాధికారి ఫర్వేజ్ హైదర్, విజయబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి, నడకుదుటి జనార్ధనరావు, ఎంపీటీసీ సభ్యుడు రావి రత్నగిరి, ఏపీఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలింతలు, గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

ఘంటసాల: ఆహారజ్యోతి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవటం వల్ల తల్లీబిడ్డలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి ఈ సందర్భంగా పేర్కొన్నారు. చిరుధాన్యాల వల్ల కలిగే ఉపయోగాలపై కె.వి.కె.శాస్త్రవేత్త ప్రసూన అవగాహన కల్పించారు. ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరిబాబు, ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్, సీడీపీవో గాయత్రిదేవి, ఎంఈవో సుబ్బారావు, ఘంటసాల, ఘంటసాలపాలెం వైద్యులు హిమబిందు, రాజేంద్రప్రసాద్, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

నాగాయలంక: చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం తింటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ అన్నారు. 'ఆహారజ్యోతి' కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో 'చిరుధాన్యాలు- పౌష్టికాహారం'పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, అంగన్‌వాడీ, డ్వాక్రా మహిళలు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించటంలో తగు శ్రద్ధ చూపాలని కోరారు. సొర్లగొంది పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీహరి మాట్లాడుతూ చిరుధాన్యాలతో వండిన ఆహారం తినటం వల్ల రక్తహీనత, మధుమేహం, గుండెజబ్బులు నివారణతో పాటు పిల్లల ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. రాగులు, నువ్వులు, జొన్నలు, సజ్జలు, వరుగులు, కొర్రలు, సాములు లాంటి చిరుధాన్యాలలో ఎన్నెన్నో పోషకాలున్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అపరంజి జ్యోత్స్న తెలిపారు. ఎంపీడీవో ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు తలశిల స్వర్ణలత, నంగేగడ్డ సర్పంచ్ బావిరెడ్డి వెంకట నాగశ్రీలక్ష్మి, వెలుగు ఏపీఎం బాలసుబ్రహ్మణ్యం చిరుధాన్యాలలో ఉండే పోషకాలు గురించి వివరించారు.

ఆకట్టుకున్న పిండి వంటకాలు

కోడూరు: పౌష్టికాహారంపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలదేనని ఎంపీడీవో పి.వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల కార్యాలయం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం-చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు.

కోడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పిండి వంటకాలు చూపరులను ఆకర్షించాయి. తహసీల్దార్ నారాయణరెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి, ఎంపీపీ మాచర్ల భీమయ్య, జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు బడే వీరబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు విక్టోరియా, మహాలక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పిండివంటలు ఆరోగ్యకరం

చల్లపల్లి: ఆరోగ్యంగా జీవించాలంటే చిరుధాన్యాలతో చేసిన పిండివంటలు రోజువారీ ఆహారంలో భాగం కావాలని జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి పేర్కొన్నారు. స్థానిక మండల కార్యాలయంలో పౌష్టికాహారం..చిరుధాన్యాలపై రెండు రోజుల శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ, మనిషికి ఆరోగ్యాన్నిచ్చే ఎన్నో చిరుధాన్యాలు చవక ధరలకే లభిస్తాయనీ, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, సర్పంచ్ కట్టా పద్మావతి, ఎండీవో పి.వెంకటేశ్వరరావు, డాక్టర్ సాంబశివరావులు తృణధాన్యాలతో లభించే పోషకాల గురించి వివరించారు. ఎంపీటీసీ సభ్యురాలు మధిరి సక్కుభాయి, గోవాడ పావని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎస్.విజయలక్ష్మి, జి.మాలతీదేవి, ఈవోఆర్డీ టి.అన్నామణి పాల్గొన్నారు. విభిన్న రకాల పోషకాహారాలు వండి వడ్డించిన అంగన్‌వాడీ కార్యకర్తలు అధికారుల ప్రశంసలు అందుకున్నారు.

కాగా, కీలకమైన వెలుగు విభాగం నుంచి శిక్షణా తరగతులకు 50మంది హాజరు కావాల్సి ఉండగా ఏపీఎం పోలయ్యతో సహా ఒక్కరు కూడా రాలేదు. దీంతో ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్, ఎండీవోలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నిర్లక్ష్య ధోరణిపై వెలుగు పీడీకి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి

'పెరేడ్'లో అవనిగడ్డ విద్యార్థులకు బహుమతులు



తిరుపతిలో బహుమతులు స్వీకరిస్తున్న అనూష, తదితరులు

అవనిగడ్డ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల తిరుపతిలో నిర్వహించిన పెరేడ్‌లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. బీఏ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న ఎ.అనూషకు ప్రథమ బహుమతి, ఎం.ప్రవీణ్‌కు ద్వితీయ బహుమతి లభించినట్లు తెలిపారు. 16ఏ ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పెరేడ్‌లో ఒక్కో విద్యార్థికి రూ.20 వేలు, ట్రోఫీ, సర్టిఫికెట్ అందజేసినట్లు తెలిపారు. అధ్యాపకురాలు శాంతకుమారి, బచ్చు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు సత్వర పరిష్కారం

- మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు

పెదప్రోలు (మోపిదేవి): భూ సమస్యల సత్వర పరిష్కారానికే మీ ఇంటికి మీభూమి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు ఎం.మల్లిఖార్జునరావు పేర్కొన్నారు. మంగళవారం పెదప్రోలు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ జరిగింది. సర్వే నెంబర్లు, హద్దుల్లో తేడాలు ఉన్నాయని, గతకొద్ది సంవత్సరాలుగా వాటిని సరిచేయాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోవటం లేదని పలువురు రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను అర్జీ రూపంలో అందజేయాలని అధికారులు సూచించారు. సర్పంచ్ నాదెళ్ల రమాదేవి, తహసీల్దార్ విమలకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు శరత్‌చంద్రబాబు, ఆర్ఐ పి.శ్రీనివాస్, సర్వేయర్ అప్పారావు, వీఆర్వోలు సాంబశివరావు, మల్లిక్, పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాలి, సంగమేశ్వరంలో 160 అర్జీలు..

నాగాయలంక: మండలంలో నాలి, సంగమేశ్వరం పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం మీ ఇంటికి మీభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్.నరసింహారావు మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాలిలో 90 అర్జీలు, సంగమేశ్వరంలో 70 అర్జీలు స్వీకరించారు. సర్పంచ్‌లు కోలా పద్మావతి, విశ్వనాథపల్లి వెంకట కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యురాలు విశ్వనాథపల్లి లక్ష్మి, ఎమ్మార్వై బి.మంజూష, వీఆర్వో విలయరాజా పాల్గొన్నారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు

ఘంటసాల: మండలంలోని 22 గ్రామాల్లో ఈ నెల 1 నుంచి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ముగిశాయి. మంగళవారం ఘంటసాల, ఘంటసాలపాలెం పంచాయతీ కార్యాలయాల వద్ద తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు ఆధ్వర్యంలో మీ ఇంటికి మీభూమి గ్రామసభలు జరిగాయి. 1-బీలో ఉన్న లోపాలను సరిచేసుకోవాలని తహసీల్దార్ రైతులకు సూచించారు. ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు మాట్లాడుతూ, సర్వేలో లోపాలు, అడంగల్‌లో పేర్లు మార్పులు, చేర్పులు ఉన్నా రైతులు నేరుగా దరఖాస్తు చేసుకుంటే సత్వరమే పరిష్కరించబడతాయన్నారు. అనంతరం ఘంటసాలలో 69, ఘంటసాలపాలెంలో 39 మంది అర్జీలు అందజేశారు.

కలుపు నివారణతో అధిక దిగుబడులు

మోదుమూడి (అవనిగడ్డ రూరల్): మోదుమూడిలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఏడీఏ వెంకటమణి సీడ్ డ్రిల్‌తో వెదజల్లే విధానాన్ని పరిశీలించారు. నేరుగా వెదజల్లే పద్ధతి, వరుసల పద్ధతిల్లో సాగు వల్ల వరి ఎక్కువ దుబ్బులు చేస్తుందని, దీంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏడీఏ తెలిపారు. అలాగే వరుసల్లో దూరందూరంగా నాటడం వల్ల మొక్కలకు గాలి, వెలుతురు సమృద్ధిగా అందుతుందనీ, ఈ విధానం వల్ల చీడ, పీడల బెడద తగ్గుతుందని వివరించారు. ముదురు నాటే ముందు వరి కొనలు తుంచి నాట్లు వేయాలన్నారు. వెదజల్లిన పొలంలో కలుపు సమస్య ఉంటుందని రైతులు సకాలంలో కలుపు నివారించినట్లైతే ఎక్కువ దిగుబడులు సాధించ వచ్చునన్నారు. ఏఈవో హేమంత్‌కుమార్, ఎంపీఈవో బాలాజీ, ఆత్మ ప్రతినిధి ఎం.రెడ్డి, సురేష్, రామారావు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



అభిమానులకు కేక్‌ను పంచుతున్న మత్తి వెంకటేశ్వరరావు

అవనిగడ్డ : పద్మభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మత్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మత్తి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణదొర ఆధ్వర్యంలో వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. దిడ్ల వీరరాఘవులు, తోట గోవింద్, నలుకుర్తి బాబురావు, అవనిగడ్డ రజనీకాంత్, సిద్ధినేని గోపిచంద్ పాల్గొన్నారు.

చిరు అభిమానుల సంఘం అధ్యక్షుడు అప్పికట్ల తారక మస్తాన్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి జన్మదిన కేక్ కట్ చేశారు. పద్యాల వెంకటప్రసాద్, నున్నా వెంకట సుబ్బారావు, తుంగల గిరి, చిరు, వై.సుబ్బారావు, బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగలవారిపాలెం...

తుంగలవారిపాలెంలో ఉపసర్పంచ్ భోగిరెడ్డి బుచ్చిబాబు ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుజ్జిబాబు కేక్ పంచిపెట్టారు.

రేమాలవారిపాలెం..

నాగాయలంక: రేమాలవారిపాలెం సెంటర్‌లో చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. యువనాయకుడు భోగాది శివ విష్ణువర్ధన్ బర్త్‌డే కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బస్టాండ్ సెంటర్లో ...

చల్లపల్లి: సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక బస్టాండ్ సెంటర్లో అభిమాన సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు బర్త్‌డే కేక్‌ను కట్‌చేశారు. చిరు..పవన్ ఫ్యాన్స్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నూకల సురేష్, కోట సతీష్, సాంబశివరావు, వెంకటేశ్వరరావు, రాంబాబు, మత్తి రాంబాబు, సిద్ధినేని అశోక్‌నాయుడు పాల్గొన్నారు.

'నారాయణ'లో యల్లో కలర్ డే



స్థానిక నారాయణ స్కూల్‌లో మంగళవారం యల్లో కలర్ డే జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులందరూ పసుపురంగు దుస్తులు ధరించి ఎంతో ఆకర్షణీయంగా ముస్తాబయ్యారు. దీనిలో భాగంగా పసుపు రంగు పుష్పాలు, పండ్లు, కూరగాయలు, వస్తువులు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ గౌతమ్, ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ ప్రతిభ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **-అవనిగడ్డ**

ధ్యానం సర్వరోగ నివారిణి

నాగాయలంక: ధ్యానం సర్వరోగ నివారిణి - సకల భోగకారిణి అని విజయవాడకు చెందిన సీనియర్ ధ్యాన పిరమిడ్ మాస్టర్ స్వర్ణలత అన్నారు. మంగళవారం స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ కల్యాణ మండపంలో నాగాయలంక పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ధ్యాన మిత్రులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ, ధ్యానం చేయటం వల్ల మానసిక, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఎలాంటి రుగ్మతలనైనా తగ్గించుకోవచ్చునన్నారు. మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. పలు గ్రామాల నుంచి ధ్యానమిత్రులు విరివిగా తరలివచ్చారు. సొసైటీ నిర్వాహకులు చిట్టా శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

పుష్కరాలు వెళ్లి ఏడాదైనా పూర్తికాదా?!

అభివృద్ధి పేరుతో గతేడాది కృష్ణా పుష్కరాల సమయంలో మోపిదేవి-పెదకళ్లేపల్లి జడ్పీ రహదారిని తవ్వి వదిలేయడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఏడాది గడిచినా మరమ్మతులు చేపట్టకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచిగా ఉన్న రహదారిని తవ్వి వదిలేశారంటూ మండిపడుతున్నారు. సంబంధిత అధికారులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

- తవ్వి వదిలేసిన మోపిదేవి-పెదకళ్లేపల్లి రహదారి
- ప్రయాణికుల అవస్థలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఆందోళనలో ప్రజలు




రావివారిపాలెం, మోపిదేవి వద్ద తవ్విన గోతులు

(మోపిదేవి)

మోపిదేవి, రావివారిపాలెం, వెంకటాపురం మీదుగా పెదకళ్లేపల్లి వరకు 8.5 కిలోమీటర్ల మేర ఉన్న రహదారి అభివృద్ధికి గతేడాది రూ.27.50 లక్షలు పుష్కర నిధులు మంజూరయ్యాయి. జూలైలో పెదకళ్లేపల్లి నుంచి వెంకటాపురం వరకు మూడు కిలోమీటర్ల మేర మరమ్మతులు పూర్తి చేశారు. అనంతరం ఆరు నెలలు గడిచాక వెంకటాపురం నుంచి రావివారిపాలెం వరకు రెండు కిలోమీటర్లు అభివృద్ధి చేశారు. అయితే రావివారిపాలెం నుంచి మోపిదేవి వరకు మూడు కిలోమీటర్ల మేర తవ్విన గోతులు ప్రయాణికుల పాలిట శాపంగా మారాయి. దీంతో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. పుష్కరాలు వెళ్లి ఏడాది గడిచినా రహదారి మరమ్మతులు మాత్రం పూర్తి చేయలేదంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చక్కగా ఉన్న రహదారిని మరమ్మతుల పేరుతో తవ్వి వదిలి వేశారంటూ మండిపడుతున్నారు. తక్షణమే రహదారికి మరమ్మతులు చేపట్టాలని, లేనిపక్షంలో సంబంధిత శాఖాధికారులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఆందోళన చేపడతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఏ ఒక్కరూ పట్టించుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో పనులు పూర్తి చేయిస్తాం
చంద్రశేఖర్, పంచాయతీరాజ్ స్పెషల్ ఏఈ

కృష్ణా పుష్కరాల సందర్భంగా చేపట్టిన పనులకు బిల్లులు మంజూరు ఆలస్యం కావటంతో పని పూర్తి చేయించలేకపోయాం. కాంట్రాక్టర్‌తో మాట్లాడి కొద్ది రోజుల్లో రహదారి పనులు పూర్తి చేసేలా చూస్తాం.

తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి
రావి హనుమంతరావు



రహదారిపై ప్రయాణిస్తూ తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారిని అభివృద్ధి పరిచేందుకు అధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని పట్టించుకోవటం లేదు. ఉన్నతాధికారులు స్పందించాలి.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం
దేవినేని సుబ్రహ్మణ్యం



మరమ్మతులు పేరుతో మంచిగా ఉన్న రహదారిని తవ్వి నేటికీ అభివృద్ధి పర్చని అధికారులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం.



తహసీల్దార్ ఆసియానాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

సొసైటీ భూములను అప్పగించండి

● తహసీల్దార్‌కు వినతి

అవనిగడ్డ: విజయభాస్కర కో-ఆపరేటివ్ సొసైటీ భూములను తమకే అప్పగించాలని కోరుతూ మంగళవారం రేగుల్లంక, పాతకోట, రజకపాలెం గ్రామస్థులు తహసీల్దార్ ఆసియానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. సొసైటీ కింద ఉన్న 56.42 సెంట్ల భూమిని సమిష్టి వ్యవసాయం కోసం 2002లో కేటాయించినట్టు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులిగడ్డ గ్రామ ప్రముఖుడు మండలి వెంకట శేషగిరిరావు, పిచ్చేశ్వరరావులు మాట్లాడుతూ, 2002 నుంచి ఇప్పటివరకు సదరు సొసైటీ భూములను ఆయా గ్రామస్థులు సాగు చేసుకుని జీవిస్తున్నారని.. వీరందరిని ఆ భూమి నుంచి ఎందుకు తొలగించకూడదంటూ తహసీల్దార్ నోటీసులు ఇవ్వటం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు కృష్ణారావు, సుధారాణి, ఆరిగ నాగలక్ష్మీ, మరిణయ్య, పలువురు మహిళలు పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

అవనిగడ్డ: యునైటెడ్ బ్యాంక్ అసోసియేషన్ ఫోరం పిలుపు మేరకు మంగళవారం ఒకరోజు సమ్మెతో దివిసీమలోని అన్ని వాణిజ్య బ్యాంకులు మూతపడ్డాయి. అవనిగడ్డ ఎస్‌బీఐ ఎదుట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం యూనియన్ నాయకుడు రాజులపాటి ప్రసాద్ మాట్లాడుతూ, కార్పొరేట్ ఎంపీఏల రద్దుకు వ్యతిరేకంగా బ్యాంక్ చార్జీలను పెంచటాన్ని వ్యతిరేకిస్తూ ఒకరోజు సమ్మె చేపట్టినట్టు తెలిపారు. బ్యాంక్ అధికారులు కుసుమకుమార్ (ఏడీబీ), కోటేశ్వరరావు (మోపిదేవి), రాజారావు (లక్ష్మీపురం), శ్రీనివాసరావు (నాగాయలంక), టి.నరేష్ చంద్ర (కోడూరు), ఆర్.సింధు (వి.కొత్తపాలెం), కేశవకుమార్ (చల్లపల్లి), ఎన్.శాస్త్రి, కె.అఖిల పాల్గొన్నారు.

మూతబడిన బ్యాంకులు



మోపిదేవి: యునైటెడ్ బ్యాంకింగ్ ఫోరం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా మోపిదేవి మండలంలో భారతీయ స్టేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, కోస్టల్ బ్యాంక్‌లు మూతపడ్డాయి.

బ్యాంకింగ్ సంస్కరణలు వ్యతిరేకిస్తూ..

ఘంటసాల: ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ సిబ్బంది సమ్మెలో పాల్గొనటంతో మంగళవారం వాణిజ్య బ్యాంకులు మూతపడ్డాయి. ఘంటసాలలో స్టేట్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్, కేడీసీసీ బ్యాంక్, కొడాలి ఆంధ్రా బ్యాంక్, శ్రీకాకుళం ఆంధ్రా బ్యాంక్‌లో పనిచేస్తున్న సిబ్బంది సమ్మెలో పాల్గొనటంతో బ్యాంకుల్లో ఏ విధమైన లావాదేవీలు జరగలేదు.

ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని..

కోడూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంక్‌ల ప్రైవేటీకరణ యత్నాలను నిలుపుదల చేయాలని కోరుతూ మంగళవారం కోడూరులోని స్టేట్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్ సిబ్బంది సమ్మె బాట పట్టారు. ఖాతాదారులు స్వల్ప ఇబ్బందులకు గురయ్యారు.

సమ్మె విజయవంతం

చల్లపల్లి : ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బ్యాంకు ఉద్యోగుల చేపట్టిన సమ్మె విజయవంతమైంది. మండలంలోని బ్యాంకులన్నీ మంగళవారం తెరచుకోలేదు. రామానగరం, చల్లపల్లి స్టేట్‌బ్యాంక్ శాఖలు, చల్లపల్లి, మాజేరు, పురిటిగడ్డ ఇండియన్ బ్యాంక్, స్థానిక ఆంధ్రాబ్యాంక్, సిండికేట్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్‌లు సమ్మె కారణంగా మూతబడ్డాయి.

డాక్టర్లు బాధ్యతల స్వీకారం

అవనిగడ్డ: స్థానిక ఏరియా వైద్యశాలలో ఇద్దరు వైద్యులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సీనియర్ రెసిడెన్స్ పీడియాట్రీషియన్‌గా కె.సురేష్‌బాబు, గైనకాలజిస్ట్‌గా డాక్టర్ బి.అంజలీ ప్రణయ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ పి.కృష్ణదొర మాట్లాడుతూ, విధినిర్వహణలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు.



డాక్టర్లను పరిచయం చేస్తున్న కృష్ణదొర

నాట్లు వేస్తే రోడ్లు వేసేస్తారా..?

- వాస్తవాలు గ్రహించాలి
- గ్రామస్థులకు ప్రజాప్రతినిధుల హితవు



మాట్లాడుతున్న ఎంపీపీ కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరరావు

అవనిగడ్డ: లంకమ్మమాన్యంలో రహదారులపై నాట్లు వేసి నిరసన తెలిపినంత మాత్రాన రోడ్లు వేసేస్తారా అని ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ కె.వెంకటేశ్వరరావులు గ్రామస్థులను ప్రశ్నించారు. మంగళవారం లంకమ్మమాన్యం రహదారిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ, రోడ్లపై నాట్లు వేస్తే రహదారుల నిర్మాణం జరగదని, రహదారి నిర్మాణం కోసం ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ రూ.20 లక్షలు, ఉపాధి నిధులు రూ.20 లక్షలు మంజూరే చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రోడ్లపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేస్తే సహించేదిలేదని, అవసరమైతే లంకమ్మమాన్యం రహదారిని వేరే ప్రాంతానికి తరలించటానికి కూడా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా రహదారులపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేయటం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం వల్లనే రహదారులు మరింత అధ్వాన్నస్థితికి గురైన విషయాన్ని అర్థం చేసుకోవాలని హితవు పలికారు. ఎంపీటీసీలు గాజుల మురళీకృష్ణ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, చిలకా శ్రీనుబాబు, బెల్లంకొండ రాణీదుర్గా, బచ్చు రఘునాథ్, గరికపాటి వెంకటేశ్వరరావు, నజీర్ బాషా, ఉపసర్పంచ్ అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కె.కొత్తపాలెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం: సీఐ

కె.కొత్తపాలెం (మోపిదేవి): స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యసాధనలో భాగంగా ఎస్పీ త్రిపాఠి ఆదేశాల మేరకు కె.కొత్తపాలెంను దత్తత తీసుకుని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని, ఇందుకు గ్రామస్థులు సహకరించాలని అవనిగడ్డ సీఐ మూర్తి కోరారు. మంగళవారం అవనిగడ్డ సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది, స్వచ్ఛ అవనిగడ్డ బృందం ఆధ్వర్యంలో కె.కొత్తపాలెం వద్ద కరకట్టకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టి పారిశుధ్యంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సంపూర్ణ పారిశుధ్య గ్రామాల్లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.15 వేలు చెల్లిస్తుందన్నారు. పరిసరాల పరిశుభ్రత ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు.



పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తున్న సీఐ మూర్తి








జయహో.. జానపదం

- అలరించిన నృత్య ప్రదర్శనలు
- అంగరంగ వైభవంగా ప్రపంచ జానపద దినోత్సవం

కర్నాటి లక్ష్మీనరసయ్యకు సత్కారం

విజయవాడ కల్చరల్ : రసవర్ణ వేదం...రస రమ్య నాదం... సరసమయ వేషాలతో కళాకారులు పదం పదం కలిపి జనరంజకమైన జానపదాలను ఆవిష్కరించారు. డప్పు, తప్పెటగుళ్ల మోతలు.. గరగలు, కావడి వంటి ఆరాధ్య నృత్యాలు.. గ్రామీణ సంస్కృతిని తెలియజెప్పే విన్యాసాలు.. బుట్టబొమ్మలు తెలుగు కథాకేళి, శక్తి, భేతాళ వేషాలు ఒకటారెండా ఏకంగా 16 రకాల జానపద కళలు, 30 బృందాల నృత్య ప్రదర్శనలతో సంగీత కళాశాల ప్రాంగణం కళకళలాడింది. జయహో జానపదం అనేలా తెలుగు జానపదాలు ప్రేక్షకులను రంజిల్లజేశాయి. ఏపీ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సత్యనారాయణ పురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ప్రపంచ జానపద దినోత్సవం మంగళవారం అంగరంగవైభవంగా జరిగింది. వైజాగ్ నుంచి బాబ్జీ బృందం నెమలి నృత్యాలు ప్రదర్శించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన శంకరబృందం తప్పెటగుళ్లఓ అలరించగా ముదినేపల్లికి చెందిన సీహెచ్.రాంబాబు బృందం డప్పులతో విన్యాసాలు చేశారు. నగరానికి చెందిన గోపి బృందం పులివేషాలు, కడపకు చెందిన ఓబులేష్ బృందం చెక్క భజనలతో సంకీర్తనా గానాలకు చిందువేశారు. వైజాగ్‌కు చెందిన భాషా షాహిమ్ బృందం బుట్టబొమ్మల వేషాలు, గౌరయ్య బృంద బేతాళ, శక్తివేషాల ఆహ్లాదపరిచే నృత్యాలతో కనువిందు చేశారు. కడపకు చెందిన బండారు ఆంజనేయుల బృందం పిచ్చగుంట్ల కథ ఆకట్టుకుంది. 'గల్ గల్ సప్పుల్ల గాజుల్ తెస్తానే.. రంగూరంగూల రైకల్ తెత్తానే.. మంజులా మనసు పడితినే..' అంటూ సాగిన తెలుగు జానపదాల బాణీలకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ముచ్చటగొల్పాయి. సాంస్కృతిక రాయబారి జె.అంబికా ప్రదర్శించిన 'పల్లె ఉత్సవాల' నృత్యం అదరహో అనిపించింది. యల్లా జోష్యుల అనురాధ బృందం - గల్ గల్ గల్ గజ్జెల చప్పుళ్ల అంటూ జానపదం, తయ్యోం తత్తయం అంటూ గిరిజన సంప్రదాయ నృత్యంతో అలరించారు. పల్లె పల్లెను చూడు మా పల్లెనుచూడు అంటూ శైలశ్రీ బృందం, ఆరాధ్య నృత్యాలు కరగాలు, కావడి నృత్యాలతో మావులూరి త్రినాధాచారి, పిల్లా ఉమామహేశ్వర పాత్రుడు చేసిన నృత్యాలు నేత్రపర్వంగా సాగాయి. నాట్యాచార్యుడు ఘంటసాల పవన్‌కుమార్ జాలరి వేషంతో అభినయంతో ముగ్ధుల్ని చేశారు. పద్మశ్రీ హేమంత్ బృందం కోటికోటిదండాలు కొండ దేవరా అంటూ గిరిజన ఆరాధన ఉత్సవాన్ని ప్రదర్శించగా యువనర్తకి లేఖ్యాభరణి, సెసైభారత్ లేరా వీరా అంటూ జానపద దేశభక్తి గీతానికి నర్తించి అలరించారు. ధూపాటి శ్రీదేవి బృంద కోలాటం ఆకట్టుకుంది. బిఆర్‌టిఎస్ రోడ్డులో జానపద కళాకారులు ఘంటసాల కళాశాల వరకు శోభాయాత్ర నిర్వహించారు.

ప్రముఖ జానపద కళాకారులు, ప్రజానటుడు కర్నాటి లక్ష్మినరసయ్యను రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖపు రాతన సంచాలకుడు డాక్టర్ డి.విజయభాస్కర్ సత్కరించారు. ఈ సందర్భంగా సంచాలకుడు డాక్టర్ డి.విజయభాస్కర్ మాట్లాడుతూ కూచిపూడితో పాటు జానపదాన్ని మరింత ఆదరించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్ష అన్నారు. కర్నాటి మాట్లాడుతూ ప్రేక్షక చప్పట్లే జానపద కళాకారుల గుండె చప్పుళ్లు అన్నారు. జానపదం ప్రపంచానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో నాట్యాచార్యుడు కేవీ సత్యనారాయణ పాల్గొన్నారు. నాట్యాచార్యుడు సురేంద్రనాథ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



ఉప రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు

- 2.25 లక్షల ఇళ్లకు పునాదిరాయి వేయనున్న వెంకయ్యనాయుడు
- పైలాన్ ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యంత్రాంగం
- పరిశీలించిన మంత్రి కామినేని

ఆంధ్రజ్యోతి, గుంటూరు/తుళ్లూరు : ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) పథకం కింద రాష్ట్రానికి మంజూరైన 2.25 లక్షల పట్టణ ప్రాంతాల ఇళ్లకు ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పునాదిరాయి వేయనున్నారు. ఈ నెల 26న వెలగపూడి సచివాలయంలో ఆయన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించనుంది. ఆ కార్యక్రమానికి కంటే ముందుగా అక్కడే ఇళ్ల పథకం పైలాన్‌ను ఆయన ఆవిష్కరిస్తారు. ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా యంత్రాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆదేశాలు అందాయి. ఆ మేరకు కలెక్టర్ కోన శశిధర్ నిత్యం అధికారులతో మాట్లాడుతూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వెంకయ్యనాయుడు రాష్ట్రానికి భారీ సంఖ్యలో ఇళ్లను మంజూరు చేశారు. దీంతో లబ్ధిదారులకు గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడి రూపంలో రూ.250 లక్షల నగదు చేతికందుతోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇళ్ల నిర్మాణాలు బాగా ఊపందుకొన్నాయి. నివేశన స్థలాలు లేని వారి కోసం జీ+3 భవనాలను నిర్మిస్తున్నారు. వీటికి కూడా సబ్సిడీని అందజేస్తున్నారు. వెంకయ్యనాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నపుడు రాష్ట్రానికి పీఎంఏవై కింద 2.25 లక్షల ఇళ్లను మంజూరు చేస్తూ ఫైలుపై సంతకం చేశారు. ఆ ఇళ్లకు శనివారం ఆయన చేతుల మీదగానే పునాదిరాయి వేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారు. వెలగపూడిలో నిర్మించిన హెలిప్యాడ్‌కు సమీపంలోనే పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కామినేని , కలెక్టర్ శశిధర్

తెనాలిలో ఆలపాటి వెంకట్రామయ్య విగ్రహావిష్కరణ

ఉప రాష్ట్రపతి శనివారం మధ్యాహ్నం వెలగపూడిలో తన పర్యటనను ముగించుకొని మూడు గంటలకు బయలుదేరి హెలికాప్టర్‌లో తెనాలికి చేరుకొంటారు. అక్కడ ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. చావాస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు పర్యటన ముగించుకొని విజయవాడకు తిరుగు ప్రయాణమౌతారు. వెలగపూడి సచివాలయం వద్ద వేదిక నిర్మించనున్న ప్రాంతాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కోన శశిధర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, సీఆర్‌డీయే కమిషనర్ చెరుకూరి శ్రీధర్, లాండ్సు డైరెక్టర్ చెన్నకేశవ రావు, తహసీల్దార్ సుధీర్‌బాబు, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు పరిశీలించారు.

వైద్య విద్యను బలోపేతం చేస్తాం

- పీజీ, యూజీ సీట్లను పెంచుతాం
- కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడి
- గుంటూరులో యూపీహెచ్‌సీ సందర్శన

గుంటూరు (మెడికల్): వైద్య విద్యను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్రంలో మోదీ సర్కార్ చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడించారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో మంగళవారం వైద్య బోధన సిబ్బంది, విద్యార్థులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ (అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ ఎం పర్నీకుమార్ అధ్యక్షత వహించారు. పీజీ స్థాయిలో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంచేందుకు భారత వైద్య మండలితో చర్చిస్తున్నట్లు నడ్డా తెలిపారు. మూడేళ్ల కాలంలో ఐదు వేల పీజీ సీట్లు పెంచినట్లు వివరించారు. స్టెంట్, నీ ఇంప్లాంట్ ధరలు తగ్గించినట్లు చెప్పారు. 270 రకాల అత్యవసర, నిత్యవసర మందుల ధరలపై నియంత్రణ విధించినట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని రాష్ట్రాల్లో ఎయిమ్స్ నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కూ ఎయిమ్స్ మంజూరైందన్నారు. పీఎం డయాలసిస్ యోజన పథకం కింద దేశంలో 400 డయాలసిస్ యూనిట్లను ప్రారంభించినట్లు తెలిపారు.

వినతుల వెల్లువ

వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎన్.సుబ్బారావు ప్రసంగిస్తూ మూడేళ్లల్లో ఏపీకి కొత్తగా నాలుగు వైద్య కళాశాలలు, 500 పీజీ సీట్లు, 800 ఎంబీబీఎస్ సీట్లు పెరిగినట్లు తెలిపారు. జీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ జీ సుబ్బారావు మాట్లాడుతూ ఎంసీఐ నిబంధనల ప్రకారం జీఎంసీకి సెంట్రల్ రీసెర్చ్ ల్యాబ్‌ను మంజూరు చేయాలని కోరారు. వైరాలజీ ల్యాబ్, స్కిల్ ట్రైనింగ్ సెంటర్, రీజనల్ కంటి వైద్యశాల, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం ఏర్పాటుకు సహకరించాలన్నారు. కొత్తగా 44 పీజీ సీట్లు మంజూరుకు ఆమోదం లభించేలా కృషి చేయాలని కోరారు. విశాఖపట్నం బీజేపీ శాసనసభ్యుడు విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ విశాఖలోని కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో పెద్ద సంఖ్యలో డాక్టర్లు, స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అనంతరం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, వైద్య విద్యార్థులు, బోధన సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడారు. వైద్య బోధన రంగంలో ఉన్న డాక్టర్లకు యూజీసీ పేస్కేల్ అమలు చేయాలని, పీజీ సీట్లు, ఎంబీబీఎస్ సీట్లు పెంచాలని, ప్రివెంటివ్ క్లినిక్స్ ప్రారంభించాలని పలువురు వైద్యనిపుణులు చేసిన సూచనను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా ఆలకించారు. అనంతరం నడ్డాను ప్రిన్సిపల్ సుబ్బారావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డీఎస్ రాజునాయుడు, ప్రభుత్వ వైద్యుల సంఘం తరపున అధ్యక్ష, కార్యదర్శులు కే శాంతయ్య, డీఎస్ఎస్ శ్రీనివాస ప్రసాద్ సత్కరించారు. అనంతరం గుంటూరు వైద్య కళాశాలలో వైద్య బోధన సిబ్బంది, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి జేపీ నడ్డాను సత్కరిస్తున్న డీఎంఈ సుబ్బారావు, ప్రిన్సిపాల్ సుబ్బారావు

యహా సబ్‌తో లీక్ హైనా!

ఆప్ కా థందురస్తీ కైసే హై...యహా సబ్‌తో లీక్ హైనా.. అంటూ కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా రోగులను ఆప్యాయంగా పలుకరించారు. శ్రీనివాసరావుతోటలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని (ఎలక్ట్రానిక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్)ను మంగళవారం ఆయన సందర్శించారు. కేంద్రంలో చిన్నారుల టీకాల కోసం వచ్చిన తల్లులతో ఆయన మాట్లాడారు. తొలుత రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ అరుణకుమారి, ఆ శాఖ కమిషనర్ సుజాత శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టీ రమేష్, నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ, అపోలో సంస్థ ప్రతినిధులు, కేంద్ర మంత్రి నడ్డాకు స్వాగతం పలికారు. కేంద్రంలో అందిస్తున్న సేవలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ సుజాత శర్మ మాట్లాడుతూ ఆన్‌లైన్ పేషెంట్ రిజిస్ట్రేషన్, టెలి మెడిసిన్, ఉచిత వైద్యపరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ వంటివి చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో వేచి ఉన్న రోగులతో కేంద్ర మంత్రి నడ్డా సంభాషించారు. అనంతరం నడ్డా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు లభిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరపున ఏపీకి అందాల్సిన అన్ని రకాల సాయం అందిస్తామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ కే బాబ్జీ (అకడమిక్), టీడీపీ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి, ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఆర్.లక్ష్మీపతి, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఏపీ/తెలంగాణ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, డాక్టర్ ఎంఎస్ రాజు, డాక్టర్ నల్లూరి మురళీకృష్ణ, డాక్టర్ ఐ బాబీ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ వాసుదేవ, అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వైద్యాధికారి సరోజిని, డెమో అధికారి రాజేశ్వరి, డిప్యూటీ డెమో జీ రామచంద్రుడు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీవో 279 రద్దు చేయాల్సిందే..!





ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, సంఘీభావం తెలుపుతున్న వివిధ సంఘాల జేఏసీ నేతలు

- కదం తొక్కిన మున్సిపల్ కార్మికులు
- ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ భారీ ర్యాలీ
- సంఘీభావం తెలిపిన సంఘాల నేతలు

విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 279 కార్మికుల భవిష్యత్‌ను దెబ్బతీసే విధంగా ఉందంటూ మున్సిపల్ కార్మికులు రోడ్డెక్కారు. సీఐటీయూ అనుబంధ సంఘాలు, మున్సిపల్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) నేతృత్వంలో చలో విజయవాడ ర్యాలీ, ప్రదర్శనకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా కార్మికులు తరలి వచ్చారు. వివాదాస్పద జీఓ 279 అమలును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రైల్వేస్టేషన్ నుంచి గాంధీనగర్ ధర్నాచౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాలతో పాటు వివిధ మున్సిపల్ అనుబంధ కార్మిక సంఘాల జేఏసీ నేతలు ర్యాలీలో పాల్గొని కార్మికులకు పూర్తి మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఐటీయూ జనరల్ సెక్రటరీ ఎంఏ గఫూర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం కట్టు బానిసలుగా చూస్తోందన్నారు. సమాన పనికి సమాన వేతనం, 279 జీఓ రద్దు వంటి ప్రధాన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని చెప్పారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేష్ మాట్లాడుతూ జీఓ రద్దు కోరుతూ కార్మికులు సమ్మెచేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చలో విజయవాడ ర్యాలీ, ప్రదర్శనకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర నాయకుడు సీహెచ్ బాబురావు మాట్లాడుతూ కార్మికుల పక్షపాతినని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పచ్చి కార్మిక వ్యతిరేకవాది అన్నారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలతో విసుగు చెందిన కార్మికులు కదుపుమండి రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందని తెలిపారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని జేఏసీ నేతలు ఈ సందర్భంగా హెచ్చరించారు. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేశారు. ర్యాలీ, ప్రదర్శనలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు స్వామ్రాజ్యం, ఏఐటీయూసీ నేతలు, మున్సిపల్ జేఏసీ నేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగుల విధివిధానాలపై శిక్షణ



మాట్లాడుతున్న ఆలిండియా లాయర్స్ యూనియన్ సెక్రటరి శ్రీనివాసరావు

బాపట్ల : ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల సంస్థలో ఉద్యోగుల విధివిధానాలపై రెండురోజుల శిక్షణ తరగతులను నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన శిక్షణకు ఆలిండియా లాయర్స్ యూనియన్ సెక్రటరి ఎన్.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగుల బాధ్యతలు గురించి తెలియజేశారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు విషయ పరిజ్ఞానం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ హోదాలలో ఉన్న పలువురు ఉన్నతస్థాయి వ్యక్తుల ద్వారా శిక్షణ ఇప్పించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బాధ్యతలు, ప్రత్యేకతలు, క్రమశిక్షణ చర్యలు, భారతారాజ్యాంగంలోని అధికరణం 311, విచారణాధికారికి గల విస్తృతాధికారులు, బాధ్యతలు, అవినీతి నిరోధకశాఖ కేసులు గురించి పలువురు తెలిపారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి అధ్యక్షత వహించగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ అధికారి కె.శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ కె.కృష్ణారావు, న్యాయవాదులు ఎం.ఉపేంద్ర, సార్వభౌమరావు, కాకినాడ రాజీవ్‌గాంధీ లా ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.త్రినాథ్, మేడపాటి రామిరెడ్డి తదితరులు పాల్గొని శిక్షణ నిచ్చారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

దసరా మహోత్సవాలు ఆరంభానికి 28 రోజులు మాత్రమే గడువుంది. దుర్గ గుడిలో ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పాలక మండలి నిమగ్నమైంది. ఉత్సవాల సమయంలో వీఐపీ, వీవీఐపీల దర్శనాల కోసం ప్రత్యేకంగా పున్నమిఘాట్‌లో ప్రొటోకాల్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. కొండపైకి వారు చేరుకోవడానికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తారు. అయితే సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ముఖ్యుల కోసం ఉదయం 6 నుంచి 8, సాయంత్రం 3నుంచి 4గంటలవరకు, మూలా నక్షత్రం రోజున మాత్రం సాయంత్రం గంట మాత్రమే కేటాయించాలని అనుకుంటున్నట్లు సమాచారం. త్వరలో జరగనున్న సమన్వయ సమావేశంలో దీనికి సంబంధించి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దసరా ఉత్సవాలలో రెవెన్యూ, పోలీసు, న్యాయవిభాగాల నుంచి ప్రత్యేకంగా కొండపై ప్రొటోకాల్ విభాగాలు కూడా పనిచేస్తాయి.

● అమ్మవారికి స్నపన కార్యక్రమం అనంతరం సెప్టెంబరు 21న దసరా ప్రారంభం రోజున ఉదయం 8 నుంచి మాత్రమే భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. తరువాత ప్రతిరోజూ తెల్లవారుజామున 3నుంచి రాత్రి 11గంటల వరకు దర్శన సౌకర్యం ఉంటుంది. మూలానక్షత్రం రోజున రాత్రి రెండు గంగటల నుంచే దర్శనానికి అనుమతిస్తారు.

● ప్రత్యేక కుంకుమార్చనలు రోజూ ఉదయం 7నుంచి 9గంటలవరకు, 10 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 1నుంచి 3 గంటలవరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 6గంటల వరకు జరుగుతాయి. ఒక్కో షిఫ్ట్‌లో 200మంది దంపతులు దాకా పాల్గొనవచ్చు. ఏ షిఫ్ట్‌లో పాల్గొంటామంటే ఆ షిఫ్ట్‌కే టికెట్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

● 27వ తేదీన మూలానక్షత్రం సందర్భంగా ఆరోజు సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య రాష్ట్ర ప్రభుత్వం పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుంది. చివరి రోజైన 30వ తేదీన పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, తెప్పోత్సవం, శమీ పూజ, అమ్మవారి పారువేట ఉత్సవం వంటివి జరుగుతాయి.

● అమ్మవారి అవతార విశేషాలు..

21వ తేదీ: స్వర్ణకవచాలంకృత కనకదుర్గ, బంగారు వర్ణం చీర 22వ తేదీ బాలాత్రిపుర సుందరీదేవి, లైట్ గులాబీరంగు చీర, 23వ తేదీ గాయత్రిదేవి, కాషాయరంగు చీర, 24వ తేదీ అన్నపూర్ణాదేవి, శాండల్‌వుడ్ పసుపు రంగు చీర, 25వ తేదీ లలితా త్రిపురసుందరి దేవి, బంగారు రంగు చీర, 26వ తేదీ మహాలక్ష్మీదేవి గులాబీ రంగు చీర, 27వ తేదీ సరస్వతిదేవి, తెలుపు రంగు చీర, 28వ తేదీ: దుర్గాదేవి, ఎరుపు రంగు చీర, 29వ తేదీ: మహిషాసురమర్దనిదేవి, ఎరుపు రంగు చీర, 30వ తేదీ: రాజరాజేశ్వరిదేవి ఆకుపచ్చ చీర.

కిలో ఒక్క రూపాయే!



● జిల్లాలో 4865 ఎకరాలలో పశుగ్రాస క్షేత్రాలు

● పాల ఉత్పత్తి పెంపే లక్ష్యం ● మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగుకు చర్యలు

పశువులకు గడ్డికోసం రైతులు ఎదురు చూడనక్కర్లేదు. గడ్డి తెచ్చుకునేందుకు వ్యయ ప్రయాసలు పడక్కర్లేదు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కలిపి 65,495 ఎకరాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. జిల్లాలోని 973 పంచాయతీలలో 4,865 ఎకరాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కిలో గడ్డి ఒక రూపాయి మాత్రమే..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

జిల్లాలో ఇప్పుడిప్పుడే పలు ప్రాంతాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. డీఆర్‌డీఏ, పశుసంవర్ధక శాఖల సంయుక్త సహకారంతో ఈక్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. నాణ్యమైన పచ్చిగడ్డి కిలో ఒక రూపాయికే అందివ్వడం, పాల ఉత్పత్తిని పెంచడం, స్వయం సహాయక గ్రూపులలోని మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం పశుగ్రాస క్షేత్రాల ముఖ్య ఉద్దేశం..

ప్రస్తుతం పెదపారుపూడి మండలంలో 19 పంచాయతీలు ఉండగా, 95 ఎకరాలలో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే 35 ఎకరాల భూమిని గుర్తించారు. అయితే 11 ఎకరాలకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నారు. తహసీల్దారు, వ్యవసాయశాఖ అధికారి, వెటర్నరీ వైద్యుడు సభ్యులుగా ఉన్న మండల కమిటీ ఎకరాకు, ఏడాదికి రూ. 30 వేలుగా లీజు మొత్తాన్ని నిర్ణయించారు.

గడ్డి రకాలలో తాజాగా కొ-5 అనే రకం వచ్చింది. ఇది ఏడాదిలో ఆరు నుంచి ఎనిమిది సార్లు కోతకు వస్తుంది. క్షేత్రంలో గడ్డి పెరగడం ప్రారంభమయ్యాక 60 నుంచి 65 రోజుల వ్యవధిలోనే మొదటి కోత కోసుకోవచ్చు. ఆతరువాత 45 రోజులకొకసారి కోత కోసుకోవచ్చు. ఎకరాకు 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల గడ్డి దిగుబడి వస్తుంది. ఇది పెంపకందారునికి ఏడాదికి రూ.80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. గడ్డి పెంపకానికి ఎకరానికి రూ. 25 వేలు వ్యయం అవుతుందని అంచనా. కొ-5లో క్రూడ్ ప్రొటీన్ 8 నుంచి 10 శాతం, డ్రై మాటర్ 20 శాతం ఉంటుంది.

● ఆదాయం ఇలా...

పాలిచ్చే ఒక్కో పశువు రోజుకు 25 నుంచి 30 కిలోల పచ్చిగడ్డిని మేస్తుంది. దీంతో పాల ఉత్పత్తి 20 శాతం మేరకు పెరుగుతోంది. అంటే అదనంగా రెండు లీటర్ల పాలు రోజుకు వచ్చినట్లయితే సంబంధిత రైతుకు రూ. 80 నుంచి రూ. 100 వరకు అదనపు ఆదాయం వస్తుంది. ఇలా లెక్కిస్తే ఏడాదికి రూ. 25 నుంచి 30 వేల వరకు ఆదాయం వస్తుంది.

● మైజ్, షుగర్‌గ్రేజ్‌ల నుంచి..

మైజ్, షుగర్ గ్రేజ్‌లు ఏడాదికి మూడు కోతలు వస్తాయి. ఏడాదికి ఒక ఎకరాకు 40 నుంచి 50 మెట్రిక్ టన్నుల గడ్డి వస్తుంది. 80 నుంచి 90 రోజుల వ్యవధిలో కోత కోయవచ్చు. ఏడాదికి రూ. 40 నుంచి రూ 50 వేల ఆదాయం వస్తుంది. ఈరకం గడ్డిలో 10 నుంచి 12 శాతం మేరకు క్రూడ్ ప్రొటీన్ ఉంటుంది. 30 నుంచి 35 శాతం వరకు డ్రై మ్యాటర్ ఉంటుంది. ఎకరాకు రూ. 15 వేలు చొప్పున ఉత్పత్తి వ్యయం అవుతుంది.





ఖాళీగా ఉన్న ఎస్‌బీఐ కార్యాలయం



గాంధీనగర్ ఎస్‌బీఐ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు ఓబులేశు

ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం

● బ్యాంకుల సమ్మె విజయవంతం ● సంఘటిత శక్తి చూపించామంటున్న నాయకులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

బ్యాంకుల సమ్మె విజయవంతం అయింది. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల ఆధ్వర్యంలో మంగళ వారం దేశవ్యాప్తంగా ప్రధానమైన తొమ్మిది డిమాండ్లతో బ్యాంకుల సమ్మె జరిగింది. విజయవాడలోని అన్ని పబ్లిక్ సెక్టర్ బ్యాంకులు మూతపడ్డాయి. గాంధీనగర్ లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వద్ద జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు మహిళలతో సహా పెద్ద సంఖ్యలో చేరుకుని ధర్నా నిర్వహించారు.

ప్రజా వ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలు, కార్పొరేట్ ఎన్‌పీఎలను రద్దుచేయడం, బ్యాంక్ ఛార్జీలను పెంచడాన్ని వ్యతిరేకించడంతో పాటు, ఎన్‌పీఎల రికవరీకి పార్లమెంటరీ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, బ్యాడ్‌లోన్ల రికవరికి కఠిన చర్యలు తీసుకోవాలని, ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ బిల్(ఎఫ్ఆర్‌డిఐ)ను ఉపసంహరించాలని, బ్యాంక్ బోర్డు బ్యూరోను రద్దు చేయాలని, అన్ని కేడర్లలోను రిక్రూట్‌మెంట్ నిర్వహించాలని, ఉద్యోగులకు సంబంధించిన అంశాలలో రిజల్యూషన్లు చేయాలని డిమాండ్లతో ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులను నిర్వీర్యం చేయడం ఏమాత్రం తగదని చెప్పారు. ప్రజల డబ్బుకు భద్రత, భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న బ్యాంకింగ్ సంస్కరణలు పెద్ద సవాల్ వంటిదని, విలీనాలు, ఇంకా ఇతర అంశాలేవీ కూడా ఉద్యోగులకు సానుకూలంగా లేవని చెప్పారు. ఉద్యోగుల సంఘటిత శక్తి ఏమిటో ఈ సమ్మె నిరూపించిందని అన్నారు. ఏఐబీఈఏ నాయకుడు కేఎస్ రావు, ఏఐబీఓసీ నాయకుడు వీఆర్‌కె మోహన్, ఎన్‌సీబీఈ నాయకులు పిఎల్ ప్రకాష్, ఏఐబీఓఏ నాయకుడు జి శ్యామ్‌బాబు, బీఈఎఫ్ఐ నాయకుడు ఆర్ అజయ్‌కుమార్‌లు ప్రసంగించారు. మహిళా నాయకురాలు మాధురి ఆధ్వర్యంలో నినాదాలతో హోరెత్తించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు ఓబులేషు, గఫూర్, అనుబంధ సంఘాల నాయకులు సంఘీబావం తెలిపారు.

ప్రాచీన ఆయుర్వేద పశుచికిత్సకు జిల్లా ఎంపిక

● నున్నలో రైతులకు అవగాహన కల్పించిన బెంగుళూరు వర్సిటీ ప్రొఫెసర్లు

విజయవాడ రూరల్ : గ్రామీణ ప్రాంతాలలోని పశువులు అంతుచిక్కని వ్యాధులతో మృతి చెందుతున్నాయి. ఈ తరుణంలో, అందుబాటులో ఉన్న మొక్కలతో రైతులే స్వయంగా వైద్యం చేసుకోవటంపై ప్రభుత్వం అవగాహన కల్పిస్తోంది. అందులో భాగంగానే ప్రాచీన ఆయుర్వేద పశుచికిత్సకు కృష్ణాజిల్లాను ప్రాథమికంగా ఎంపిక చేశారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న కలబంద, పసుపు, సున్నంతో పాటు ఇతర మొక్కలను ఉపయోగించి చిన్న వ్యాధి నుంచి పెద్ద వ్యాధుల వరకు తగ్గించే విధానాన్ని రైతులకు తెలియజేయనున్నారు. అందులో భాగంగానే బెంగుళూరుకు చెందిన ట్రాన్స్ డిసిప్లినరీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు పుణ్యమూర్తి, కుమార్ తదితరులు విజయవాడ రూరల్ మండలం నున్నలోని పశువైద్యశాలను మంగళవారం సందర్శించారు. రైతులతో సమావేశం నిర్వహించారు. సుమారు 120కి పైగా చిన్న వ్యాధులతో పాటు భయంకరమైన పొదుగు వ్యాధి నివారణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. పశువులను మేతకు తోలుకువెళ్లినపుడే, అక్కడే ఉన్న ఆకులు, అలమలతో సొంతంగా ఆయుర్వేద వైద్యం చేసుకునే పద్ధతులను వివరించారు.



ఆయుర్వేద పశువైద్యంపై నున్నలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ట్రాన్స్ డిసిప్లినరీ యూనివర్శిటీ ప్రొఫెసర్ పుణ్యమూర్తి

జిల్లాలోని అన్ని గ్రామాల్లోని రైతులకు పశుసంవర్ధక శాఖ, కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార పరస్పర సహాయ సంఘం ద్వారా అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. పొదుపు వ్యాధి వస్తే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రొఫెసర్ పుణ్యమూర్తి చెప్పారు. వెంటనే పసుపు, సున్నం, కలబంద మిశ్రమాన్ని పడితే తక్షణమే వ్యాధి నయమవుతుందన్నారు. ఈ విషయం తెలియకపోవటంతో రైతులు ఎంతో ఖరీదైన పశువులను కోల్పోతున్నారన్నారు. రైతుల అవగాహన కార్యక్రమంలో బెంగుళూరు యూనివర్సిటీ ప్రొఫెసర్లు కుమార్, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డీడీబీ) సీనియర్ మేనేజర్ హరికుమార్, మేనేజర్‌లు లత, కర్పూరన్ స్వామి, ఆంధ్రా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మేనేజర్ బీవీ మహేష్, కృష్ణా పాలసమితి జనరల్ మేనేజర్ (జీఎం) జగన్మోహన్‌రావు, పశుసంవర్ధక శాఖాధికారి డి.ప్రసాద్, నున్న ఏడీ డాక్టర్ రాధాకృష్ణ, పాల సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల హక్కులను విస్మరించిన ప్రభుత్వం

పీసీసీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ

విజయవాడ: కృష్ణా నదీజలాల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కర్ణాటక, మహరాష్ట్రలు యధేచ్ఛగా నీటి దోపిడీకి పాల్పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ప్రధాన నీటి వనరైన శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లోకి వరద నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో రాష్ట్రంలోని పది జిల్లాల్లో నీటి లభ్యత కరువయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీతో కలిసి పనిచేస్తున్న ప్రభుత్వం విభజన హామీలు నేరవేర్చడం, కృష్ణా జలాల హక్కుల సాధనలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. నంధ్యాల ఎన్నికలపై పెట్టిన శ్రద్ధ తాగు నీటి అవసరాలను గుర్తించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రతి పక్ష హోదాలో ఉన్న వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయ విమర్శలు మినహా ప్రజా ప్రయోజనాలపై దృష్టి సారించకపోవడం రాష్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా జలాల సాధనలో దూకుడుగా వ్యవహరించి అఖిలపక్ష ప్రతినిధి వర్గాన్ని ప్రధాన మంత్రి మందుపెట్టి సమస్య పరిష్కారానికికృషిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

26న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పర్యటన

విజయవాడ, ఆంధ్రజ్యోతి : ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు 26వ తేదీన విజయవాడ రానున్నారు. ఆ రోజు ఉదయం న్యూఢిల్లీ నుంచి బయలుదేరి 9.30 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ 15 నిమిషాల పాటు పరిచయ కార్యక్రమాల అనంతరం హెలికాప్టర్‌లో అమరావతికి బయలుదేరుతారు. 10.30 నుంచి 10.45 గంటల వరకు గార్డ్ ఆఫ్ హానర్ స్వీకరిస్తారు. తరువాత 11 నుంచి 12.30 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సత్కార కార్యక్రమంలో పాల్గొంటారు. 12.30 గంటలకు పబ్లిక్ ఫంక్షన్‌లో పాల్గొంటారు. 12.45కు వెలగపూడిలోని సెక్రటేరియట్‌కు చేరుకుంటారు. 1.15 నుంచి 3 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. 3.30 గంటలకు బయలుదేరి హెలికాప్టర్‌లో తెనాలి వెళ్తారు. తెనాలిలో అలపాటి వెంకటరామయ్య శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని, ఆయన విగ్రహాన్ని అవిష్కరిస్తారు. సాయంత్రం 5.10 నిమిషాలకు తెనాలిలో బయలుదేరి హెలికాప్టర్‌లో విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడినుంచి ఆత్కూరు లో స్వర్ణభారతి ట్రస్ట్ కార్యక్రమంలో పాల్గొంటారు. 27వ తేదీ ఉదయం 9.30, 10.30 మధ్యలో స్వర్ణబారతి ట్రస్ట్‌లో మెడికల్ క్యాంప్‌ను ప్రారంభిస్తారు.

స్వర్ణభారత్‌లో ఏర్పాట్లు పరిశీలన

ఆత్కూరు(ఉంగుటూరు): 27వ తేదీన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన మెడిక్యాంపును ప్రారంభించనున్న దృష్ట్యా మంగళవారం కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణభారత్ ట్రస్ట్ ఆడిటోరియంలో తగిన విధంగా సీటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రధాన వేదికపై ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం వీఐపీల సిట్టింగ్ ఉండాలన్నారు. పంచాయతీ అధికారులు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో జేసి-2 మార్కండేయులు, నూజివీడు ఆర్‌డివో సిహెచ్ రంగయ్య, డిఎల్‌పివో బాలయోగి, తహసిల్దార్ ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సొంత భవనాలు

స్థలాలు గుర్తించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశం

విజయవాడ : జిల్లాలో అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మూడు వేల 812 అంగన్‌వాడీ కేంద్రాలుండగా వాటిలో రెండు వేల 722 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని గుర్తించామని, సొంత భవనాలు లేని కేంద్రాల భవన నిర్మాణాలకు తక్షణమే ఆయా ప్రాంతాల్లో స్థలాలను గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎన్నారైలు, పారిశ్రామిక వేత్తలు, స్వయం సహాయక సంఘాలు అంగన్‌వాడీ భవన నిర్మాణాల కోసం ముందుకొస్తున్న నేపథ్యంలో స్థానిక దాతల సహకారం తీసుకోవాలని సూచించారు. డీఆర్‌ఓ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీఓ ఎస్.హరీష్, డీపీఓ ఆనంద్ బాబు, ఐసీడీఎస్ పీడీ కె.కృష్ణ పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

యూత్ రెడ్ క్రాస్ బలోపేతానికి కృషి

జిల్లాలో యూత్ రెడ్‌క్రాస్, జూనియర్ రెడ్‌క్రాస్‌ల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు లక్ష్మీకాంతం తెలిపారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ రేచల్ చటర్జీ (రిటైర్డ్ ఐఏఎస్ అధికార్రిణి) జనరల్ సెక్రటరీ ఎస్ బాలసుబ్రమణ్యంతో రెడ్‌క్రాస్ సేవలపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలు విస్తృతం చేసి యువతకు చేయూతనిచ్చే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కళాశాలల్లో జూనియర్ రెడ్‌క్రాస్ సంస్థలు పనిచేసే విధంగా యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశామన్నారు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును బలోపేతం చేయడానికి కార్పొరేట్ రెస్పాన్సుబులిటీ కింద నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా జిల్లాలోని తహసీల్దార్లకు నిధుల సేకరణకు సూచించామన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ సంస్థ చైర్మెన్ రేచల్ చటర్జీ మాట్లాడుతూ యువతకు వృత్తి నైపుణ్యం పెంపొందించే విధంగా వివిధ కోర్సులపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంస్థ కార్యాలయ నిర్వహణకు కావల్సిన స్థలం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ అధ్యక్షులు డాక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఇళ్ల రవి, ఆర్డీఓహరీష్. తహసీల్దార్ శివరావు సమావేశంలో పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యం పెరగాలి

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో


మాట్లాడుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో సత్యన్నారాయణ


దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

మొగల్రాజపురం : భారతదేశ యువతలో నైపుణ్యత పెరగాలని, వివిధ దేశాల యువత నైపుణ్యతతో పోల్చుకుంటే మన దేశ యువత నేర్చుకోవాల్సింది చాలా ఉందని ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో కె.వి. సత్యన్నారాయణ అన్నారు.

పీబీ సిద్ధార్థ కళాశాల, యూజీసీ, స్టార్టప్ స్విడ్‌ల సంయుక్త భాగస్వామ్యంలో పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో రెండురోజుల పాటు జరిగే ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ నేషనల్ సెమినార్ మంగళవారం ప్రారంభం అయ్యింది. ఆయన మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధి భారతదేశంలో ఏడు శాతం వున్నదని, అంధ్రప్రదేశ్‌లో 12 శాతం ఉందన్నారు. అయినప్పటికీ ఉద్యోగాభివృద్ధి కేవలం రెండు శాతంగానే ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. భారత జనాభాలో ఎక్కువగా 15 నుంచి 29 సంవత్సరాల వయస్సున్న యువతలో 30 శాతం మందికి ఉద్యోగంతో పాటు నైపుణ్యత కూడా కొరవడిందన్నారు. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఆందోళన కలిగించే అంశమని అభిప్రాయపడ్డారు. ఇందుకు ముఖ్యకారణగాలు యువతలో నాయకత్వ లక్షణాలు లోపించడం, నిర్వహణా నైపుణ్యం లేకపోవడం, భావప్రకటనా నైపుణ్యం కొరవడటం వంటి ప్రధాన లోపాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం యువతకు మంచి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వారు ఏకాగ్రత, ఆసక్తితో తాము చేసే పనిని పరిశీలన చేయడం ద్వారా అవగాహన పెంచుకోవచ్చని సూచించారు. మేక్ ఇన్ ఇండియా పిలుపు మేరకు వందల కొద్ది అంకుర కేంద్రాలు నెలకొల్పినా వాటి నుండి వచ్చిన ఆలోచనలు 90 శాతం విఫలం అయ్యాయని అందుకు ముఖ్యకారణం విన్నూత్నంగా ఆలోచించలేకపోవడమేనని అన్నారు. ఇన్నోవేషన్స్ సొసైటీ సీఈవో ప్రొఫెసర్ వి. వల్లీకుమారి మాట్లాడుతూ యువతలో వందలకొద్ది ఆలోచనలు ఉన్నా వాటిలో అవిష్కరణలక సరిపడా అవకాలు ఉన్నవి ఉండటం లేదన్నారు. మన చుట్టు ఉన్న సమస్యలను అద్యయనం చేసి వాటి పరిష్కారానికి మార్గాలు వెతికితే కొత్త ఆలోచనలు వస్తాయన్నారు. విద్యార్దులు సమయ పాలన, అంకిత భావం, కఠోర శ్రమ, వ్యూహాత్మక ప్రణాళికలతో విజయం సాధించ వచ్చునని విద్యార్థులకు ఉద్బోదించారు.

ప్రభుత్వ సలహాదారు డాక్టర్ వేమూరు రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో ఐదు బిలియన్‌ల మంది ఇన్నోవేషన్‌కు బదులుగా ఇమిటేషన్‌కే మక్కువ చూపుతున్నారన్నారు. ఇన్నోవేషన్‌కే ప్రస్తుతం మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. అనంతరం పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, కళాశాల డీన్, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ సి జంపాల, డైరెక్టర్ వి.బాబురావు, స్టార్టప్ స్కిడ్ ప్రతినిధులు శీలం కృష్ణ, మీడియా ఇన్‌చార్జి డాక్టర్ ఎండీరహమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి


సబ్‌కలెక్టర్ కార్యాయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న దళిత బహుజన పరిరక్షణ సంఘం నేతలు

విజయవాడ : దళితులను అవమానించే విదంగా వాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని ప్రభుత్వం తక్షణమే బర్తరఫ్ చేయాలని దళిత బహుజన పరిరక్షణ సంఘం నేతలు డిమాండ్ చేశారు. మంత్రి ఆదినారాయణ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ దళిత సంఘం నేతలు మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏఓ లతీఫ్ బాషకు వినతి పత్రం అందజేశారు. దళిత బహుజన పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పీతల శ్యాంకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి మిరియాల చిన్నరామయ్య, పాల్గొన్నారు.

సీఎం ప్రకటనపై ఆర్యవైశ్యుల హర్షం


కేక్ కట్ చేస్తున్న ఆర్య వైశ్య కార్పొరేషన్ సాధన కమిటి నాయకులు

వన్‌టౌన్ : నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో సీఎం ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ప్రకటన చేయటంపై ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పాతబస్తీ జెండా చెట్టు రోడ్డులోని సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. అనంతరం సాధన సమితి నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శ వి.వి.కె.నరసింహారావు ఆర్యవైశ్య సూరె సుబ్బారావు, ఎపి వాసవీ విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు, టీడీసీ అర్బన్ అధికార ప్రతినిధి దింటకుర్తి వీరరాఘవ ఉదయ్‌కుమార్ తదితరులు, నాయకులు, పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ సరఫరా నిమిత్తం

ప్రభుత్వాసుపత్రికి రూ.16లక్షల నిధులు

ప్రభుత్వాసుపత్రి : స్థానిక ప్రభుత్వాసుపత్రికి ఆక్సిజన్ సరఫరా నిమిత్తం మంగళవారం డెరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) రూ. 16 లక్షల నిధులను విడుదల చేశారు. ఇటీవల గోరక్‌పూర్, చత్తీస్ ఘడ్‌లలో రోగులకు శిశువులకు ఆక్సిజన్ అందక. మృత్యువాత పడిన విషయం విదితమే. ప్రభుత్వాసుపత్రి అధికార్లు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తమ తనిఖీలలో ఆక్సిజన్ సరఫరా వివరాలను కూడా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయగా వెంటనే నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది.

రొయ్యూర్యు ఇసుక క్వారీ పునఃప్రారంభం

నిబంధనలు పాటించాలి : ఎమ్మెల్యే కల్పన


రొయ్యూరు ఉచిత ఇసుక క్వారీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కల్పన, జడ్పీ ఫ్లోర్ లీడర్ పద్మావతి, సర్పంచ్ సుబ్బారావు, తహసీల్దార్ భద్రు

రొయ్యూరు (తోట్లవల్లూరు) : ఉచిత ఇసుక విధానంలో రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిబంధనలను కార్మికులు తప్పక పాటించాలని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. రొయ్యూరు ఉచిత ఇసుక క్వారీని కల్పన మంగళవారం పునఃప్రారంభించారు. ఆమె కార్మికులతో మాట్లాడుతూ ఒక ట్రాక్టర్‌లో (3 క్యూబిక్ మీటర్లు) ఒక యూనిట్ ఇసుక లోడింగ్ చేసినందుకు రూ 300 మాత్రమే కార్మికులు తీసుకోవాలని, రహదారి అభివృద్ధి మరమ్మతులకు మరో రూ 100 వసూలు చేయాలని తెలిపారు. అలాగే ఐదు కిలో మీటర్ల లోపు గ్రామాలకు ఇసుక రవాణాకు రూ 440, పది కిలోమీటర్ల లోపు గ్రామాలకు రవాణా చేస్తే రూ 660, ఆపైన దూరానికి ప్రతి కిలోమీటరుకు రూ 30 చొప్పున ట్రాక్టర్ల డ్రైవర్లు వసూలు చేయాలని కల్పన సూచించారు. రేట్ల వివరాల బోర్డుని రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేశారన్నారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ తాతినేని పద్మావతి మాట్లాడుతు మూడేళ్ళ క్రితం క్వారీ నిర్వహించిన డ్వాక్రా మహిళలకు రావాల్సిన రూ 18 లక్షలు ఇంత వరకు విడుదల కాలేదని, ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. కల్పన జోక్యం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తహసీల్దార్ జి భద్రు, ఎంపీడీవో ఎస్ఈ పద్మసుధ, వైస్ ఎంపీపీ పిఎస్ కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్, ఎస్సై ప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి లుక్కా రేణుకారావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కవిలికట్ట విజయకుమార్, సీనియర్ నాయకుడు చాగర్లమూడి గోపాలరావు, శ్రీనివాసరావు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.


క్వారీలో ఇసుక లోడింగ్‌కి వసూలు చేయాల్సిన రేట్ల బోర్డుని ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు



క్లాస్.. మాస్



● ఫార్మల్స్‌గానూ, క్యాజువల్స్‌గానూ చినోస్
● కుర్రకారు మనసు దోచేస్తున్న టూ ఇన్ వన్ ఫ్యాషన్
● టాప్‌గా ఏది వేసినా అదరగొట్టే లుక్

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : జీన్స్, జీన్స్, జీన్స్.. కుర్రాళ్ల ఒంటి మీద ఎప్పుడూ ఇవే కనిపిస్తాయి. అందులోనూ డెనిమ్‌వే అత్యధికం. ఏళ్లుగా వాటిలోనే కనిపిస్తూ కొత్త లుక్ రావాలంటే ఎలా వస్తుంది.. అందుకే వాటిని కాసేపు పక్కన పెట్టి చినోస్ వెంటపడుతోంది విజయవాడ యూత్. కుర్రాళ్ల మనసెరిగి కాబోలు వస్త్రదుకాణదారులు సైతం తమ వస్త్ర శ్రేణిలో చినోస్‌కు సముచిత స్థానం ఇస్తున్నారు.

చినోస్‌తో రోజుకో లుక్


అటు ఫార్మల్స్‌గానూ, ఇటు క్యాజువల్స్‌గానూ టూఇన్ వన్‌గా వేసుకునే వెసులుబాటే చినోస్‌ను యువతకు నచ్చేలా చేసింది. జీన్స్‌లో అలాంటి వెసులుబాటు ఎలాగూ లేదు. అవి వంద శాతం క్యాజువల్సే. చినోస్‌పై షర్ట్ వేస్తే క్లాస్ లుక్ వచ్చేస్తుంది. కాస్త మాస్ లుక్ కావాలంటే టీషర్ట్ వేసేయవచ్చు. ఇంకా వాటిలోని రంగుల్ని అనుసరించి మనలోని క్లాస్, మాస్ పర్సంటేజిని తగ్గించుకోవచ్చు. పెంచుకోవచ్చు. డెనిమ్స్ కంటే కూడా చినోస్ ఒంటికి కూడా అతి సహజంగా సూట్ అయిపోతాయి. జీన్స్‌ను అన్ని కాలాల్లోనూ వేసుకోలేం. కానీ చినోస్‌తో ఆ సమస్యలేదు. కాలాన్ని బట్టి మార్చాల్సిన అవసరం లేకుండా వాటితో నడిపించేయవచ్చు. వేసవిలో కాస్త లైట్ కలర్స్ వేసుకుని వర్షాకాలం, శీతాకాలాల్లో ముదరు రంగులోకి మారితే సరి. జీన్స్‌లో రంగులు పరిమితం బ్లూ లేదంటే బ్లాక్. వాటిపైనే మెరుగులు, చిరుగులు ఏవైనా.. కానీ చినోస్‌తో ఆ బాధ లేదు. గ్రీన్, రెడ్, బ్లూ, బ్లాక్, ఎల్లో... ఇలా వాటిలోనే కాస్త అటుఇటుగా ఎన్ని రంగులైనా మార్చేయొచ్చు. చినోస్‌లో ఎదుటి వారికే కాదు మీకు మీరే రోజూ కొత్తలుక్‌లో కనిపిస్తారు.

సమయం... సందర్భానుసారంగా డ్రెసింగ్

మనం వెళ్లే ప్రదేశం.. సందర్భం.. అక్కడ ఉండే మనుషులు అక్కడి వాతావరణం.. అక్కడి వారి స్వభావం అనుసరించి డ్రెస్ చేసుకునే వెసులుబాటు చినోస్‌తో మన సొంతం అవుతాయి. జీన్స్‌లో అలాంటి సౌలభ్యం ఉండదు. క్లాస్ లుక్ కావాలంటే లేతరంగు చినోస్‌కు బూట్లు తోడవ్వాలి. బయటకు వెళ్లినపుడు రాముడు మంచి బాలుడి ఇమేజ్ కావాలంటే నేవీ బ్లూ చినోస్ మీద పోలో షర్ట్ వేసేస్తే సరి. అదే కలర్‌ఫుల్ చినోస్ వేసి అడుగున మడత పెడితే చాలు మాస్‌లుక్ వచ్చేస్తుంది. రంగుల్లోనే కాదు.. ఫినిషింగ్‌ను అనుసరించి కూడా చినోస్‌లో చాలా మోడల్స్ వస్తున్నాయి. కొన్ని ట్రౌజర్స్ మాదిరి స్ట్రెయిట్ కట్‌లో ఉంటే మరికొన్ని టైట్ ఫిట్‌గా ఉంటాయి. ఒకసారి ట్రయిల్ వేసి చూసుకుంటే మీకు ఏది నప్పుతుందో తెలిపోతుంది. చినోస్‌కు మ్యాచింగ్‌గా సాధ్యమైనంత వరకూ మరీ ఫార్మల్‌గా అనిపించే షర్ట్‌లు, షూ వేయకపోవడమే మేలని నిపుణులు పేర్కొంటున్నారు. అలా వేస్తే కాస్త ఎబ్బెట్టుగా ఉంటాయనేది వారి భావన.

టాప్ ఏదైనా నప్పేస్తాయ్

నిజానికి చినోస్ వస్త్రప్రపంచంలో చాలా ఏళ్లుగానే ఉన్నాయి. చినోస్ అంటే చైనాలో తయారైనవి అర్థం. మొదట్లో ఈ రకం ప్యాంట్లు చైనాలోనే తయారయ్యేవి. వందేళ్ల క్రితమే సైనికుల యూనిఫామ్‌గా వెలుగులోకి వచ్చినా ఫ్యాషన్ ప్రపంచం దృష్టిలో పడి అనేక ప్రయోగాలకు నోచుకుంటున్నది మాత్రం గత కొన్నేళ్లుగానే... మొదట్లో వంద శాతం కాటన్‌తో తయారైనా ఇప్పుడు కాటన్, సింథటిక్‌లను కలిపి తయారుచేస్తున్నారు. అప్పట్లో సామాన్యులు చినోస్‌ను మెచ్చినా ఖాకీ, నేవీబ్లూ, బూడిద రంగుల్లోనే ఎక్కువగా వచ్చేవి. ఫ్యాషన్ గురూలు వీటికి కొత్త రంగులు అద్దడంతో కుర్రకారు దృష్టి వీటి మీద పడింది. ముఖ్యంగా కాలేజి కుర్రాళ్ల మనసు దోచేస్తున్నాయి. జీన్స్ మాదిరిగానే చినోస్‌కు పైన వేసుకోవడానికి ఆప్షన్స్ చాలా ఉంటాయి. టీషర్ట్, వేసి ఆపైన జాకెట్ వేసుకున్నా లేదంటే ఓన్లీ షర్ట్, పోలో, హుడీలు కూడా చినోస్‌కు నప్పుతున్నాయి. ఇంకెందుకు ఆలస్యం చినోస్ వేసుకుని హాయిగా రంగుల మయ ప్రపంచంలో విహరించండి.





ఆరోగ్యానికి పండగ

● చవితి పూజలో పత్రికి ప్రత్యేక స్థానం ● ప్రతి ఆకులోనూ ఓ ఔషధం



వినాయకచవితి.. పిల్లల పండుగ.. ప్రకృతి పండుగ. మట్టి, నీరు, మొక్క వీటి చుట్టూనే తిరిగే పండుగ.. మట్టితో విగ్రహాన్ని తయారు చేసి, ప్రకృతిలో లభించే ఆకులు, పువ్వులు, కాయలను సేకరించి గణనాథుని పూజించడం, ఆ తరువాత సందడి సందడిగా సంబరంగా నీటిలో నిమజ్జనం చేయడం... ఈ మొత్తంలోనూ పెద్దల కంటే పిల్లల సందడే అధికం. పండుగకు ఎవరు ఎన్ని ఆర్భాటాలు చేసినా, గణనాథునికి ఇష్టమైన పత్రితో పూజ చేసి తీరాల్సిందే. మొత్తం 21రకాల ఆకుల్ని (పత్రాలు) తీసుకురావటం పిల్లలకు సరదా. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో యువకులు పత్రి తీసుకురావడాన్ని గొప్ప హోదాగా భావిస్తుంటారు. పూజ కోసం సేకరించే పత్రిలో ఎన్నో ఆరోగ్య వైద్యరహస్యాలు దాగి ఉన్నాయి. పత్రి పేరుతో బాలలకు వృక్షశాస్త్ర పరిజ్ఞానం అందించడం చవితి పండగకు మాత్రమే ఉన్న ప్రత్యేకత. ఈ పత్రిలోని శాస్త్రీయత, వాటిని ఇంటి వైద్యంగా ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.

సత్యనారాయణపురం : వినాయక చవితి రోజు విఘ్నేశ్వరుడిని 21రకాల ఆకులతో పూజిస్తారు. మాచీపత్రం (మాచపత్రి), దూర్వపత్రం (గరిక), అపామార్గ పత్రం (ఉత్తరేణి), బృహతీ పత్రం (ములక), దుత్తూర (ఉమ్మెత్త) తులసీ, బిల్వపత్రం (మారేడు) బదరీ పత్రం (రేగు) చూతపత్రం (మామిడి), కరవీరపత్రం (గన్నేరు), మరువక పత్రం (ధవణం) శమీపత్రం (జమ్మి), విష్ణు క్రాంత పత్రం, సింధువార పత్రం (వావిలి), అశ్వత్థపత్రతం (రావి), దాడిమీపత్రం (దానిమ్మ), జాజి పత్రం (జాజిమల్లి), అర్జునపత్రం (మద్ది), దేవదారు పత్రం, గండీ పత్రం (లతాదుర్వా), అర్క పత్రం (జిల్లేడు)

గన్నేరు



గన్నేరు విషపూరితమైన అసోసైనసీ కుటుంబానికి చెందిన చెట్టు. దీన్ని రోస్బే అని అంటారు. జంతువులు వీటిని తింటే విషం వల్ల అక్కడికక్కడే మరణిస్తాయి. వీటిలో ఒలియాండ్రిన్, ఒలియాం డ్రిజవిన్ అనే రెండు రసాయినాలు ఎక్కువ మోతాదులో ఉంటాయి. అవి మనిషి శరీరంలోకి వెళ్లినప్పుడు మరణిస్తాడు.

మరువం



ఇది సువాసనలు చిందే చిన్నమొక్క. దీని శాస్త్రీయ నామం సిద్రస్‌డియోడర్. ఈ ఆకు కీళ్ల నెప్పులకు, చర్మవ్యాధులు, హృదయ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. ఈ పత్రాన్ని వేడినిళ్లలో వేసుకొని స్నానం చేస్తే శరీర దుర్వాసన మాయం అవుతుంది.

శమీవృక్షం



హిందువులు ఈ చెట్టును విశేషంగా పూజిస్తారు. పాండవులు అజ్ఞాతవాసంలో తమ ఆయుధాలను ఉంచిన చెట్టు. శాస్త్రీయనామం ప్రోసోపిస్ సైనిజెరా. వైదిక భాషలో శమీవృక్షాన్ని అరణీ అనే పేరుతో పిలుస్తారు. కుష్టురోగ నివారణకు, అవాంఛిత రోమాల నివారణకు జమ్మి ఆకులను ఉపయోగిస్తారు. అయుర్వేదంలో ఆకులు, పువ్వులు, విత్తనాలు, చెట్టు బెరడు అన్నీ ఉపయోగిస్తారు.

శంఖపుష్పం



పుష్పించే మొక్కలో ఫాబేసి కుటుంబానికి చెందిన ఎగబాకే మొక్క. దీనికి విష్ణు క్రాంతం అనే పేరుకూడా ఉంది. ఈ చెట్టు గుబురుగా పెరుగుతుంది. భూసారాన్ని పెంచుతుంది. దీని వేరు విరేచనకారి. దీని విత్తనాలను నరాల బలహీనతను పోగొట్టడానికి ఉపయోగిస్తారు.

సింధూవార పత్రం

దీనికే వావిలి ఆకు అని పేరు. శాస్త్రీయనామం విటెక్స్‌నెగుండో. సుగంధభరితంగా ఉంటుంది. ఈ ఆకులు వాత సంబంధమైన నొప్పులను, వాపులను తగ్గించేందుకు వాడతారు. పువ్వులను కలరా, కాలేయ, గుండెజబ్బుల నివారణకు వాడతారు. ఈ పత్రాల రసం పిల్లల్లో మూర్ఛ వ్యాధులకు ప్రథమ చికిత్సగా పని చేస్తుంది.

దాడిమీ పత్రం



లలిత సహస్రనామాల్లో అమ్మవారికి దాడిమి కుసమప్రభ అనే నామం కనిపిస్తుంది. దీని శాస్త్రీయ నామం పునికాగ్రనాటం. ఇది పండ్లజాతుల్లో మేలైనది. తినడానికి రుచిగా ఉంటుంది. దీనిలో విటమిన్ ఎ.సి.ఇ.బి5 ఉన్నాయి. దానిమ్మ మనఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పండ్లలోని ఇల్లాజిక్ యాసిడ్ ను చర్మంపైన రాస్తే సూర్యకిరణాల తాలూకా ప్రభావం నుంచి రక్షణ కలుగుతుంది. శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల సమాహారం. ఇవి కణాల విధ్వంసానికి కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌ను తొలిగించి, వృద్ధాప్యాన్ని దూరం చేస్తాయి. అల్జీమర్స్, క్యాన్సర్‌ను అడ్డుకుంటాయిం.

అర్జునపత్రం



దీన్నే మద్ది కాకు అంటారు. ఇది ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగపడుతుంది. వ్రణాలను మాన్పడంలో బాగా ఉపయోగిస్తుంది. ఈ చెట్టు బెరడులో కాల్షియం అధికంగా ఉంటుంది. అల్యూమినియం, మెగ్నిషియం కూడా ఉంటాయి. దీని బెరడు అధిక రక్తపోటు, గుండె నొప్పి నివారణకు ఉపయోగపడుతుంది. ఈ బెరడు కాషాయంతో కాలిన గాయాలు, పుళ్లు తగ్గుతాయి.

జిల్లేడు లేదా ఆర్కపత్రం



తెల్లజిల్లేడు, ఎర్రజిల్లేడు, రాజు జిల్లేడు, అనేక రూపాల్లో దొరుకుతుంది. శాస్త్రీయనామం కాలోట్రోపిస్ ప్రోసెరా. ఈ ఆకు చర్మసమస్యలను తగ్గిస్తుంది. ఈ ఆకు పాలను పసుపుతో కలిపి ముఖానికి రాసుకుంటే ముఖవర్చస్సు పెరుగుతుంది.

గండకీ పత్రి



ఇది అరణ్యాలలో మాత్రమే అరుదుగా లభిస్తుంది. గండకీ వృక్షపు ఆకు మొండి దీర్ఘవ్యాధులకు దివ్య ఔషధం. ఆస్థమాకు కూడా ఔషధం.

దేవదారు



ఇది ఎక్కువగా అరణ్యాల్లో పెరుగుతుంది. ఈ ఆకులంటే పార్వతీ దేవికి మహాఇష్టం. చల్లని ప్రదేశంలో ముఖ్యంగా హిమాలయ పర్వతాల వద్ద పెరుగుతుంది. శాస్త్రీయనామం సిద్రస్ డియోదారా. దేవదారు ఆకులను తెచ్చి ఆరబెట్టిన తర్వాత ఆకులను నూనెలో వేసి కాచి చల్లార్చిన తర్వాత నూనే తలకి రాసుకొంటే మెదడుకు కంటి సంబంధరోగాలు ధరిచేరవు. శరీర వేడిని తగ్గిస్తుంది.

బృహతీ పత్రం

ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తెల్లని చారలతో గుండ్రని పళ్లతో ఉంటుంది. ఈ చెట్టు గుబురుగా పెరుగుతుంది. దీనిలో తెలుపు, నీలిరంగు పువ్వులు పూసే రెండురకాలు ఉంటాయి. దీనిని ములక అంటారు. ఈ చెట్టు శాస్త్రీయ నామం సోలానం సురాటెన్స్. ఈ ఆకును నీళ్లలో కాచి, ఆకులను ఉప్పుతో కలిపి నూరి, కీళ్ల నెప్పులు ఉన్న చోట కట్టు కడితే ఉపశమనం కలుగుతుంది. ఆ ఆకు చూర్ణం దురదలకు, నొప్పులకు పనిచేస్తుంది. కషాయంతో పుక్కిలిస్తే, నోటి దుర్వాసన పోతుంది.



ఉమ్మెత్త

ఇది చిన్న పుష్ప జాతి మొక్క. దీని శాస్త్రీయ నామం దత్తురా ఫాస్టుయొసా. ఇది ఒక పొద లాంటి శాశ్వత మూలిక. ఈ మొక్కలు ప్రపంచంలోని అన్ని వెచ్చని అడవి ప్రాంతాల్లో పెరుగుతాయి. ఉపిరితిత్తుల వ్యాధి నివారణకు, మానసిక వ్యాధుల నివారణకు ఇది అద్భుత ఔషధం.

తులసి




ఔషధ పరంగానూ, ఆధ్యాత్మికంగానూ ప్రాముఖ్యత ఉన్న మొక్క. శాస్త్రీయ నామవ ఓసినమ్ టెన్యుయిఫ్లోరమ్. ఇందులో రెండు జాతులు ఉన్నాయి. ముదురు రంగులో ఉండే జాతిని కృష్ణతులసి అనీ, కొంచెం లేత రంగులో ఉండే దానిని రామతులసి అనీ అంటారు. ఈ ఆకుల రసాన్ని ఆయుర్వేదంలోనూ, ఇంటి వైద్యంలోనూ విస్తృతంగా వాడతారు. జలుబు, తలనొప్పి ఉదర సంబంధ వ్యాధులకు తులసిని ఔషధంగా వాడతారు.

మారేడు లేదా బిల్వపత్రం



దీని ఆకులు సుగంధభరితంగా ఉంటాయి. పువ్వులు ఆకుపచ్చరంగుతో కూడిన తెలుపు రంగులో ఉండి, కమ్మని వాసన వెదజల్లుతాయి. మారేడు కాయలు గట్టిగా ఉంటాయి. విత్తనాలు చాలా ఉంటాయి. అతిసారం, మొలలు నివారణకు మారేడు పండ్లరసం పనిచేస్తుంది. దీని ఆకుల రసాన్ని తీసుకుంటే చక్కెర వ్యాధి అదుపులో ఉంటుంది.




మామిడి


ఇది భారతదేశపు జాతీయ ఫలం. ఈ మధుర ఫలాలను ఇష్టపడని వారు అరుదు. ఇవి మాంతిఫెరా ప్రజాతికి చెందిన వృక్షాలు. వీటి కాయల్లో కెరోటిన్, విటమిన్ సి, కాల్షియంఎక్కువ.



మాచీ పత్రం : మాచీపత్రం ఒక రకమైన మందు మొక్క. దీని శాస్త్రీయనామం ఆర్టిమీసియా వల్గారిస్. ఇది అస్టరేసి కుటుంబానికి చెందినది. ఈ ఆకు లేత పచ్చరంగులో ఉంటుంది. సువాసనలు వెదజల్లుతుంది. ఈ ఆకుని పసుపు, నువ్వుల నూనేతో కలిపి నూరి ముద్దను చర్మవ్యాధులు ఉన్న చోట రాస్తే, తర్వగా వ్యాధి నివారణ అవుతుంది.



దూర్వారం : ఇంది రెండు కొనలు కలిగి ఉన్న జంట. దీని శాస్త్రీయ నామం సియానోడాన్ డాక్టిలోన్. ఎటువంటి నేలలో అయినా పెరుగుతుంది. ఆకుపచ్చ రంగులో ఉండి సులభంగా దొరుకుతుంది. ఆకారం అస్తవ్యస్తంగా ఉంటుంది. చిన్న మొక్కగా పెరుగుతుంది. డయేరియా, మూత్రసంబంధ వ్యాధులను తగ్గిస్తుంది. మగవారికి సంతాన నిరోధకంగా పని చేస్తుంది.



ఉత్తరేణి : ఆపామార్గపత్రం అని కూడా అంటారు. శాస్త్రీయనామం అఖిరాంధస్ అస్పరా. ఆ ఆకు ముదురు పచ్చరంగులో ఉంటుంది. ఆకారం అస్తవ్యస్తంగా ఉంటుంది. ఉత్తరేణి ఆకుల రసం కడుపునోప్పికి, అజీర్తికి, మొలలకు, ఉడుకు గడ్డలకు, చర్మపు పొంగుకు మంచి మందుగా ఉపయోగ పడుతుంది. దీని వేర్లతో పళ్ల తోమితే చిగుళ్ల, పళ్ల గట్టిపడతాయి. ఆకుల రసాన్ని గాయంపై పూస్తే రక్త స్రావాన్ని నిరోధిస్తుంది.

'అమ్మ'కు ఆరుగురితో కమిటీ

- ఈవో నిర్ణయాలను పూర్తిగా వ్యతిరేకించిన పాలక మండలి
- దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శితో సుదీర్ఘ సమావేశం
- అంతరాలయ దర్శనం రూ.150కి తగ్గించాలి
- పెద్ద లడ్డూలు, చక్కెరపొంగలికి ప్రసాదంలో ప్రాధాన్యం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

ఇంద్రకీలాద్రికి ఎగువన, దిగువన జరుగుతున్న అభివృద్ధి పనుల పంచాయితీ ప్రభుత్వ పెద్దల చెంతకు వెళ్లింది. ఈవో సూర్యకుమారి నిర్ణయాలు పాలక మండలికి రుచించకపోవడం, పాలక మండలి సూచనలను ఈవో చూద్దాం.. అనడంతో ఇద్దరి మధ్యా అభిప్రాయ బేధాలు ముదిరి పాకాన పడ్డాయి. దీనిపై రెండు రోజుల క్రితం మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వద్ద పంచాయితీ జరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ వ్యవహారాన్ని దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి వద్దకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. పాలక మండలి ఛైర్మన్ యలమంచిలి గౌరంగబాబు, ఈవో ఎ.సూర్యకుమారి, కమిటీ సభ్యులంతా కలిసి దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి మన్మోహన్‌సింగ్‌తో మంగళవారం బేటీ అయ్యారు. మొత్తం 22 అంశాలను ఆయనకు వివరించారు. అటు పాలక మండలి, ఇటు సూర్యకుమారి ఎవరి అభిప్రాయాలను వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వద్ద జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలనూ వివరించారు. అన్ని విషయాలను కూలంకషంగా విన్న మన్మోహన్‌సింగ్ ఒక కమిటీని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో గౌరంగబాబు, ఈవో సూర్యకుమారి, ఇద్దరు సభ్యులతోపాటు, దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్ ఉంటారు. వీళ్లంతా కలిసి ఏయే పనులను ఎక్కడెక్కడ చేపట్టాలి, ముఖ్యమంత్రి ఆలోచనలకు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు.

ఇదే సమయంలో కొన్ని పనుల విషయంలో తన నిర్ణయాన్ని మన్మోహన్‌సింగ్ స్పష్టం చేశారు. ముఖ్యంగా కమిటీ పట్టుబడుతున్నట్టుగా అంతరాలయ దర్శనం ధర రూ.300 నుంచి రూ.150లకు తగ్గించాలని స్పష్టం చేశారు. ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేయనున్న వాటర్ ఫాల్స్‌ను నిలిపివేయాలని నిర్ణయించారు. ఆమ్మవారిని దర్శించుకున్న తర్వాత శివాలయానికి వెళ్లే దారిలో గల చీరల కౌంటర్‌కు చెంతనే ఉన్న చిన్నగేటును మూసివేసి పెద్ద గేటును తెరవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈశాన్య దిక్కున నిర్మిస్తున్న ప్రసాదాల తయారీ కేంద్రాన్ని యథావిధిగా ఆగ్నేయ దిక్కున ఉంచనున్నారు. ప్రముఖులు, వీఐపీలు వచ్చినప్పుడు దర్శనం అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు ఇవ్వడం సంప్రదాయంగా వస్తోంది. దీన్ని గర్భాలయం పక్క నుంచి మహామండపానికి మార్చారు. అలాకాకుండా ఆశీర్వచన మండపం (గర్భాలయం పక్కన) లోనే ఇవ్వాలని కరాఖండీగా ఈవోకు చెప్పేశారు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు మెట్లకు బొట్లు పెట్టుకుంటూ కొండపైకి వెళ్తారు. ఈ మార్గానికి దిగువన విఘ్నేశ్వరుడు, ఆంజనేయస్వామి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించారు. యాగశాలను మరోచోటకు మార్చకుండా ఇప్పటి వరకు ఉన్న చోటనే ఉంచనున్నారు. గొల్లపూడిలో సుమారు రూ.7కోట్లతో గోశాలను నిర్మిస్తున్నారు. దీనికి బదులుగా హైదరాబాద్, తెలంగాణ జిల్లాల నుంచి వచ్చే భక్తుల కోసం వసతి సముదాయం నిర్మిస్తే బాగుంటుందని మంత్రి వద్ద జరిగిన సమావేశంలోనే నిర్ణయించారు. మన్మోహన్‌సింగ్ దీనికే ఓటు వేశారు. దీనితోపాటు గుంటూరు జిల్లా ఉండవల్లిలో గల మూడెకరాల స్థలంలోనూ ఇదే సముదాయాన్ని నిర్మిస్తే అటు నుంచి వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తున్నారు. దీని నిర్మాణానికి అవసరమైన విరాళాలను సేకరిస్తామని పాలక మండలి, ముఖ్యకార్యదర్శికి స్పష్టం చేసింది.

ఇక పాడి వీధిలో ఉన్న వసతిగృహాన్ని ఉత్తరాంధ్ర నుంచి వచ్చే భక్తుల కోసం వినియోగించడానికి వీలుంటుందని అభిప్రాయపడ్డారు. గాంధీ హిల్స్‌కు పక్కన సీవీ రెడ్డి ప్రాంగణంలో జరుగుతున్న రేకుల షెడ్ నిర్మాణం సరైనది కాదని తేల్చి చెప్పారు. అమ్మవారికి తయారు చేసే ప్రసాదాల్లో పెద్ద లడ్డూలు, చక్కెరపొంగలిని పెంచాలని నిర్ణయించారు. అదే సమయంలో రైల్వేస్టేషన్‌లో కొన్నాళ్లపాటు నడిపించి మూసివేసిన కౌంటర్‌ను మళ్లీ తెరిపించనున్నారు. భక్తులకు నిత్యం జరిగే అన్నదానంలో ఉన్న సాంబార్‌ను కొద్దిరోజుల క్రితం రద్దు చేశారు. దీన్ని పునరుద్ధరించాల్సిందేనని మన్మోహన్‌సింగ్ ఈవోను ఆదేశించారు. త్వరలో ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేసి సీఎం ప్రణాళికలకు అనుగుణంగా ఏవిధంగా అడుగులు వేయాలో నిర్ణయాలు తీసుకోనున్నారు.

నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై పోలీసు ఆంక్షలు

- 606 మందిపై కేసు
- రూ. 86,400 జరిమానా

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

డ్రైవింగ్‌పై పోలీసు ఆంక్షలు అమలు చేస్తున్నారు. దీనిపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. ఎస్పీ త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి. అందులో భాగంగానే మంగళవారం 606 మందిపై కేసులు నమోదు చేయగా, వారికి రూ.86,400 జరిమానాగా విధించారు. వీరిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 51 మందిని ఆయా కోర్టులకు హాజరుపర్చగా, మొత్తంగా రూ.88 వేలు జరిమానాతో పాటు ఒక్కొక్కరికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్టు జిల్లా పోలీసు కార్యాలయం పేర్కొంది. మోటారు వాహన చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేసే వారిపై ఈ చర్యలు తీసుకుంటున్నారు. ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్, త్రిబుల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్సు లేకపోవడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపటం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం తదితర నిర్లక్ష్య డ్రైవింగ్ పై సంబంధిత వాహనదారులపై ఈ కేసులు నమోదు చేశారు.

శిశువు మృతిపై ఆసుపత్రిలో ఆందోళన

మచిలీపట్నం-టౌన్: శిశువు మృతిపై బందరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో మంగళ వారం ఆందోళన చోటు చేసుకుంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ జయకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మచిలీపట్నంకు చెందిన ఓ ప్రైవేటు లెక్చరర్ సురేష్ భార్య ప్రజ్ఞ సోమవారం రాత్రి మగబిడ్డకు జన్మనిచ్చింది. శస్త్ర చికిత్స ద్వారా ఈ కాన్పు జరిగింది. శిశువు అనారోగ్యంగా ఉండటంతో నియో నాటల్‌కేర్ విభాగంలో బాక్సులో పెట్టారు. ఆ శిశువు మంగళవారం తెల్లవారుజామున చనిపోయింది. ఉమ్మ నీరు సంబంధిత సమస్యతో శిశువు మరణించినట్టు వైద్యులు చెప్పగా, దీనిపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత వైద్యుడు జయప్రకాష్ నిర్లక్ష్యం కారణంగానే తన బిడ్డ చనిపోయిందని ఆరోపించారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పురస్కరించుకుని ముగ్గురు వైద్యులతో విచారణకు ఆదేశించారు.

ప్రజా సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలి

పెడన-రూరల్: గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలని ఆర్డీవో సాయిబాబు అధికారులకు సూచించారు. మంగళవారం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ఎం.వి. సత్యనారాయణ, ఎమ్డీవో రామకృష్ణలతో కలసి ఆయన నందమూరులో పర్యటించారు. గ్రామంలో తాగునీరు, విద్యుత్ సమస్యలు ఉన్నాయని సర్పంచ్ పరసా రాంబాబు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తెచ్చారు. రోడ్డు విస్తరణలో భాగంగా పైపులైన్లు శిథిలమయ్యాయని, త్వరలో పునరుద్ధరిస్తామని ఆర్డీవో తెలిపారు. ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ

నందమూరులో అధికారుల పల్లెనిద్ర

పథకాలను వివరించారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సహకార సంఘ కార్యాలయంలో అధికారులు పల్లెనిద్ర చేశారు.

కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ తాతా ఉమ, హౌసింగ్ డీఈ శ్రీనివాసరావు, ఆర్ఐ అనీల్‌కుమార్, నీటి సంఘ మాజీ అధ్యక్షుడు నాగ రవికుమార్, వీఆర్వో యోధ, కార్యదర్శి ఉమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి అన్నదాన పథకానికి విరాళం



ఎ.ఎస్.ప్రసాద్‌కు అమ్మ చిత్రపటం బహూకరిస్తున్న ఆలయ ఉద్యోగి



దుర్గగుడిలో కోలాట శిక్షణ పొందుతున్న మహిళలు

విజయవాడ: దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో అన్నదాన పథకానికి మంగళవారం మచిలీపట్నంకు చెందిన అట్లూరి సత్యనారాయణ ప్రసాద్ రూ.1,11,116లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారిని అమ్మ సన్నిధికి తోడ్కొని వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ శేషవస్త్రం, చిత్రపటం, లడ్డూ ప్రసాదం బహూకరించారు.

కోలాట శిక్షణ....

సనాతన హిందూ ధర్మ ప్రచారానికి దేవాదాయ శాఖ ధర్మ పరిరక్షణా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుర్గగుడిలో నెల రోజులుగా జరుగుతున్న మహిళా కోలాట శిక్షణ శిబిరం ముగింపు దశకు చేరుకుంది. శిక్షణ పొందిన బృందాలను ఉత్సవాలు, ఊరేగింపులు, దసరా నగరోత్సవాలలో కోలాట నృత్యప్రదర్శనలకు వినియోగిస్తామని ఈవో సూర్యకుమారి తెలిపారు.

'ఆహారజ్యోతి'పై అవగాహన పెంచుకోవాలి

అవనిగడ్డ : ఆహారజ్యోతి కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ బి.కనకదుర్గ అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా పరిషత్ స్త్రీ సంక్షేమశాఖ, ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పౌష్టికాహారం, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో తయారు చేసే ఆహార పదార్థాల గురించి వివరించారు. రాగులు, సజ్జలు, మొక్కజొన్న వల్ల పోషక విలువలు పెరుగుతాయని చెప్పారు. తహసీల్దార్ ఆసియా నాయక్, ఎంపీడీవో సునీతాశర్మ, ఎంపీటీసీ సభ్యులు గాజుల మురళీకృష్ణ, బెల్లంకొండ రాణిదుర్గ, చిలకా శ్రీనుబాబు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూక్తి

మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటిరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకు వచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. ష్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసా హారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !
టీచర్ : !!!!!!!!


జవాబులు

చెప్పగలరా? : మందారం

జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం

జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు వేయండి



అనుమానంతో భార్యను హతమార్చాడు..

పామర్రు: భార్యపై అనుమానం పెంచుకున్నాడు.. అలాఅలా అనుమానం పెనుభూతమైంది.. చివరకు రాయితో కొట్టి ఆమెను హతమార్చాడు. ఈ సంఘటన సోమవారం రాత్రి పామర్రు మండలంలోని ఉరుటూరులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం, ఉరుటూరులో నివశిస్తున్న పల్లపోతు సత్యనారాయణ (45) వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. అతడు భార్య జ్యోతి (41)పై అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయమై సోమవారం రాత్రి భార్యతో ఘర్షణకు దిగాడు. ఇటుకరాయితో జ్యోతి తలపై కణితి వద్ద కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గుడివాడ వైద్యశాలకు తరలించారు. వీరికి వివాహమైన కుమార్తె ఉంది. గుడివాడ డీఎస్పీ పి.మహేష్, ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేశారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ మహేష్

పురుగుమందు పిచికారి చేస్తూ కూలీ మృతి

మోదుమూడి (అవనిగడ్డ రూరల్): పొలంలో పురుగు మందు పిచికారి చేస్తున్న కూలీ మందు ప్రభావంతో మృతిచెందాడు. మండల పరిధిలోని మోదుమూడికి చెందిన వ్యవసాయ కూలీ బందెల పున్నయ్య (45) మంగళవారం పొలంలో పురుగు మందు పిచికారి చేస్తూ పడిపోయాడు. బంధువులు హుటాహుటిన అతడిని అవనిగడ్డ ఏరియా వైద్యశాలకు తీసుకొచ్చారు. పరిస్థితి విషమించటంతో మచిలీపట్నం తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన పున్నయ్య

దాడి కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు

అవనిగడ్డ: కుళాయి వద్ద నీటి విషయంలో ఏర్పడిన వివాదంలో ఓ వ్యక్తిని గాయపరిచిన కేసులో నిందితుడికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ అవనిగడ్డ ఏజేఎఫ్‌సీఎం హెచ్.అమరరంగేశ్వరరావు మంగళవారం తీర్పుచెప్పారు. 2015 ఏప్రిల్ 17న రాత్రి బందలాయి చెరువు గ్రామంలో నీటి కుళాయి వద్ద జరిగిన వివాదంలో పర్చూరి గోవర్ధనరావు, రాజేశ్వరి కలిసి పర్చూరి శ్రీనివాసరావుపై దాడి చేసి గాయపర్చారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

కోర్టు విచారణలో గోవర్ధనరావుపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పుచెప్పారు. మరో నిందితురాలు రాజేశ్వరిపై కేసును కొట్టివేశారు.



ప్రమాదంలో ధ్వంసమైన బైక్‌లు. (ఇన్‌సెట్‌లో) మృతిచెందిన మురళి

రెండు బైక్‌లు ఢీ: యువకుడి మృతి

మండవల్లి (కానుకొల్లు): మండవల్లి మండలం కానుకొల్లు వద్ద జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కథనం ప్రకారం, కానుకొల్లు గ్రామానికి చెందిన దువ్వపు మురళి (22), గోపోతుల సింహాచలం కలిసి మోటారు సైకిల్‌పై మండవల్లి నుంచి కానుకొల్లు వెళుతున్నారు. అదే గ్రామానికి చెందిన పరసా రాంబాబు మోటారు సైకిల్‌పై ముదినేపల్లి నుంచి కానుకొల్లు వస్తున్నాడు. వేగంగా వస్తున్న వీరి వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి.

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

మురళి అక్కడికక్కడే మృతిచెందగా సింహాచలం, రాంబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న ఎస్సై ఎ.మణికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచార యత్నం కేసులో నిందితుడి అరెస్టు

నందిగామరూరల్: బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన పారా బాబును అరెస్టు చేసినట్టు ఎస్‌హెచ్‌వో పి.వి.రమణ చెప్పారు. నందిగామ పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, సోమవారం స్థానిక పాతబస్టాండ్ సమీపంలో బాలిక(7) ఇంట్లోకి పారా బాబు ప్రవేశించి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు.

బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. బాబును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, మేజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్టు ఎస్‌హెచ్‌వో చెప్పారు. సమావేశంలో ఎస్సైలు తులసిరామకృష్ణ, ఏసోబు పాల్గొన్నారు.



నిందితుడితో ఎస్‌హెచ్‌వో పి.వి.రమణ, సిబ్బంది

గొయ్యి తవ్వుతుండగా ఎగసిన నిప్పు రవ్వలు

విజయవాడ/వన్‌టౌన్: వినాయక చవితి పందిరి కోసం తవ్వుతున్న గొయ్యి నుంచి నిప్పు రవ్వలు ఎగిసి ఓ మహిళ గాయపడింది. ఈ ఘటన విజయవాడ ఏలూరు రోడ్డులో గల విజయ్ టాకీస్ వద్ద మంగళవారం జరిగింది. సిల్క్ దుర్గారావు వీధిలో వినాయక చవితికి మండపం ఏర్పాటుకు పందిరి వేయడానికి కొందరు యువకులు గోతులు తీస్తున్నారు. సిమెంట్ రోడ్డుపై విద్యుత్ స్తంభానికి సమీపాన గొయ్యి తవ్వుతుండగా ఒక్కసారిగా నిప్పు రవ్వలు పైకి ఎగసిపడ్డాయి. జగ్గయ్యపేటకు చెందిన కంది సామ్రాజ్యం నక్కలరోడ్డులో ఆస్పత్రికి నడుచుకుంటూ వెళ్తుండగా ఆమెపై నిప్పు రవ్వలు పడి చీర అంటుకుని మంటలు రేగాయి. సామాజ్ర్యం కాళ్లు, చేతులకు కాలిన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆమెను 108 అంబులెన్స్‌లో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. గొయ్యికి సమీపాన విద్యుత్ స్తంభం ఉండడంతో అడుగు భాగాన ఉన్న ఎర్త్ వైర్‌కు గునపం తగలడంతో నిప్పు రవ్వలు రేగాయని భావిస్తున్నారు.

మహిళకు గాయాలు

సూర్యారావుపేట ఇన్‌స్పెక్టర్ వినయ్ మోహన్ ఈ సమాచారాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందజేశారు. వారూ ఇదే అనుమానాన్ని వ్యక్తం చేశారు.



వినాయక చవితి పందిరి కోసం రోడ్డు పక్క తీసిన గొయ్యి, గాయపడిన సామ్రాజ్యం. మంటల్లో కాలిపోయిన దుస్తులు

ఆటో - బైక్ ఢీ ఒకరికి తీవ్ర గాయాలు

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట - చిల్లకల్లు రోడ్డులో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఏటీఎంలకు సెక్యూరిటి సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న గోపురెడ్డి విజయవాడ నుంచి స్వగ్రామమైన తెలంగాణా రాష్ట్రం దొండపాడు గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా జగ్గయ్యపేట సమీపంలో కల్యాణ మండపం వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. కాలుకు తీవ్రగాయాలు కాగా ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మంకు రిఫర్ చేశారు.

అన్నదానంకు రూ.లక్ష విరాళం

మచిలీపట్నం-టౌన్: విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి స్థానిక నోబుల్ కళాశాల విశ్రాంత కామర్సు లెక్చరర్ అట్లూరి సత్యనారాయణప్రసాద్ రూ.1,11,116 విరాళాన్ని అందజేశారు. మంగళవారం ఈ విరాళాన్ని దేవస్థానం ఏఈవో కె.శ్రీనివాస్‌కు అందజేసినట్టు సత్యనారాయణ ప్రసాద్ తెలిపారు.

ప్రేమ పేరిట బాలికను మోసగించిన యువకుడు

అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసుల నమోదు

జి.కొండూరు: ప్రేమ పేరుతో బాలికను మోసం చేసి వివాహేతర సంబంధం పెట్టుకుని మరో యువతితో పెళ్లికి సిద్ధపడ్డ యువకుడి ఉదంతమిది.

పోలీసుల కథనం ప్రకారం, మండల పరిధిలోని చెర్వుమాధవరం గ్రామానికి చెందిన మంజుల రాజబాబు (18) అదే గ్రామానికి చెందిన బాలికతో ఏడాదినుంచి ప్రేమ నటించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఇటీవల మరో యువతితో అతడు పెళ్లికి సిద్ధపడటంతో బాలిక నిలదీసింది. వేరు వేరు కులాలు కనుక పెళ్లికి మా పెద్దలు ఒప్పుకోరు అందుకే వేరే పెళ్లి చేసుకుంటున్నానని అతడు చెప్పడంతో బాలిక తన తల్లికి తెలిపింది. దీంతో ఆమె గ్రామంలోని పెద్దలతో కలిసి ఈనెల 20న రాత్రి రాజబాబు ఇంటికి వెళ్లి తన కుమార్తెకు న్యాయం చేయాలని కోరింది. దీరాజబాబు కుటుంబం బాలిక తల్లిని కులం పేరుతో దూషించారు.

ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నూజివీడు డీఎస్సీ వి.శ్రీనివాసరావు మంగళవారం చెర్వుమాధవరం వెళ్లి విచారణ చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, బాలికను వైద్య పరీక్షల నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి పంపి రాజబాబు, అతని తల్లిదండ్రులు శారద, జమలయ్య, అన్న అంకమరాజుపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు, రాజబాబుపై అత్యాచారం, ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


మహిళపై అత్యాచార యత్నం

ముదినేపల్లి: దేవపూడి గ్రామంలో ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన జి.బాపూజి అత్యాచార యత్నం చేసినట్టు ముదినేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం నిందితుడు తనతో అసభ్యకరంగా ప్రవర్తించి తన కోర్కెను తీర్చమని బలవంతం చేసినట్టు ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఏఎస్సై పేతురు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు
(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.
5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81
(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?
12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : -------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, ------------
ఎ) EU బి) EV సి)FU డి) FV
24. AZ, CX, FT, JN, -------------
ఎ) DE బి) OF సి) FO డి)EP
25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV
26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు
27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు
28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం
29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19
30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు
31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.
32. అజయ్‌కు అతని తల్లిదండ్రుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు
33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు
34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు
35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు
36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక ఖండాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు
37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin
38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు
39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు
40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు
42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు
43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు
44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు
45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు
46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
   ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
   ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
   బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
   సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
   డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
   ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
   ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
   బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
   సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
   డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
   ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
   సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
   ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
   ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
   సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
   ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
   బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
   సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
   డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
   ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
   సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
    ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
    డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
    ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
    సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
    ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
    సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
    ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
    సి) ఎం.సి.చాగ్లా
    డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
    ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
    సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
    ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
    ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
    ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
    ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
    సి) సిక్కిం డి) అస్సోం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
    ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
    బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
    సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
    డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
    ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
    ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
    ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
    సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
    ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
    ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
    ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
    ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
    ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
    బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
    సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
    డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
    ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
    ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
    బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
    సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
    డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
    ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
    ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
    ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
    ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
    సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
    ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
    సి) విద్య హక్కు
    డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
    ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
    ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
    ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
    ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
    ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
    బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
    సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
    ఎ) రూ.500 బి) రూ.1000
    సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
    ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
    బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
    సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
    ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
    సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
    ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
    బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
    సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
    డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
    ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
    ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
    సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
    ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
    ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
    ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి
2) బి	9) డి	16) ఎ
3) సి	10) డి	17) సి
4) సి	11) ఎ	18) ఎ
5) సి	12) సి	19) ఎ
6) బి	13) డి	20) సి
7) ఎ	14) బి	21) బి

22) డి	31) బి	40) డి
23) సి	32) బి	41) ఎ
24) సి	33) డి	42) ఎ
25) ఎ	34) ఎ	43) బి
26) బి	35) బి	44) సి
27) డి	36) సి	45) సి
28) బి	37) ఎ	46) సి
29) ఎ	38) సి	47) ఎ
30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్

అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.

శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు

ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.

వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)

వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22

వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఖాళీలు: 8

పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2

విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్

దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19

చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha

వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 173

పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44

అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్

వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017

వెబ్‌సైట్: www.niti.gov.in

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్

రోడ్డు మార్జిన్లలో ఆక్రమణల తొలగింపుపై కదలిక


జిల్లా కోర్టు సెంటర్‌లో రోడ్డు పక్క ఆక్రమణలు తొలగించిన మునిసిపల్ సిబ్బంది

మచిలీపట్నం-టౌన్: బందరు పురపాలక సంఘ టౌన్‌ప్లానింగ్ శాఖలో ఎట్టకేలకు కదలిక వచ్చింది. రోడ్ల మార్జిన్‌లు ఆక్రమణలకు గురవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. పట్టణంలో రోడ్డు మార్జిన్లను వ్యాపారులు యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. రోడ్లపై వాహనాల రద్దీ పెరుగుతోంది. దీంతో పాదచారులు నడవడం కష్టంగా ఉంటోంది. రోడ్ల మార్జిన్‌లపై పాదచారులు నడిచేందుకు అవకాశం కల్పిస్తే ప్రమాదాలను కొంత వరకు నివారించవచ్చు. ఆ దిశగా టౌన్ ప్లానింగ్ శాఖ దృష్టి సారించింది. ముందుగా జిల్లా కోర్టు సెంటర్‌లో రోడ్డు మార్జిన్ లోని కూరగాయల షాపులను తొలగించారు. గతంలో మునిసిపల్ ఆఫీసు ఎదురుగా కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న మార్జిన్‌లను టౌన్‌ప్లానింగ్ శాఖ తొలగించినా మళ్లీ ఆక్రమణలు మొదటికొచ్చాయి. ఈ ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఉంది. పోర్టు రోడ్డులో మార్జిన్‌లో ఆక్రమణలు తొలగిస్తే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఏర్పడుతుంది. టౌన్‌ప్లానింగ్, ట్రాఫిక్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ఆక్రమణలపై దృష్టి సారించేందుకు ఇటీవల ఒక సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఆక్రమణలను తొలగించేందుకు నిర్ణయించారు.


హిందూ కళాశాల వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న లెక్చరర్లు

వేతన సవరణ చేయాలని లెక్చరర్ల ప్రదర్శన

మచిలీపట్నం-టౌన్: ఏడో కేంద్ర వేతన సవరణ సంఘ సిఫార్సులను తక్షణం అమలు చేయాలంటూ ఆక్టా పిలుపు మేరకు స్థానిక హిందూ కళాశాల వద్ద లెక్చరర్లు నల్లబాడ్జీలు ధరించి మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్.బదరీనారాయణ మాట్లాడుతూ, 2017 జనవరి ఒకటి నుంచి వేతన సవరణ సిఫార్సులు అమలులోకి రావాల్సి ఉందన్నారు. సిఫార్సుల మేరకు వేతన సవరణ చేయడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. ప్రిన్సిపాల్ వెలగపూడి ఉషారాణి మాట్లాడుతూ, వేతన సంఘ సిఫార్సులు అమలు చేయడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోందన్నారు. లెక్చరర్లు పంకజ్‌కుమార్, శ్రీనివాసబాబు, దాస్, రాహుల్, శ్రీనివాసరావు, మణిబాబు, మంజులత, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మచిలీపట్నం-టౌన్: బందరు లేడీయాంప్టిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తున్నట్టు ప్రిన్సిపాల్ టి.దామోదర్ తెలిపారు. గంటకు రూ.150 చొప్పున నెలకు 10 వేల రూపాయలు గౌరవ వేతనం చెల్లిస్తారన్నారు. బోటనీ, కంప్యూటర్ సైన్సు, మల్టీ పర్పస్ ఫిమేల్ హెల్త్ వర్కర్ పోస్టులకు ఈనెల 28లోగా దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలన్నారు. అభ్యర్థులు బీటెక్, పీజీల్లో కనీసం 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు.

ఎనిమిదో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె

మచిలీపట్నం-టౌన్: వేతన సవరణ చేయాలంటూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మంగళవారం ఉద్యోగులు వీధుల్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సమ్మె కారణంగా బందరు డివిజన్‌లో దాదాపు 150 వరకు గ్రామీణ తపాలా కార్యాలయాలు మూతపడ్డాయి. అయినప్పటికీ సంబంధిత శాఖలో స్పందన లేక పోవడంతో ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు నిర్ణయించినట్టు గ్రామీణ డాక్ ఉద్యోగుల సంఘం నాయకులు సురేష్ తెలిపారు.

రైతు సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

మచిలీపట్నం-రూరల్: మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో రైతు సమస్యలు పరిష్కరిస్తున్నట్టు తహసీల్దారు నారదముని అన్నారు. మండల పరిధిలోని మంగినపూడిలో మంగళవారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో నారదముని మాట్లాడారు. పొలం విస్తీర్ణం, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర సమస్యలను రెవెన్యూ యంత్రాంగం ఒక చోట ఉండి పరిష్కరించటానికి ఈ సభలు ఉపయోగపడుతున్నాయన్నారు. రైతులు ఇచ్చిన 14 అర్జీలను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. కొందరు రైతులు తమ పొలాలకు సంబంధించి అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మెండ భానుమూర్తి, ఆర్ఐ బొర్రా అనురాధ, వీఆర్వో చూడామణి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.


మీ ఇంటికి- మీ భూమిలో పాల్గొన్న ఆర్ఐ అనురాధ తదితరులు


ఎస్ఎస్ఏ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

సమస్య పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

మచిలీపట్నం-టౌన్: వేతన బకాయిలు చెల్లించాలంటూ సర్వశిక్షా అభియాన్ కార్యాలయం వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు నిర్వహిస్తున్న ధర్నా రెండో రోజుకు చేరుకుంది. శిబిరాన్ని ప్రారంభించిన సంఘ నాయకుడు సిహెచ్.ఎన్.దేవేంద్రరావు మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు వేతన బకాయిలు చెల్లించారని, అయితే మన జిల్లాలో ఎస్ఎస్ఏ పీవో అందుకు భిన్నంగా ఉన్నారన్నారు. పీవో కొందరు ఉద్యోగులు అందించే తప్పుడు సమాచారానికి విలువ ఎక్కువ ఇస్తున్నారన్నారు. పీవో సమస్యను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. బుధవారం నుంచి రిలే దీక్షలు ప్రారంభిస్తామన్నారు. దీక్ష శిబిరం ప్రారంభించేందుకు బుధవారం ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు హాజరవుతారన్నారు.

ఎస్వీహెచ్‌లో రూ.75 లక్షలతో సౌరశక్తి యూనిట్

ముందుకొచ్చిన పూర్వ విద్యార్థి ● హిందూ కళాశాలల కార్యదర్శి శాస్త్రి వెల్లడి

మచిలీపట్నం-టౌన్: ఎస్వీహెచ్ ఇంజనీరింగ్ కళాశాలకు రూ.75 లక్షలతో పూర్వ విద్యార్థి, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా.సూర్యప్రకాష్ సౌరశక్తి యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని హిందూ కళాశాల అనుబంధ సంస్థల కార్యదర్శి డా.డి.జి.శాస్త్రి అన్నారు. స్థానిక పద్మావతీ మహిళా జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకల్లో శాస్త్రి మాట్లాడుతూ, కళాశాల విద్యార్థినులు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా ప్రతిభను ప్రదర్శించడం ముదావహమన్నారు. పాలక మండలి అధ్యక్షుడు డా.బి.ధన్వంతరీ ఆచార్య మాట్లాడుతూ, బాలికలు విద్యావంతులైతేనే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు మాట్లాడుతూ, మహిళా సాధికారిత సాధించేందుకు విద్య ఎంతో అవసరమన్నారు. ప్రిన్సిపాల్ అరుణప్రభ, కమిటీ సభ్యుడు ప్రసాద్ తదితరులు మాట్లాడారు.



ఎస్‌పీఎంహెచ్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే సభలో మాట్లాడుతున్న డి.జె.శాస్త్రి

మట్టి గణపతులను పూజించండి

జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

మచిలీపట్నం-టౌన్: పర్యావరణ పరిరక్షణకు మృత్తికా గణపతి ప్రతిమలను అర్చించాలని జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ పిలుపునిచ్చారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని సాయి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులకు చైర్‌పర్సన్ మట్టి గణపతి ప్రతిమలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వినాయకుని అర్చించిన వారికి చదువులు బాగా అబ్బుతాయన్నారు. వినాయకుని నుంచి మాతృభక్తిని అలవాటు చేసుకోవాలన్నారు. టీడీపీ నాయకుడు కొనకళ్ల జగన్నాధరావు మాట్లాడుతూ, వినాయకుని నుంచి ప్రకృతిని ప్రేమించే లక్షణాన్ని నేర్చుకోవాలన్నారు. అన్ని శుభకార్యాలు నెరవేరాలంటే ముందుగా వినాయకుని పూజించాలన్నారు. పాత్రికేయులు సామాజిక బాధ్యతగా మట్టి వినాయక ప్రతిమలను అందజేయడం ముదావహమన్నారు. ఎన్.బాబు, జయకర్, అశోక్, జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్, కౌన్సిలర్ బత్తిన దాసు, ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు మాట్లాడారు.


విద్యార్థులకు మట్టి గణపతి ప్రతిమలను అందజేస్తున్న చైర్‌పర్సన్ అనూరాధ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించు తాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిప రంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొం టారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వృత్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	95, 103, 114
చికెన్ విత్ స్కిన్	184
చికెన్ స్కిన్‌లెస్	194

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	88
రిటైల్ ధర	103
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	170

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,99,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,750
వెండి (కిలో)	రూ40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

భూముల రికార్డులు సరి చేయాలి

నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల: రైతుల భూములు, దేవాదాయశాఖకు చెందిన భూములుగా తప్పుగా నమోదైనందున సరి చేయాల్సిందిగా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, దేవాదాయ శాఖ కమిషనర్ కె. అనూరాధకు విజ్ఞప్తి చేశారు. చందర్లపాడు మండలం బొబ్బిళ్లపాడుకు చెందిన 23 మంది రైతులకు చెందిన 57 ఎకరాల భూములు తప్పుగా దేవాదాయశాఖకు చెందినవిగా రికార్డుల్లో నమోదయ్యాయి. ఈ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్లు జరపవద్దని దేవాదాయశాఖ, సబ్ రిజిస్ట్రార్లకు నివేదించింది. దీంతో తమ భూములపై బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవటానికి, అమ్ముకోవ టానికి రైతులకు వీలుపడటం లేదు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే సౌమ్య మంగళవారం గొల్లపూడి వెళ్లి దేవాదాయ శాఖ కమిషనర్ అనూరాధను కలిసి పరిస్థితి వివరించారు. రైతుల భూమి సర్వే నెంబర్లు సరిచేసి ఉత్తర్వులు ఇవ్వాల్సిందిగా కోరారు. వీరులపాడు మండలం గూడెం మాధవరంలోని రామాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకోవాల్సిందిగా కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ తక్షణమే విచారించి, నివేదిక అందజేయాల్సిందిగా అసిస్టెంట్ కమిషనర్ వి.సత్య నారాయణను ఆదేశించారు. దీంతో ఆమె అసిస్టెంట్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, గుడిమెట్ల సర్పంచ్ పి. వెంకయ్య, రైతులు ఉన్నారు.



దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

కేంద్ర సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి

పెడన : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న సంక్షేమ పథకాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి పిలుపు నిచ్చారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ, కేంద్ర పథకాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక భద్రత చేకూరిందన్నారు. ఈనెల 28 నుంచి మూడురోజుల పాటు విజయవాడలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయాలని ఆయన సూచిం చారు. కాగా వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడం పట్ల సమావేశం హర్షం వ్యక్తం చేసింది. బీజేపీ ప్రముఖుడు వాకా వాసుదేవరావును పెడన నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తున్నట్లు ఈ సమావేశంలో కుమారస్వామి ప్రకటించారు. ఈ మేరకు నియామకపత్రాన్ని వాసుదేవరావుకు అందజేశారు. అనంతరం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా నియమితు రాలైన భోగాది రమాదేవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కరెడ్ల సుశీల, ఈడే రవి బాబు, పిచ్చుక శంకర్, కట్టా జ్యోతీశ్వరరావు, తోట వెంక టనారాయణ, రాజా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కూమారస్వామి

గ్రామ సమస్యలు తెలుసుకునేందుకే

పల్లెనిద్ర..

గూడూరు: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే పల్లెనిద్ర కార్యక్రమ లక్ష్యమని గృహనిర్మాణశాఖ జిల్లా అధికారి శరత్‌బాబు పేర్కొన్నారు. మండల కేంద్రమైన గూడూరులో సోమవారం రాత్రి మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గూడూరు హైస్కూల్లో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి 9 గంటలకు గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ చైర్మన్ పోతన స్వామి, గ్రామస్థులు గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. నివేశనాస్థలాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో కక్షిదారులు అవస్థలు పడుతున్నారని, రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గూడూరులో 24 గంటలూ విద్యుత్ సరఫరా అమలు కావడం లేదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మ, ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, సర్పంచ్ పెదపూడి ఈశ్వరరావు, ఏతాలు సత్యనారాయణ, ధర్మయ్య, శ్రీనివాసరావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వరరావు, వెలుగు ఏపీఎం బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్వతారోహకుడు ఉపేంద్రకు అభినందన

మచిలీపట్నం-టౌన్ : దక్షిణాఫ్రికాలోని కిలిమంజారాను అధిరోహించిన పర్వతారోహకుడు ఉపేంద్రను మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం ఇసుక రాళ్ళపల్లి గ్రామానికి చెందిన ఉపేంద్రను మంగళవారం మంత్రి రవీంద్ర తన ఇంటి వద్ద శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

కారుణ్య నియామక పత్రాల అందజేత

మచిలీపట్నం- టౌన్ : సర్వీసులో ఉండగా మృతి చెందిన ఉద్యోగుల పిల్లలు, కుటుంబ సభ్యులకు మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. జడ్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం లో 15 మందికి జడ్పీ చైర్‌పర్సన్ నియామక పత్రాలు అందజేశారు. జూనియర్ అసిస్టెంట్లుగా వీరిని నియమించారు. ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ, సక్రమంగా విధులు నిర్వర్తించి జిల్లా పరిషత్‌కు మంచి పేరు తీసుకు రావాల న్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణప్రసాద్, పద్మజ్యోతి, డిప్యూటీ సీఈవో కృష్ణ మోహన్,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న అనూరాధ

అవగాహనలేమి

● కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తుల వెల్లువ

జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో అర్హులైన కుటుంబానికి రూ. 20 వేలు ఇస్తోందని కొందరు నాయకుల ప్రచారంతో తాము అర్హులమా? కాదా? అనే అంశంతో సంబంధంలేకుండా వందల రూపాయలను వ్యయం చేస్తూ పలువురు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇలా వెల్లువలా వచ్చిన దరఖాస్తుల వల్ల ఇబ్బందులు పడుతున్నామని రెవెన్యూ సిబ్బంది ఆవేదన వ్యక్తంచేస్తున్నారు..

(పామర్రు)

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కేంద్ర ప్రభుత్వం 1995-96లో ప్రవేశపెట్టింది. 18నుంచి 64 సంవత్సరాల వయస్సులోఉన్న కుటుంబ ప్రధాన పోషణకర్త మరణిస్తే, దారిద్ర్యరేఖకు దిగువను ఉన్న కుటుం బాలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఆ తరువాత దీనిలో అనేక మార్పులు చేశారు. 2012 అక్టోబరు నుంచి 18 - 60 సంవత్సరాల లోపు వయస్సున్న కుటుంబ పోషణకర్త మరణిస్తే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం ఒకే దఫా అందజేస్తోంది. దీనికి సంబంధించిన జీవో 424 ను ఏపీ పంచాయితీ రాజ్ శాఖ 2013లో విడుదల చేసింది. ఆమ్‌ఆద్మీ బీమా యోజన, జనశ్రీ బీమా యోజనలో లబ్ధిపొందితే ఈ పథకానికి అనర్హులు.



దరఖాస్తులను రిజిస్టర్లలో నమోదు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

నిబంధనలకు లోబడి ఎంపిక

- కుటుంబానికి తెలుపు రేషన్ కార్డుండాలి.
- కుటుంబాన్ని పోషించే వ్యక్తి మృతితో భార్య, పిల్లలు అతనిపై ఆధారపడినవారై ఉండాలి.
- అనాథలుగా మారిన వారికి,పిల్లలున్నవారికి, ఒకరు అంతకంటే ఎక్కువ మంది పిల్లలు దివ్యాం గులుఉన్నా, ఒక్క బాలికున్నా, ఒకరు కంటే ఎక్కువ మంది పిల్లలు బాలికలే ఉన్నా ప్రాధాన్యం ఇస్తారు.
- కుటుంబంలో వయోజన పురుష సభ్యుడుంటే అనర్హులు.

అర్హతలు తెలుసుకోకుండా అనవసర ఖర్చు

పామర్రు మండలంలో ఈ పథకానికి దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. మహిళల వయస్సు 60 ఏళ్ల దాటినా దరఖాస్తు చేస్తున్నారు. దరఖాస్తుదారులు నోటరీ చేయించేందుకు ఇతర ఖర్చుల కోసమంటూ కొందరు ప్రత్యేకంగా రూ. 250 వరకు తీసుకుని అనర్హులచేత కూడా దరఖాస్తులు చేయిస్తున్నారు. వీటిని ఆన్‌లైన్ చేసేందుకు రూ. 40 వరకు ఖర్చు అవుతోంది. అధిక శాతం మంది దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే సరైన అర్హతలు లేకపోవడంతో తిరస్కరిస్తున్నారని మీ సేవ కేంద్రం నిర్వాహకులొకరు తెలిపారు. కొందరు ప్రత్యేకంగా ఒక కార్యాలయంలా ఏర్పాటుచేసి దరఖాస్తులను నింపుతూ, డబ్బులు వసూలు చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్నవారు తమకు నగదు ఎప్పుడు వస్తుందంటూ కార్యాలయాల వద్దకు విచారణకు వస్తుండడంతో అసలు విషయం బయటపడుతోంది.

అర్హతలు తెలుసుకోవాలి

ఎం. పద్మకుమారి, తహసీల్దార్

ఈ పథకం పూర్తి అర్హతలు తెలుసుకోకుండా దరఖాస్తులు చేసుకోవడంతో డబ్బులు, సమయం వృథా. పథకానికి సంబంధించి పూర్తి అర్హతలను తెలియజేస్తూ రెవెన్యూ కార్యాలయంలో త్వరలో బోర్డు ఏర్పాటు చేస్తాం. ఈ పథకానికి కుటుంబ సభ్యుల ధ్రువీరణ పత్రం కావాలంటూ వస్తున్నారు. అది అక్కర్లేదు. పథకం పొందేందుకు అర్హులై ఉంటే చాలు.

రెవెన్యూ సిబ్బందిపై పనిభారం

'మీ ఇంటికి మీ భూమి' నిర్వహణలో ఉన్న రెవెన్యూ సిబ్బందికి ఈ దరఖాస్తుల విచారణ పనిభారంగా మారింది. అర్హులను విచారించడానికి తమకు ఇబ్బంది లేదని, కనీస అర్హతలు లేకుండా దరఖాస్తులు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో తిరిగి విచారించడం భారంగా మారిందని వారు అంటున్నారు. దరఖాస్తులను రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత వీఆర్వోలకు పంపడంతో సమయం వృథా అవుతోంది.

క్రీడా స్ఫూర్తిపై అవగాహన

● విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు

జాతీయస్థాయి క్రీడాకారుడు శివరామకృష్ణయ్య కృషి

భట్లపెనుమర్రు (కూచిపూడి): జాతీయస్థాయి క్రీడాకారుడిగా ప్రతిభ కనబర్చి 500లకుపైగా పతకాలు సాధించి విశ్రాంతి తీసుకోవాల్సిన 85 సంవత్సరాల వయస్సులో కూడా క్రీడలు, వ్యాయామంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. గింజుపల్లి శివరామకృష్ణయ్య మంగళవారం భట్లపెనుమర్రు జడ్పీ పాఠశాల విద్యార్థులకు క్రీడలు, వ్యాయామం, నైతిక విలువలు, విద్య వంటి అనేక విషయాలపై అవగాహన కల్పించారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన శివరామకృష్ణయ్య జాతీయవాలీబాల్ క్రీడాకారుడిగానే కాకుండా అథ్లెటిక్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, కబడ్డీ వంటి క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో స్వర్ణ రజత, కాంస్య పతకాలను 500లకుపైగా సాధించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, వ్యాయామంపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఆయన సతీమణి సుజాతతో కలసిపర్యటిస్తున్నారు. భట్లపెనుమర్రులో చలసాని బాబూరాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు, పీఈటీ రాము, చలసాని సుబ్బారావు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న శివరామకృష్ణయ్య

చివరి భూములకు నీరందిస్తా : డీఈ

కోడూరు : ఎగువన వరదలు రావటంతో ఈస్ట్, సౌత్ చానల్స్ ప్రధాన పంటకాల్వల ద్వారా వంతులవారీగా అందించే సాగునీటిని ఎత్తివేసి పూర్తిస్థాయిలో ప్రతీ ఎకరానికి సాగునీరు అందిస్తామని ఇరిగేషన్ డీఈ వేణుగోపాలరావు తెలిపారు. మండలంలోని హంసల దీవి, రామకృష్ణాపురం వెళ్లే ప్రధాన కాల్వల నీటి ఉధృతిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఎగువన జయపురం గ్రామ సమీపంలో జోడు తూములు, ఆరో నెంబర్ ప్రధాన కాల్వల్లో నీరు వృథాగా పోతుందని, వాటిని నియంత్రించాలని కోరారు. ఇన్‌చార్జి ఇరిగేషన్ ఏఈ జనార్ధనరావు, తహసీల్దార్ కె.ఎ.నారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

దీనావస్థలో ఉన్నా..

● ఓ సారి నావంక చూడండి ● ఎస్పీ త్రిపాఠికి మంగినపూడి బీచ్ అవుట్ పోలీస్‌స్టేషన్ రోదన



ముళ్లకంచె, చెత్తా చెదారంతో పోలీస్ అవుట్ పోస్టు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

నేను (మంగినపూడి బీచ్ అవుట్ పోలీస్ స్టేషన్) ఆస్థాయిలో ఎదగలేక, విధులు నిర్వహించలేక పోతున్నా. ప్రాచుర్యం పొందుతున్న బీచ్‌కు పర్యాటకుల తాకిడి పెరుగుతోంది. దీంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నింటిని చూస్తూ మౌనంగా భరించడం తప్ప నేనేమి చేయలేక పోతున్నా. ఎదుర్కొనే సామర్థ్యం నాకు లేక పోవడమే అందుకు ప్రధాన కారణం. బీచ్‌లో అనుమానాస్పద మరణాలతోపాటు ఆత్మహత్యలు జరుగు తున్నాయనే నన్ను ఏర్పాటు చేశారు. కాని నన్నే మాత్రం పటిష్టం చేయక పోవడంతో విధులు సక్రమంగా నిర్వహించలేక పోతున్నా. ఏళ్ళ తరబడి దీనావస్థలో మగ్గుతున్నా. మీరొచ్చాక జిల్లాలో మార్పులు వచ్చాయని మన శాఖలో ప్రక్షాళన జరుగుతుందని జనం చెప్పుకుంటున్నారు. ఆ నోటా. ఈ నోట ఆ మాటలు నా చెవిని పడ్డాయి. అందుకే ఓసారి నా వంక చూడాలని కోరుతున్నా. ఎప్పుడో 2011లో అప్పటి ఎస్పీ సి.వి. ఆనంద్ ఉండగా నా నిర్మాణం జరిగింది. ప్రజల విరాళాలతో రూపు దిద్దుకున్న నేను ఆ ప్రజలకు చేతనైన సాయం చేయాలనే ఉద్దేశంతో ఉన్నా. సంకల్పం మెండుగా ఉన్నా వసతుల లేమితో ఏ పని చేయలేక పోతున్నా. నా వద్ద పేరుకు నలుగురు కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నారు. రూరల్ ప్రాంతంలో పోలీస్‌స్టేషన్‌కు ఒక కానిస్టేబుల్ చొప్పున నా వద్ద డిప్యుటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారు. నా అవతారం బాగాలేక పోవడంతో వాళ్లు నావద్ద ఉండలేక పోతున్నారు. పగిలిపోయిన తలుపులు, విరిగిన కిటికీలు, కరెంటు సౌకర్యం లేదు. మంచినీటి వసతి కరువు. మరుగుదొడ్లు పని చేయవు. చుట్టూ ముళ్లకంప, చెత్తా చెదారం అంతా నా వద్దే మకాం. ఇలాంటి వాతావరణంలో నేను మనుగడ సాగిస్తున్నా. అసాంఘిక కార్యకలాపాలకు నేనే విడిది. భయం భక్తి లేకుండా కొందరు మందుబాబులు వచ్చి మద్యం తాగుతున్నారు. బీచ్ ప్రాంతాన్ని కాపలా కాయాల్సిన నేనే కదల్లేని స్థితిలో ఉండడంతో ఎన్నో అరాచకాలు జరుగుతున్నాయి. చూస్తూ ఉండడం తప్ప నేనేమి చేయలేక పోతున్నా. అంతే కాకుండా బీచ్‌లో స్నానానికి వచ్చి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ మూడు నెలల కాలంలో దాదాపు వంద ప్రమాదాలు జరగ్గా 12 మంది వరకు చనిపోయారు. ఇలాంటి పరిస్థితిలో బీచ్‌కు నా అవసరం ఎంతో ఉందనుకుంటున్నాను. అందుకే నన్ను బలోపేతం చేస్తారని



విరిగిపోయిన ఒక గది తలుపు, కిటికీ తలుపులు

ఆశిస్తున్నా.

ఈ వారంలో వినాయక చవితి ఉంది. నిమజ్జనాలు అధికంగా జరుగుతాయి. అలాంటప్పుడు నేనేమి చేయలేని స్థితి. ఒక పక్కనపడి కాలం వెళ్ళదీయాల్సి వస్తోంది. వచ్చిపోయే వారు నన్ను చూసి నవ్వుకుంటున్నారు. పోలీసు అవుట్ పోస్ట్ అవుటయిపోయిందని హేళనగా చూస్తున్నారు. అవమానాలు భరించలేక పోతున్నా... అందుకే మరోసారి నావంక చూడాలని నాకు విముక్తి కల్పించాలని కోరుకుంటున్నా...

జాతీయస్థాయి టెన్నికాయిట్‌కు గంగాధరపురం విద్యార్థులు


ఎంపికయిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీలు

గుడివాడ రూరల్ : మండలంలోని గంగాధరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టెన్నికాయిట్‌లో 3, 7 స్థానాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. 9వ తరగతి చదువుతున్న రవికుమార్ 3వ స్థానం, 8వ తరగతి చదువుతున్న సునంద 7వ స్థానం సాధించారు. ఈనెల 19, 20 తేదీల్లో అనంతపురం జిల్లా కదిరిలో ఆడి జాతీయస్థాయికి అర్హత సాధించారు.

ఈ విద్యార్థులు సెప్టెం బర్ 3వ తేదీన కేరళలోని తిరుచ్చిలో జరిగే జాతీయస్థాయి టెన్నికాయిట్‌లో పాల్గొం టారు. హెచ్‌ఎం వి.సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ముత్యాల వెంకటేశ్వరరావు, కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులను, తల్లి దండ్రులను అభినందించారు. ఎంపీపీ బోయిన కనకదుర్గ, తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, సర్పంచ్ అవ్వారు రేణుకాదేవి, కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్, ఎంపీటీసీ సభ్యురాలు చుక్కా నాగలక్ష్మి, గంగాధరపురం, బిళ్ళపాడు గ్రామస్థులు విద్యార్థులను అభినందించారు.


పవర్‌లిఫ్టర్ దుర్గా సత్యనారాయణను అభినందిస్తున్న స్టేడియం కమిటీ సభ్యులు

సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్‌లో

ఎన్టీఆర్ స్టేడియం లిఫ్టర్ ప్రతిభ

గుడివాడ (రాజేంద్రనగర్) : కేరళలోని అలెప్పి టౌన్‌హాల్‌లో ఈ నెల 14 నుంచి 20 వరకు జరిగిన దక్షిణ భారత పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో గుడివాడ ఎన్టీఆర్ లిఫ్టర్ గోగాడి దుర్గాసత్యనారాయణ విశేష ప్రతిభ చూపాడని స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నమనేని సాంబశివరావు అన్నారు. స్టేడియంలో దుర్గాసత్యనారాయణను, కోచ్ వెంకటేశ్వరరావును మంగళవారం స్టేడియం కమిటీ అభినందించింది. ఈ సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోగాడి దుర్గా సత్యనారాయణ 59 కేజీల శరీర బరువు విభాగంలో స్క్వాట్ అంశంలో 152 కేజీలు, బెంచ్‌ప్రెస్ విభాగంలో 77 కేజీలు, డెడ్‌లిఫ్ట్ విభగంలో 180 కేజీలు మొత్తం కలిపి 409 కేజీలు బరువునెత్తి 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారన్నారు. అలాగే గత ఏడాది డిసెంబరులో జంషడ్‌పూర్ నగరంలో సుబ్రత క్లాసికోల్డ్ ఓపెన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా విజేతను స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి నర్రా రత్నశేఖరరావు, కమిటీ సభ్యులు అభినందించారు.

జై జై గణేశా...

'బొమ్మల' శ్రీను



ప్రత్యేక హోదా కావాలంటున్న వినాయకుడు


అరచేతిలో ...


సబ్బుపై ...







బంటుమిల్లికి చెందిన ప్రముఖ చిత్రకారుడు బొమ్మల శ్రీను వినాయక చవితి సందర్భంగా విభిన్న ఆకృతుల్లో చిత్రీకరించిన గణేషుని చిత్రాలు.

- బంటుమిల్లి


ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రస్థాయి పుట్‌బాల్ పోటీల్లో తృతీయస్థానం సాధించిన ఎస్‌డీఏ హైస్కూల్ విద్యార్థులు

రాష్ట్రస్థాయి పుట్‌బాల్ టోర్నమెంట్‌లో ...

● ఎస్‌డీఏ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తృతీయస్థానం

నూజివీడు: నూజివీడు ఎస్‌డీఏ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో జరిగిన పుట్‌బాల్ టోర్నమెంట్‌లో తృతీయస్థానం సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు ఎరకయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో అత్యంత ప్రతిభ చూపి మూడోస్థానంలో నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ సునీల్‌కుమార్, జయప్రకాష్, అధ్యాపక బృందం అభినందించారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

మచిలీపట్నం-టౌన్ : పద్మావతి జూనియర్ మహిళా కళాశాల ఫ్రెషర్స్ డే సందర్భంగా మంగళ వారం విద్యార్థినులు ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వాగత గీతంతో ప్రారంభమైన నృత్య ప్రదర్శనలు ఆద్యంతం అందరినీ అలరించాయి. సెకండ్ ఇయర్ సీఈసీ విద్యార్థినులు దంచవే మేనత్త కూతురా అంటూ సినీపాటకు నృత్య ప్రదర్శన నిర్వహించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ విద్యార్థినులు యు ఆర్ మై డార్లింగ్ అనే పాటకు నృత్యప్రదర్శన ఇచ్చారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విద్యార్థులు సంప్రదాయ సిద్ధంగా కోలాట ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన హాస్యనాటికలు అందరినీ కడుపుబ్బ నవ్వించాయి. ఉత్తమ ప్రదర్శనలకు ప్రిన్సిపాల్ అరుణప్రభ బహుమతులు అందజేశారు.


ప్రణామం.. ప్రణామం..
అంటూ జూనియర్ ఇంటర్ విద్యార్థినులు


యూ ఆర్ మై డార్లింగ్ సినీ గీతానికి
సీనియర్ ఇంటర్ విద్యార్థినుల నృత్యం


డోల్ బాజే ...

త్రిశూలం కాదు ...

పచ్చి మిరపకాయే !



ఈ ఫొటోలో కన్పిస్తుంది త్రిశూల మనుకుంటే మీరు తప్పులో కాలేసినట్టే. కృత్తివెన్నులోని ఓవ్యాపారి వద్దకు వచ్చిన మిరపకాయల్లో ఈమిరపకాయ దర్శనమిచ్చింది. ఒకే కాడ (ముచ్చిక)కు మూడు మిరపకాయలు ఉండటంతో ఈవింతాకారం నెలకొంది. దీన్ని పలువురు ఆశ్చర్యంగా తిలకించారు.

- కృత్తివెన్ను

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్

రోడ్డు మార్జిన్లలో ఆక్రమణల తొలగింపుపై కదలిక


జిల్లా కోర్టు సెంటర్‌లో రోడ్డు పక్క ఆక్రమణలు తొలగించిన మునిసిపల్ సిబ్బంది

మచిలీపట్నం-టౌన్: బందరు పురపాలక సంఘ టౌన్‌ప్లానింగ్ శాఖలో ఎట్టకేలకు కదలిక వచ్చింది. రోడ్ల మార్జిన్‌లు ఆక్రమణలకు గురవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. పట్టణంలో రోడ్డు మార్జిన్‌లను వ్యాపారులు యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. రోడ్లపై వాహనాల రద్దీ పెరుగుతోంది. దీంతో పాదచారులు నడవడం కష్టంగా ఉంటోంది. రోడ్ల మార్జిన్‌లపై పాదచారులు నడిచేందుకు అవకాశం కల్పిస్తే ప్రమాదాలను కొంత వరకు నివారించవచ్చు. ఆ దిశగా టౌన్ ప్లానింగ్ శాఖ దృష్టి సారించింది. ముందుగా జిల్లా కోర్టు సెంటర్‌లో రోడ్డు మార్జిన్ లోని కూరగాయల షాపులను తొలగించారు. గతంలో మునిసిపల్ ఆఫీసు ఎదురుగా కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న మార్జిన్‌లను టౌన్‌ప్లానింగ్ శాఖ తొలగించినా మళ్లీ ఆక్రమణలు మొదటికొచ్చాయి. ఈ ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఉంది. పోర్టు రోడ్డులో మార్జిన్‌లో ఆక్రమణలు తొలగిస్తే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఏర్పడుతుంది. టౌన్‌ప్లానింగ్, ట్రాఫిక్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ఆక్రమణలపై దృష్టి సారించేందుకు ఇటీవల ఒక సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఆక్రమణలను తొలగించేందుకు నిర్ణయించారు.


హిందూ కళాశాల వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న లెక్చరర్లు

వేతన సవరణ చేయాలని లెక్చరర్ల ప్రదర్శన

మచిలీపట్నం-టౌన్: ఏడో కేంద్ర వేతన సవరణ సంఘ సిఫార్సులను తక్షణం అమలు చేయాలంటూ ఆక్టా పిలుపు మేరకు స్థానిక హిందూ కళాశాల వద్ద లెక్చరర్లు నల్లబాడ్జీలు ధరించి మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్.బదరీనారాయణ మాట్లాడుతూ, 2017 జనవరి ఒకటి నుంచి వేతన సవరణ సిఫార్సులు అమలులోకి రావాల్సి ఉందన్నారు. సిఫార్సుల మేరకు వేతన సవరణ చేయడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. ప్రిన్సిపాల్ వెలగపూడి ఉషారాణి మాట్లాడుతూ, వేతన సంఘ సిఫార్సులు అమలు చేయడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోందన్నారు. లెక్చరర్లు పంకజ్‌కుమార్, శ్రీనివాసబాబు, దాస్, రాహుల్, శ్రీనివాసరావు, మణిబాబు, మంజులత, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మచిలీపట్నం-టౌన్: బందరు లేడీయాంప్థిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తున్నట్టు ప్రిన్సిపాల్ టి.దామోదర్ తెలిపారు. గంటకు రూ.150 చొప్పున నెలకు 10 వేల రూపాయలు గౌరవ వేతనం చెల్లిస్తారన్నారు. బోటనీ, కంప్యూటర్ సైన్సు, మల్టీ పర్పస్ ఫిమేల్ హెల్త్ వర్కర్ పోస్టులకు ఈనెల 28లోగా దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలన్నారు. అభ్యర్థులు బీటెక్, పీజీల్లో కనీసం 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు.

ఎనిమిదో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె

మచిలీపట్నం-టౌన్: వేతన సవరణ చేయాలంటూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మంగళవారం ఉద్యోగులు వీధుల్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సమ్మె కారణంగా బందరు డివిజన్‌లో దాదాపు 150 వరకు గ్రామీణ తపాలా కార్యాలయాలు మూతపడ్డాయి. అయినప్పటికీ సంబంధిత శాఖలో స్పందన లేక పోవడంతో ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు నిర్ణయించినట్టు గ్రామీణ డాక్ ఉద్యోగుల సంఘం నాయకులు సురేష్ తెలిపారు.

రైతు సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

మచిలీపట్నం-రూరల్: మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో రైతు సమస్యలు పరిష్కరిస్తున్నట్టు తహసీల్దారు నారదముని అన్నారు. మండల పరిధిలోని మంగినపూడిలో మంగళవారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో నారదముని మాట్లాడారు. పొలం విస్తీర్ణం, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర సమస్యలను రెవెన్యూ యంత్రాంగం ఒక చోట ఉండి పరిష్కరించటానికి ఈ సభలు ఉపయోగపడుతున్నాయన్నారు. రైతులు ఇచ్చిన 14 అర్జీలను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. కొందరు రైతులు తమ పొలాలకు సంబంధించి అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మెండ భానుమూర్తి, ఆర్ఐ బొర్రా అనురాధ, వీఆర్వో చూడామణి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.


మీ ఇంటికి- మీ భూమిలో పాల్గొన్న ఆర్ఐ అనురాధ తదితరులు


ఎస్ఎస్‌ఏ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

సమస్య పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

మచిలీపట్నం-టౌన్: వేతన బకాయిలు చెల్లించాలంటూ సర్వ శిక్షా అభియాన్ కార్యాలయం వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు నిర్వహిస్తున్న ధర్నా రెండో రోజుకు చేరుకుంది. శిబిరాన్ని ప్రారంభించిన సంఘ నాయకుడు సిహెచ్.ఎన్.దేవేంద్రరావు మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు వేతన బకాయిలు చెల్లించారని, అయితే మన జిల్లాలో ఎస్ఎస్‌ఏ పీవో అందుకు భిన్నంగా ఉన్నారన్నారు. పీవో కొందరు ఉద్యోగులు అందించే తప్పుడు సమాచారానికి విలువ ఎక్కువ ఇస్తున్నారన్నారు. పీవో సమస్యను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. బుధవారం నుంచి రిలే దీక్షలు ప్రారంభిస్తామన్నారు. దీక్ష శిబిరం ప్రారంభించేందుకు బుధవారం ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు హాజరవుతారన్నారు.

ఎస్వీహెచ్‌లో రూ.75 లక్షలతో సౌరశక్తి యూనిట్

ముందుకొచ్చిన పూర్వ విద్యార్థి ● హిందూ కళాశాలల కార్యదర్శి శాస్త్రి వెల్లడి

మచిలీపట్నం-టౌన్: ఎస్వీహెచ్ ఇంజనీరింగ్ కళాశాలకు రూ.75 లక్షలతో పూర్వ విద్యార్థి, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా.సూర్యప్రకాష్ సౌరశక్తి యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని హిందూ కళాశాల అనుబంధ సంస్థల కార్యదర్శి డా.డి.జి.శాస్త్రి అన్నారు. స్థానిక పద్మావతీ మహిళా జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకల్లో శాస్త్రి మాట్లాడుతూ, కళాశాల విద్యార్థినులు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా ప్రతిభను ప్రదర్శించడం ముదావహమన్నారు. పాలక మండలి అధ్యక్షుడు డా.బి.ధన్వంతరీ ఆచార్య మాట్లాడుతూ, బాలికలు విద్యావంతులైతేనే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ సూర్యప్రకాశరావు మాట్లాడుతూ, మహిళా సాధికారిత సాధించేందుకు విద్య ఎంతో అవసరమన్నారు. ప్రిన్సిపాల్ అరుణప్రభ, కమిటీ సభ్యుడు ప్రసాద్ తదితరులు మాట్లాడారు.



ఎస్‌పీఎంహెచ్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే సభలో మాట్లాడుతున్న డి.జె.శాస్త్రి

మట్టి గణపతులను పూజించండి

జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

మచిలీపట్నం-టౌన్: పర్యావరణ పరిరక్షణకు మృత్తికా గణపతి ప్రతిమలను అర్చించాలని జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ పిలుపునిచ్చారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని సాయి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులకు చైర్‌పర్సన్ మట్టి గణపతి ప్రతిమలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వినాయకుని అర్చించిన వారికి చదువులు బాగా అబ్బుతాయన్నారు. వినాయకుని నుంచి మాతృభక్తిని అలవాటు చేసుకోవాలన్నారు. టీడీపీ నాయకుడు కొనకళ్ల జగన్నాధరావు మాట్లాడుతూ, వినాయకుని నుంచి ప్రకృతిని ప్రేమించే లక్షణాన్ని నేర్చుకోవాలన్నారు. అన్ని శుభకార్యాలు నెరవేరాలంటే ముందుగా వినాయకుని పూజించాలన్నారు. పాత్రికేయులు సామాజిక బాధ్యతగా మట్టి వినాయక ప్రతిమలను అందజేయడం ముదావహమన్నారు. ఎన్.బాబు, జయకర్, అశోక్, జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్, కౌన్సిలర్ బత్తిన దాసు, ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు మాట్లాడారు.


విద్యార్థులకు మట్టి గణపతి ప్రతిమలను అందజేస్తున్న చైర్‌పర్సన్ అనూరాధ

గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖత

మచిలీపట్నం-టౌన్: గ్రామీణ వైద్యులకు కమ్యూనిటీ పారా మెడికల్ శిక్షణ కొనసాగించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాస్ హామీ ఇచ్చారని తెలుగునాడు కమ్యూనిటీ పారామెడిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హేమ సుందరరావు తెలిపారు.

మచిలీపట్నం బైపాస్ రోడ్డులోని పారామెడిక్స్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన గ్రామీణ వైద్యుల సమావేశంలో హేమ సుందరరావు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో రామారావు, ఆయూబ్, త్రినాధ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తట్టు, పొంగు వ్యాధులను నివారిద్దాం

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ


చిన్నారులకు వ్యాక్సిన్లు వేసే కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ

మచిలీపట్నం-రూరల్: మీజెల్స్, రుబెల్లా టీకాలు వేసి తట్టు, పొంగు వ్యాధులు లేని సమాజాన్ని తయారు చేద్దామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. మండల పరిధి పొట్లపాలెంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల, అంగన్‌వాడీల్లో చిన్నారులకు, విద్యార్థులకు మంగళవారం మీజెల్స్, రుబెల్లా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనూరాధ మాట్లాడుతూ, ఎంఆర్ వ్యాక్సిన్లు అందిస్తే బిడ్డలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ద వచ్చునన్నారు. ప్రభుత్వం ఈ టీకాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా అందిస్తోందన్నారు. పోలియోను నిర్మూలించినట్లే మీజెల్స్, రుబెల్లాను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, ఎంఈవో దుర్గాప్రసాద్, ఇమ్యూనైజేషన్ అధికారి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదరంగంలో బందరు విద్యార్థి ప్రతిభ

మచిలీపట్నం-టౌన్: బెజవాడ చెస్ అకాడమీ, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న సత్యనారాయణపురంలో జరిగిన జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో భాష్యం స్కూల్ విద్యార్థి జంపాన శివరామకృష్ణ అండర్-11 విభాగంలో ప్రథమ బహుమతి సాధించాడు. మంగళవారం అతడిని ప్రిన్సిపాల్ ఎం చంద్రశేఖర్, కె.సత్యప్రియ, నంబూరి శ్రీధర్ అభినందించారు.


విద్యార్థుల సంతకాలు సేకరించిన లంకిశెట్టి బాలాజీ, సికినం కాళిదాసు, తదితరులు

పింగళి వెంకయ్యకు భారత రత్న ఇవ్వాలి

మచిలీపట్నం-రూరల్: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారత రత్న ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక బాలాజీ విద్యాలయంలో జరిగిన సంతకాల సేకరణలో ఆయన మాట్లాడుతూ, నేటితో 20 వేల సంతకాలు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. విజయకృష్ణా జానజాగృతి సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమంతో ప్రధాన మంత్రి కార్యాలయం స్పందించి పింగళి వెంకయ్య పోస్టల్ స్టాంపు విడుదల చేసిందన్నారు. తూర్పు కృష్ణా విద్యాసంస్థల విద్యార్థులు, జిల్లా వాసులందరూ సంతకాల సేకరణలో భాగస్వాములు కావాలన్నారు.

మచిలీపట్నంలో పింగళి వెంకయ్య విగ్రహం ఏర్పాటుతో పాటు భారత రత్నను సాధించాలని జాన జాగృతి సంస్థ అధ్యక్షుడు సికినం కాళిదాసు అన్నారు. ఈ కార్యాక్రమంలో బాలాజీ విద్యాలయ ప్రిన్సిపాల్ కొమరిగిరి చంద్రశేఖర్, సంస్థ ప్రతినిధులు, ఆదినారాయణ, మేముల అమర్, గడ్డంరాజు, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెట్టే భోజనంపై శ్రద్ధ చూపాలి

మచిలీపట్నం-టౌన్: మునిసిపల్ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్ సూచించారు. దేశాయిపేటలోని మునిసిపల్ హైస్కూల్‌ను చైర్మన్ మంగళవారం సందర్శించారు. విద్యార్థుల హాజరు చూశారు. తరగతి గదిలో విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నించి జవాబులు రాబట్టారు. విద్యార్థులకు శుద్ధి చేసిన నీటిని అందిస్తున్నట్టు హెచ్‌ఎం నీరజ తెలిపారు. చైర్మన్ మధ్యాహ్న భోజనం పరిశీలించారు.


దేశాయిపేట మునిసిపల్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

నాట్లు వేస్తే రోడ్లు వేసేస్తారా..?

అవనిగడ్డ: లంకమ్మమాన్యంలో రహదారులపై నాట్లు వేసి నిరసన తెలిపినంత మాత్రాన రోడ్లు వేసేస్తారా అని ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ కె.వెంకటేశ్వరరావు గ్రామస్థులను ప్రశ్నించారు. మంగళవారం లంకమ్మమాన్యం రహదారిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ మాట్లాడుతూ, రోడ్డుపై నాట్లు వేస్తే రహదారుల నిర్మాణం జరగదని, రహదారి నిర్మాణం కోసం ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ రూ.20 లక్షలు, ఉపాధి నిధులు రూ.20 లక్షలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రోడ్లపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేస్తే సహించేదిలేదని, అవసరమైతే లంకమ్మమాన్యం రహదారిని వేరే ప్రాంతానికి తరలించటానికి కూడా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా రహదారులపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేయటం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం వల్లనే రహదారులు మరింత అధ్వాన్నస్థితికి గురైన విషయాన్ని అర్థం చేసుకోవాలని హితవు పలికారు. ఎంపీటీసీలు గాజుల మురళీకృష్ణ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, చిలకా శ్రీనుబాబు, బెల్లంకొండ రాణిదుర్గా, బచ్చు రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మె

మచిలీపట్నం-టౌన్: ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న బ్యాంకులను ప్రైవేటీకరణ చేయవద్దంటూ పట్టణంలో మంగళవారం వివిధ బ్యాంకు ఉద్యోగులు నిర్వహించిన సమ్మె ప్రశాంతంగా జరిగింది. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మెలో స్టేట్ బ్యాంక్, ఆంధ్రబ్యాంకు, ఇతర బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. స్థానిక స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి, ఆంధ్రాబ్యాంక్ మెయిన్ బ్రాంచి వద్ద ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ నాగేశ్వరరావు, జి.కిషోర్, ప్రభాకరరావు, పాండురంగారావు తదితరులు ప్రసంగించారు.

అవనిగడ్డలో..

అవనిగడ్డ: ఉద్యోగుల సమ్మెతో దివిసీమలోని అన్ని వాణిజ్య బ్యాంకులు మూతపడ్డాయి. అవనిగడ్డ ఎస్‌బీఐ ఎదుట ఉద్యోగులు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశక నియమాలను నిజాయితీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలి, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న దార్శనికుడు, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

			22) డి	31) బి	40) డి
1) ఎ	8) బి	15) సి	23) సి	32) బి	41) ఎ
2) బి	9) డి	16) ఎ	24) సి	33) డి	42) ఎ
3) సి	10) డి	17) సి	25) ఎ	34) ఎ	43) బి
4) సి	11) ఎ	18) ఎ	26) బి	35) బి	44) సి
5) సి	12) సి	19) ఎ	27) డి	36) సి	45) సి
6) బి	13) డి	20) సి	28) బి	37) ఎ	46) సి
7) ఎ	14) బి	21) బి	29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

దుకాణాల్లో తనిఖీలు


తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్సై

పెడన: స్థానిక బంటుమిల్లి రోడ్డు సెంటర్‌లో కిళ్లీషాపులు, పచారీ దుకాణాల్లో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నిషేధిత గుట్కాలు, ఖైనీలు విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అయితే ఈ తనిఖీల్లో గుట్కాలు, ఖైనీలు లభ్యం కాలేదు. తనిఖీల్లో సీఐ నవీన్ నరసింహమూర్తి, ఎస్సై గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి-మీ భూమి

● గ్రామాల్లో రెవెన్యూ సభలు


నందిగంలో అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ తదితరులు

గూడూరు: రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహిస్తోందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్ నాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని కంకటావ, జక్కంచర్ల గ్రామాల్లో మంగళవారం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు అర్జీలు సమర్పించారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పి.రోజా తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ శేషుకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు పోతురాజు, ఎంపీటీసీ సభ్యురాలు అమ్మాజీ, ఆర్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

పెడన రూరల్‌లో వ్యవసాయ భూముల పూర్తి హక్కులకు రెవెన్యూశాఖ ద్వారా రైతులు చట్టభద్రత కల్పించుకోవాలని తహసీల్దార్ ఎంవీ సత్యనారాయణ సూచించారు. నందిగం, దిరిశవల్లి గ్రామాల్లో మంగళవారం మీ ఇంటికి-మీ భూమి సమావేశం నిర్వహించారు. రైతులు తమ పంట పొలాల రికార్డుల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పామర్తి జయలక్ష్మి, శీరం ప్రసాద్, నీటి సంఘ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఆర్ఐ అనీల్ కుమార్, వీఆర్వో ప్రసాద్, మీరా, నాగమల్లేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో మండలంలోని పెందుర్రు గ్రామంలో సర్పంచ్ పత్తి శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఏడు అర్జీలు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బండారు చంద్రశేఖర్, ఆర్ఐ వనజాక్షి, సర్వేయర్ దాస్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పందులను కట్టడి చేయాలి

పెడన: పట్టణంలో పందుల సంచారాన్ని ఈ నెల 27వ తేదీలోగా కట్టడి చేసుకోవాలని కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు పందుల పెంపకందార్లకు సూచించారు. పట్టణంలో పందుల సంచారాన్ని అరికట్టే చర్యల్లో భాగంగా మంగళవారం ఆయన పందుల పెంపకందార్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పందులను ఇళ్ల వద్ద లేదా ఊరికి దూరంగా పెంచుకోవాలని సూచించారు. సోమవారం నుంచి పట్టణంలో పందులు కనబడితే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణంలో సంచరించే పందులను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కాల్చి చంపేయడం లేదా తమిళనాడుకు తరలించడం జరుగుతుందన్నారు. పందుల పెంపకందార్లు మాట్లాడుతూ పందులను పెంచుకోవడానికి తమకు స్థలాలను కేటాయించాలని కోరారు. స్థలాల కేటాయింపునకు కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, కౌన్సిలర్ శానాపతి భిక్షం పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి


రైతులకు మందులు అందజేస్తున్న పశుసంవర్ధకశాఖ జేడీ రమణయ్య

గూడూరు: వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉండే పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని పశుసంవర్ధకశాఖ పెడన సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.జెవి రమణయ్య తెలిపారు. స్థానిక మండల పశువైద్యశాలలో మంగళవారం పశువైద్యశిబిరం నిర్వహించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషకులు పశువులకు తలెత్తిన రుగ్మతలను ఆదిలోనే పసిగట్టి వైద్యం చేయించాలన్నారు. పశువులలో తలెత్తే గొంతువాపు వ్యాధి నివారణకు, లేగదూడల్లో నట్టల నివారణ టీకాలను, గొర్రెలకు జలగల నివారణ మందును ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. పోషక విలువలతో ఉన్న పచ్చగడ్డి పెంపకానికి రాయితీతో యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి ఈ సందర్భంగా ఎదకు రాని పశువులు, హార్మోను లోపంతో ఉన్న పశువులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. శిబిరంలో 85 పశువులు, పలు దూడలకు వైద్యపరీక్షలు నిర్వహించి, పశుపోషకులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి కొనకళ్ల బాబూరావు, సర్పంచ్ పెదపూడి ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు గొరిపర్తి రవికుమార్, వెటర్నరీ లైవ్ స్టాక్ యూనిట్ ఇన్‌చార్జులు రామారావు, నాంచారమ్మ పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో పైప్‌లైన్ పనులు



కృత్తివెన్ను: జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో మంగళవారం లక్ష్మీపురం రంగాసెంటర్‌లో పైప్‌లైన్ పనులు నిర్వహించారు. లక్ష్మీపురం పంచాయతీలో రంగా సెంటర్ వరకు రహదారి వెంబడి వేసిన నూతన పైప్‌లైన్‌కు కనెక్షన్ ఇవ్వటంతో పాటు అక్కడ నుంచి దళితవాడకు కూడా కనెక్షన్ ఇచ్చారు. అయితే దళితవాడకు కూడా జాతీయ రహదారి పక్కనుంచే పైప్‌లైన్ వెళుతుందని, ఆ ప్రాంతానికి కూడా పాత పైప్‌లైన్ తొలగించి, నూతన పైప్‌లైన్ వేయాలని సర్పంచ్ దాసరి భాగ్యలక్ష్మీతో పాటు గ్రామస్థులు కోరారు. దీనిపై టాటా పీఆర్‌వో మురళీ, సైట్ ఇంజనీర్ జగదీష్ మాట్లాడుతూ విడతల వారీగా పైప్‌లైన్ వేస్తున్నామని, త్వరలో ఆ గ్రామానికి కూడా నూతన పైప్‌లైన్ వేస్తామని తెలిపారు.

మండల పరిషత్ సమావేశం 26న

గూడూరు: గూడూరు మండల పరిషత్ సమావేశం ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షుడు కాసగాని శ్రీనివాసరావు అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. విద్య, వైద్య, ఆరోగ్య, వెలుగు, విద్యుత్, వివిధ శాఖలపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. సమావేశానికి మండల సభ్యులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నేటి నుంచి

కృత్తివెన్ను: వివిధ కార్పొరేషన్ రుణాలకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎండీవో కార్యాలయం నుంచి మంగళవారం వెలువడిన ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఎస్‌బీఐ చినపాండ్రక బ్యాంక్ పరిధిలోని అభ్యర్థులకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి బంటుమిల్లి ఆంధ్రాబ్యాంక్ పరిధిలోని వారికి, గురువారం ఉదయం 10 గంటలకు కృత్తివెన్ను ఇండియన్ బ్యాంక్ పరిధిలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి లక్ష్మీపురం సప్తగిరి బ్యాంక్ పరిధిలోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం, రేషన్, ఆధార్ కార్డులతో పాటు బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్, కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు, ఫొటోతో రావాలన్నారు. ఒకవేళ ఒరిజినల్స్ లేకపోతే ఎంపికైన అభ్యర్థులు రెండు రోజుల్లో అందించాల్సి ఉంటుందన్నారు.

పాఠశాలల్లో క్రీడలకు ప్రోత్సాహం

పెడన రూరల్: మండలంలోని జడ్పీ పాఠశాలల్లో వాలీబాల్, కోకో, కబడ్డీ ఆడేందుకు కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ గరికపాటి వీరవెంకట్రావు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల్లో ఆటలను ప్రోత్సహించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా ఈ పనులు చేపట్టనున్నామన్నారు. పెనుమల్లి హైస్కూల్ భవనంలో మంగళవారం వాలీబాల్, కోకో, కబడ్డీ ఆడేందుకు శాశ్వత గ్రౌండ్‌ల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పీఏ దొండపాటి నాగేశ్వరరావు, హెచ్‌ఎం కెవి భాస్కరకుమార్, పీఈటీ మనోహరి, కమలాకర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి రూ.30 వేల ఆర్థిక సాయం

బంటుమిల్లి: గత విద్యాసంవత్సరంలో టెన్త్‌ఫలితాల్లో 10/10 సాధించిన అర్జా ఫాబీకి హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీ వెలివల సత్యనారాయణ రూ.30 వేల ఆర్థిక సాయం అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. చినతుమ్మిడి గ్రామంలో సోమవారం డీసీపీ సత్యనారాయణ మొక్కలు నాటారు.

ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్

కృత్తివెన్ను: ఉపాధ్యాయుల శిక్షణ కోసం ఏర్పాటు చేసిన టెలీ కాన్ఫరెన్స్ తరగతులు మంగళవారం సంగమూడి, చినపాండ్రక హైస్కూల్లో జరిగాయి. సంగమూడి హైస్కూల్లో నిర్వహించిన టెలికాన్ఫిరెన్స్ తరగతులను ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు పరిశీలించారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనకయ్య మృతి తీరని లోటు


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు తులసీరావు

కృత్తివెన్ను: టీడీపీ మండల అధ్యక్షుడు, దివంగత గుడిశేవ కనకయ్య లేకుండా పార్టీ సమావేశం నిర్వహించటం బాధాకరంగా ఉందని జడ్పీటీసీ సభ్యుడు, పార్టీ మండల కార్యదర్శి ఒడుగు తులసీరావు పేర్కొన్నారు. పార్టీ స్థానిక కార్యాలయంలో మంగళవారం మండల సమావేశం నిర్వహించారు. కనకయ్య లేకుండా జరుగుతున్న తొలి సమావేశంలో ఎటువంటి తీర్మానాలు చేయకుండ సమావేశంను ముగించేందుకు నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో డీసీ నెక్కంటి భాస్కరరావు, నాయకులు కూనసాని చిన్న, చేకూరి వెంకట్రావు, పిన్నెంటి రత్తయ్య, అల్లూరి సత్యనారాయణ, నడకుదిటి ఆంజనేయులు, కూనసాని శ్రీనివాసరావు, మాటూరి పెదబాబు, వల్లపు బాబూరావు, ఈగలపాటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజించాలంటూ ర్యాలీ


పర్యావరణ పరిరక్షణ ర్యాలీ ప్రారంభిస్తున్న ఎస్సై దుర్గామహేశ్వరరావు

బంటుమిల్లి: లయన్స్‌క్లబ్ గోల్డ్ బంటుమిల్లి ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎస్సై దుర్గా మహేశ్వరరావు ప్రారంభించారు. స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలంటూ ర్యాలీ నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చోడవరపు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొమ్మారెడ్డి కిషోర్, విఠల్, శరబయ్య గుప్తా, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కృత్తివెన్ను: మండలంలోని రాళ్లరేవు హైస్కూల్లో ఆరేళ్లుగా సేవలు అందించి బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులను మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం, గతంలో ఇన్‌చార్జి ఎంఈవోగా చేసిన ఆర్.కమల, ఉపాధ్యాయులు ఏసుబాబు, శ్రీనివాసరావు, భానుప్రకాష్‌లు బదిలీ అయ్యారు. వెంకట్ బదిలీ ఉపాధ్యాయుల చిత్రాలను గీసి వారికి అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకుడు సూర్యప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
గుడివాడ
4
కృష్ణా, ● బుధవారం 23 ఆగస్టు 2017
గుడివాడ । గుడివాడ రూరల్ । నందివాడ । గుడ్లవల్లేరు।

చౌటపల్లిలో విద్యార్థులకు వ్యాక్సిన్లు

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఏఎన్‌ఎంలు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేశారు. ఏఎన్‌ఎంలు కె. ప్రభాకుమారి, డి. వీరమ్మ తదితరుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బట్టు పద్మావతి, ఎ. లక్ష్మీ తులశమ్మ, బి. కల్పనాదేవి, నెహ్రూ యువకేంద్ర నేషనల్ యూత్ వాలంటీర్ దారం రాజు తదితరుల ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేశారు.


బొమ్ములూరులో పల్లె నిద్ర చేస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు, డీఈ బాబు

బొమ్ములూరులో అధికారుల పల్లెనిద్ర

గుడివాడ రూరల్: మెరక పొలాలకు మొబైల్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందిస్తున్నామని ఇరిగేషన్ ఎస్ఈ డి.జి. బాబు అన్నారు. సోమవారం రాత్రి ఇరిగేషన్ అధికారులు బొమ్ములూరులో పల్లె నిద్ర చేశారు. రాత్రి రైతులతో కూర్చుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బొమ్ములూరు, సిద్దాంతం, శెరీవేల్పూరు తదితర గ్రామాల పొలాలకు నీరు ఆలస్యంగా అందినందున లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పొలాలకు నీరు అందించామన్నారు. ప్రతి రైతు తమ పొలాలను సక్రమంగా సాగు చేసుకోవడానికి నీరు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, డ్రైనేజి ఈఈ చంద్రశేఖర్‌నాయుడు, సర్పంచ్ వాసే లక్ష్మి, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, బొమ్ములూరు, శెరీవేల్పూరు గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్తాచెదారం తొలగింపు


మల్లాయిపాలెం పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు చేయిస్తున్న సర్పంచ్ సాబెరుల్లా బేగ్

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీకాళహస్తి కాలనీలో సర్పంచ్ సాబెరుల్లాబేగ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు కార్మికులు నిర్వహించారు. అంటువ్యాధులు ప్రబలుతున్నందున చెత్తాచెదారం రోడ్లమీద ఉన్న వ్యర్థాలను తొలగించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడి మృతికి సంతాపం


బార్ అసోసియేషన్ హాల్‌లో సమావేశమైన న్యాయవాదులు

గుడివాడ (రాజేంద్రనగర్): గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవిందురాజుల శ్రీనివాస్ మృతి బార్‌కు తీరని లోటని సంఘనాయకులు అన్నారు. స్థానిక బార్ అసోసియేషన్ హాల్‌లో మంగళవారం శ్రీనివాసులుకు సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యాయులు షేక్ రహంతుల్లా షరీఫ్, కార్యదర్శి కె. మురళి, ఎస్.వి. సుబ్బారావు, కొడాలి హరనాథ్, దిట్టకవి రామ్‌చంద్, ఎస్‌వి పాండురంగారావు, చింతా రత్నశేఖర్, చోరగుడి కుటుంబరావు, సాతులూరు మురళీమోహన్ నివాళులర్పించారు. అలాగే బ్రాహ్మణ సేవా సమితి శ్రీనివాస్ మృతికి తమ ప్రగాఢ సానుబూతిని తెలియచేసింది. శ్రీనివాసులు మరణం తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు భాగవతుల కోదండపాణి, నాయకులు విజయకుమార్, ఎల్. రాజు వెంకటరామగోపాల్, ఎం.సూర్యం, బాలసుబ్రహ్మణ్యం, డి.రాంబాబు, ఉపద్రష్ట రామశాస్త్రి, కె.వెంకటేశ్వర్లు తమ సానుభూతిని ప్రకటించారు.

రోడ్లన్నీ గోతులమయం


అధ్వానంగా ఉన్న అక్కినేని రహదారి


పెద్ద గోతులతో ప్రమాదకరంగా ఉన్న ఇలపర్రు - పోలుకొండ రహదారి

నందివాడ: మండలంలోని రోడ్లు శిథిలావస్థకు చేరి నరకానికి దారులుగా మారాయి. గ్రామాల్లో ఎటువైపు చూసినా గోతులు పడి, రాళ్ళులేచిన రోడ్లే కనిపిస్తున్నాయి.

మండలంలోని ప్రధానమైన అక్కినేని రోడ్డు అధ్వానంగా మారింది జనార్దనపురం నుంచి నందివాడ వరకు కొంతమేర రోడ్డు నిర్మించిన అధికారులు మిగతా రోడ్డును నిర్మించకుండా అసంపూర్తిగా వదిలేశారు. ఫలితంగా రోడ్డు దారుణంగా మారింది. పెద్ద పెద్ద గోతులు పడి రోడ్డు శిథిలమై ప్రయాణాలకు ప్రమాదకరంగా మారింది. పెద విరివాడ వద్ద పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. రోడ్డు అధ్వానంగా మారడంతో ఆటోలు వెళ్ళడానికి కూడా ఇబ్బందికరంగా మారింది. ఇలపర్రు నుంచి పోలుకొండ వెళ్ళే రోడ్డు రూపు కోల్పోయింది. 12 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. 2005లో పిన్నమనేని వెంకటేశ్వరరావు మంత్రిగా ఉన్నప్పుడు రూ. 2.50 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు రోడ్డు గురించి పట్టించుకోకపోవడంతో రోడ్డు శిథిలమైంది. వర్షాలు వచ్చినప్పుడు ఆర్టీసీ, స్కూల్ బస్సులు గ్రామానికి వెళ్ళే వీలులేకుండా మారింది. నందివాడ - తమిరిశ రోడ్డుది ఇదే పరిస్థితి. రోడ్డు పొడవునా గోతులు పడి రాళ్ళులేచి ద్విచక్ర వాహనాలు సైతం వెళ్ళేందుకు వీలులేకుండా మారాయి. అరిపిరాల - రామాపురం రోడ్డుది ఇదే పరిస్థితి. రోడ్డు కాలువ వెంబడి ఉండడం వలన కోతకు గురై ప్రమాదాలకు నిలయంగా మారింది. పెదవిరివాడ - గొంగళ్ళమూడి రోడ్డు పరిస్థితి ఘోరంగా ఉంది. రోడ్డు వెంబడి గోతులు లేని ప్రదేశమంటూ లేదంటే అతిశయోక్తి కాదు. రోడ్లు అధ్వానంగా ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి మండలానికి వచ్చిన వారు రోడ్లను చూసి బెంబేలెత్తుతున్నారు. వర్షాలు వచ్చినప్పుడు పరిస్థితి మరింత అధ్వాన మవుతున్నాయి. ఆ సమయాల్లో సైతం అధికారులు రోడ్లవైపు కన్నెత్తి చూడడం లేదు. మరమ్మతులకు కేటాయించిన నిధులు అధికారులు, కాంట్రాక్టర్‌లే కాజేసి మరమ్మతులను పక్కన పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లను పునర్నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వలసపోదామనుకుంటున్నాం



మండలంలో ఏ రోడ్డుకు వెళ్ళినా దారుణంగా ఉన్నాయి. పెద్ద పెద్ద గోతులు పడి ప్రమాదకరంగా మారాయి. కొత్తగా ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసి ఈ రోడ్లపై వెళితే పట్టుమని పదిరోజులకే షెడ్డుకు వస్తున్నాయి. స్కూల్ బస్సులు సైతం గ్రామాలకు రావడం లేదు. రోడ్లు బాగుండకపోవడం వల్ల సొంత ఊరిని వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్ళాల్సిన దుస్థితి ఉంది. రోడ్లు మరమ్మతులు చేయాలి.

తమ్మినేని ఎల్.ఎన్.పురం గ్రామస్థుడు

అలసత్వం సహించం


డ్రైన్‌లో ఆయిల్‌బాల్స్‌ను వదులుతున్న చైర్మన్, కమిషనర్, మాజీ ఎమ్మెల్యే రావి

గుడివాడ టౌన్: పట్టణంలో పారిశుధ్యం విషయంలో అలసత్వం సహించబోమని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక 7వ వార్డులో మంగళవారం పారిశుధ్య వారోత్సవాల స్పెషల్ డ్రైవ్‌లో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు పారిశుధ్య నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం డ్రెయిన్‌లలో ఆయిల్‌బాల్స్‌లు వదిలారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, కౌన్సిలర్‌లు వి.దుర్గారావు, ఎస్. రామకృష్ణ, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు

నందివాడ: గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సువర్ణరాజు అన్నారు. ఉపాధి హామీ పథకంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేసేందుకు ఒకటి రెండు వారాల్లో కేంద్ర బృందాలు మడలానికి రానున్నాయన్నారు. కేంద్ర బృందాలు గ్రామాల్లో తిరిగి ఉపాధి హామీ పథకం పనులు జరిగిన తీరును పరిశీలిస్తారన్నారు. తనిఖీలలో తప్పులు జరిగినట్టు గుర్తిస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, టిఎ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల్లో అలసత్వం తగ్గించేందుకే బయోమెట్రిక్

గుడివాడ టౌన్: బయోమెట్రిక్ విధానం వల్ల ఉద్యోగుల్లో అలసత్వం లేకుండా విధులకు సక్రమంగా హాజరవుతారని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం బయోమెట్రిక్ సిస్టంను ప్రారంభించారు. ప్రతి ఉద్యోగి బయోమెట్రిక్ సిస్టం వద్ద వేలిముద్ర వేసి విధులకు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, కౌన్సిలర్‌లు వసంతవాడ దుర్గారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	14					కీరదోస	20
బెండ	18	క్యారెట్	46	దోస	10	బీన్స్	58
దొండ	22	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	28	కాప్సికం	49
కాకర	10	ఉల్లిపాయలు	21	చేమదుంప	25		
మిర్చి	20	గోరుచిక్కుడు	20	క్యాబేజి	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	లై
భాస్కర్ 35 ఎంఎం :	జయ జానకి నాయక
శ్రీరామ్ :	ప్రతిక్షణం
శ్రీలక్ష్మి :	ఆన్‌బెల్
శ్రీ బ్రహ్మ :	గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజీ :	ఇదేం దెయ్యం
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జి3) :	ఆనందోబ్రహ్మ
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు :	జయ జానకి నాయక

పశువులను ఇళ్లలోనే కట్టేయాలి

రావి, యలవర్తి

గుడివాడ టౌన్: ఆవులను రహదారులపై వదిలితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు హెచ్చరించారు. స్థానిక 3వ వార్డు శాంతినగర్‌లో రూ. 10 లక్షలతో నిర్మించే ప్రశాంతి నిలయం(బందెల దొడ్డి) నిర్మాణానికి మంగళవారం వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రావి, యలవర్తిలు మాట్లాడుతూ పశువులను కట్టడి చేయాలని, 42 మందికి నోటీసులు పంపించి సమావేశానికి హాజరు కావాలని చెప్పినప్పటికీ ఇద్దరు మాత్రమే వచ్చారన్నారు. పశువుల సంచారం విచ్చల విడిగా జరగడం వల్ల ట్రాఫిక్ కూడా జటిలంగా మారుతుందన్నారు.

రోడ్డుపై పశువులు సంచరిస్తే మున్సిపల్ సిబ్బంది వాటిని బందెల దొడ్డిలో పెడతారని, రోజుకు రూ. 2 వేలు జరిమానా కట్టి పశువులను తీసుకెళ్ళాలని వారు హెచ్చరించారు. రాత్రి సమయాల్లో పంట పొలాల్లో పడి తినడంతో రైతులు కూడా గగ్గోలు పెడుతున్నారన్నారు. రౌడీయిజం, గుండాయిజం సహించ బోమ న్నారు. 15 రోజుల్లో ప్రశాంతి నిలయం (బందెలదొడ్డి) నిర్మాణం పూర్తవుతుందని, రోడ్డుపై కనిపించే పశువులను బందెలదొడ్డికి తరలిస్తామన్నారు. ఇప్పటికైనా యజమానులు పశువులను ఇళ్లల్లో కట్టుకోవాలని హెచ్చరించారు.

వార్డు కౌన్సిలర్ అడుసుమిల్లి శ్రీనివాసరావు, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, టీడీపీ నేతలు అంగడాల సతీష్, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, యర్రపోతు అర్జున్, తెలుగు మహిళా పట్టణ కార్యదర్శి గొర్ల శ్రీదేవి, డీఈ పాత్రుడు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


బందెలదొడ్డికి శంకుస్థాపన చేస్తున్న రావి, యలవర్తి

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

గుడివాడ టౌన్: పట్టణంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, చీరలు పంపిణీ చేశారు. చిరంజీవి, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు వాడరేవు గణేష్ ఆధ్వర్యంలో నెహ్రూచౌక్ సెంటర్‌లో చిరంజీవి 62వ జన్మదిన కేక్‌ను సంఘం అధ్యక్షులు డి. విజయ్ కట్‌చేసి అభిమానులకు పంచారు.ఈ కార్యక్రమంలో బి. శ్రీకాంత్, కెఎ. రవి, పి. మోహన్ తదితరులు పాల్గొన్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్త నుగలాపు సురేష్‌బాబు జన్మదిన కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి పి. వసంతకుమార్, ఎస్.ఎం. దుర్గాప్రసాద్, పి రమణ, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. టీడీపీ నేత కొయిలాపు రాము ఆధ్వర్యంలో బైపాస్‌రోడ్డులోని మమతా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు చీరలు పంపిణీ చేశారు. తెలుగు యువత నేతలు ఎ.శశి, జి. కుమార్, వి. గోపాల్ తదితరులు పాల్గొన్నారు. జనసేన ఆధ్వర్యంలో శాంతి వృద్ధాశ్రమంలో ఆర్.కె. యూత్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు సురేషన్, చైతన్య, హర్ష, సతీష్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో...

గుడ్లవల్లేరు: కౌతవరంలో బాడిగ నాని యూత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. స్థానిక ఆంధ్రాబ్యాంక్ సెంటర్‌లో కొండాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ బాడిగ భాస్కరరావు (నాని) కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న అభిమానులు

బీజేపీ పటిష్టతకు కృషి చేయాలి

గుడివాడ టౌన్: నియోజకవర్గంలో బీజేపీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులు సమిష్టి కృషి చేయాలని జాతీయ మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు మాజీ మంత్రి ఎర్నేని సీతాదేవి అన్నారు. స్థానిక బీజేపీ పట్టణ శాఖ కార్యాలయంలో మంగళవారం పట్టణ అధ్యక్షురాలు వలపర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశం అనంతరం ఆమె మాట్లాడుతూ బూత్ లెవల్ కమిటీలు ఆయా వార్డుల్లో, ఆయా గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి పార్టీ బలో పేతానికి కృషి చేయాలన్నారు. గన్నవరంలో బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షాకు స్వాగతం పలికేందుకు భారీ ఎత్తున బైక్ ర్యాలీతో తరలి రావాలన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల అంజిబాబు, బందరు పార్లమెంట్ విస్తారకులు ఆంజ నేయులు, పట్టణ నేతలు సానా వాసు, శివగంగరాజు, లక్ష్మీరాజ్యం, ఇర్షాద్, ప్రసాద్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్నేని సీతాదేవి

చట్టబద్ధత కల్పించినందుకు ఆర్ఎంపీల హర్షం

గుడివాడ టౌన్: తమ కల సాకారమైందని ఆర్ఎంపి వైద్యుల జిల్లా అధ్యక్షులు నందూరి ఉమాశంకర్ అన్నారు. స్థానిక పెదకాలువ సెంటర్ సాగిరాజు అనువంశిక వైద్యశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటానికి ఇప్పటికీ ఫలితం లభించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సాగిరాజు ఉదయభాస్కరరాజు, డాక్టర్ ఘంటా దయారత్నం, సీనియర్ ఆర్ఎంపి డాక్టర్ కోలా వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం వేలం

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం బిళ్ళపాడు గ్రామంలో శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ భవనానికి మంగళవారం బిళ్ళపాడు గ్రామంలో ఎంపీడీవో కె. జ్యోతి వేలంపాట నిర్వహించారు. రూ. 13 వేలకు బిళ్ళపాడు గ్రామానికి చెందిన వ్యక్తి పాడుకున్నాడు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పాత భవనం మెటీరియల్‌ను వేలం పాట దారుడు తొలగించిన అనం తరం ఆ ప్రదేశాన్ని చదును చేసి నూతన అంగన్ వాడీ భవనం నిర్మిస్తామని చెప్పారు. మండల పరిషత్ తరపున భవనం వేలంపాట నిర్వహించచామ న్నారు. సర్పంచ్ అవ్వారు రేణుకా దేవి, కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్, టీడీపీ నాయకుడు రాంపండు, మండల ఏఈ ఎన్. వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.



కళాశాల విద్యార్థులకు పోటీలు

గుడివాడ (రాజేంద్రనగర్): పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ వారు కెటిర్ కళాశాలలో కళాశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె.వి. సుజాత తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. డివిజన్ స్థాయిలో జరిగే ఈ పోటీలు ఈ నెల 30న పోస్టల్ పెయింటింగ్, ఫొటోగ్రఫీ పోటీలు, 31వ తేదీన క్విజ్, పేపర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె. జ్యోతి, కళాశాల అధ్యాపకులు విజయలక్ష్మి, సత్యవాణి, కరుణశ్రీ, మల్లేశ్వరమ్మ, గోపాలకృష్ణ, నీలాంబరం పాల్గొన్నారు.

పక్కా డ్రైనేజీల నిర్మాణానికి బీవీపీ కృషి

గుడ్లవల్లేరు: సింగలూరు గ్రామంలో పక్కా డ్రైనేజీలు నిర్మించేందుకు భారత్ వికాస్ పరిషత్ కృషి చేస్తుందని పరిషత్ సింగలూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ బండారు శ్యాంకుమార్ అన్నారు. మంగళవారం సింగలూరు గ్రామంలో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులచే గ్రామంలోని వీధి వీధి సర్వే నిర్వహించారు. గ్రామంలో పక్కా డ్రెయినేజీల నిర్మాణానికి సర్వేల ద్వారా రూపకల్పన చేయనున్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు గ్రామంలో పక్కా డ్రైన్‌లకు సర్వే నిర్వహించి బ్లూప్లింట్ డిజైన్ చేయనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం గ్రామంలోని వీధివీధిలో సర్వే నిర్వహించారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ హెచ్ఓడి డాక్టర్ కోదండరామారావు, జి. సోమరాజు, సింగలూరు భారత్ వికాస్ పరిషత్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.


సింగలూరులో సర్వే నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ విద్యార్థులు

బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

గుడ్లవల్లేరు: కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలకు నిరసనగా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్‌లు మంగళవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో భాగంగా గుడ్లవల్లేరు మండలంలో బ్యాంక్ సిబ్బంది సమ్మె నిర్వహించారు. భారతీయ స్టేట్‌బ్యాంక్, కార్పోరేషన్ బ్యాంక్, సిండికేట్, కృష్ణా కోఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. భారతీయ స్టేట్‌బ్యాంక్ వద్ద తమ డిమాండ్‌లకు నిరసన తెలియచేశారు. కార్యక్రమాల్లో ఎస్ఐబి గుడ్లవల్లేరు శాఖ ఉద్యోగ సంఘ నాయకులు రవికుమార్, మేనేజర్ బురుగుల కోదండరామ్, ఎఫ్‌వో బుచ్చిబాబు, అకౌంటెంట్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో...

గుడివాడ (రాజేంద్రనగర్): పల రకాల రుణాల రద్దు నియామకాలు విధానపరమైన నిర్ణయాల్లో బ్యాంక్‌లపై కర్రపెత్తనం చేస్తున్న బ్యాంక్‌బోర్డు బ్యూరోను వెంటనే రద్దు చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ నేత ఎం. రమణమూర్తి పిలుపునిచ్చారు. పట్టణంలో బ్యాంక్ ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్.ఆర్. శేఖర్, టి.వి.ఎస్. సీతా రామారావు, బి.సాయిరామ్, పాండు రంగారావు, ఆంజనేయులు, సుప్రియ, శ్రావణి, కామాక్షి, చందన, వినీత, విజయ, బోస్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?**
   ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. **ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?**
   ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
   బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
   సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
   డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. **ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?**
   ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?**
   ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
   బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
   సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
   డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. **ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?**
   ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
   సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. **ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?**
   ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. **మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?**
   ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
   సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. **మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
   ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
   బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
   సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
   డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. **సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?**
   ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
   సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. **ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?**
    ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
    డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. **ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?**
    ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
    సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. **ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?**
    ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
    సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. **ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?**
    ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
    సి) ఎం.సి.చాగ్లా
    డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. **భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?**
    ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
    సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. **బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?**
    ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. **ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?**
    ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. **స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?**
    ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. **రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?**
    ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
    సి) సిక్కిం డి) అసోం
19. **గోవధను నిషేధించిన రాష్ట్రాలు?**
    ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
    బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
    సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
    డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. **గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?**
    ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. **మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?**
    ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. **సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?**
    ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
    సి) తెలంగాణ డి) గుజరాత్
23. **ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?**
    ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. **కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?**
    ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. **మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
    ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. **దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?**
    ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. **ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?**
    ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
    బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
    సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
    డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. **చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
    ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. **ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?**
    ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
    బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
    సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
    డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. **యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?**
    ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. **రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?**
    ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. **వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?**
    ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. **ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?**
    ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
    సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. **ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?**
    ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
    సి) విద్య హక్కు
    డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. **ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?**
    ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. **పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?**
    ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. **యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?**
    ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. **వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?**
    ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. **నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?**
    ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
    బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
    సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. **ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?**
    ఎ) రూ.500 బి) రూ.1000
    సి) రూ.1200 డి) రూ.1500
41. **వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?**
    ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
    బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
    సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. **నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?**
    ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
    సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. **ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?**
    ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
    బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
    సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
    డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. **యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
    ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. **ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?**
    ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
    సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. **అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?**
    ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. **వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?**
    ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
    ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

			22) డి	31) బి	40) డి
			23) సి	32) బి	41) ఎ
1) ఎ	8) బి	15) సి	24) సి	33) డి	42) ఎ
2) బి	9) డి	16) ఎ	25) ఎ	34) ఎ	43) బి
3) సి	10) డి	17) సి	26) బి	35) బి	44) సి
4) సి	11) ఎ	18) ఎ	27) డి	36) సి	45) సి
5) సి	12) సి	19) ఎ	28) బి	37) ఎ	46) సి
6) బి	13) డి	20) సి	29) ఎ	38) సి	47) ఎ
7) ఎ	14) బి	21) బి	30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్‌ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్‌ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్

అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.

శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు

ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఎ/ ఎంసిఎ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.

వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)

వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22

వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఖాళీలు: 8

పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2

విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్

దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19

చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha

వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 173

పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44

అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్

వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017

వెబ్‌సైట్: www.niti.gov.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఆనందో బ్రహ్మ
విజయలక్ష్మి : జయ జానకీ నాయక
మాగంటి : నేనే రాజు నేనే మంత్రి

ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకీ నాయక

ప్రత్యేకాధికారుల పాలన ఇంకెంత కాలం?

కైకలూరు: గతంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పెద్దల ఒప్పందాల మేరకు రెండు వర్గాల వారు సర్పంచ్ పదవిని పొందాలని నిర్ణయించారు. ఈ మేరకు మూడు సంవత్సరాలు ఒకరు, మిగిలిన రెండు సంవత్సరాలు మరొకరు సర్పంచ్‌గా కొనసాగాలని పెద్దలు తీర్మానించారు. ఒప్పందాల మేరకు ఆయా పంచాయతీల్లో సర్పంచ్, పాలకవర్గం రాజీనామాలు చేయడంతో ప్రత్యేక అధికారులు పాలన చేస్తున్నారు.

కైకలూరు మండలంలో కొల్లేరు గ్రామాలైన పందిరిపల్లిగూడెం సర్పంచ్‌గా బలే బంగార్రాజు, గుమ్మళ్లపాడు సర్పంచ్‌గా కమతం ఏస్తేరురాణి పరిపాలన చేశారు. ఎన్నికల సమయంలో గ్రామ ఒప్పందాల మేరకు మూడు సంవత్సరాలు పదవీ కాలం ముగిసిన తరువాతనే పంచాయతీ పాలకవర్గాలు రాజీనామా పత్రాలను జిల్లా పంచాయతీ అధికారికి అందజేశారు. దీంతో అప్పటి నుంచి పాలకవర్గం లేకుండా అధికారుల పర్యవేక్షణలోనే పాలన జరుగుతుంది. పందిరిపల్లిగూడెంకు తహసీల్దార్ బి.



పందిరిపల్లిగూడెం పంచాయతీ కార్యాలయం

శ్రీనునాయక్, గుమ్మళ్ళపాడు గ్రామానికి ఈవోపీఆర్‌డి జి. అరుణ్‌కుమార్ ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. రాజీనామాలు చేసి సంవత్సరం కాలం అయినప్పటికీ ఎన్నికల సంఘం మరలా ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2013 సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పై రెండు గ్రామాలతో పాటు వింజరం, నరసాయపాలెం గ్రామాల్లో ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ఒక్క సర్పంచ్ పదవికి మాత్రమే రాజీనామా చేయడంతో ఆయా గ్రామాల్లోని ఉపసర్పంచ్‌లే సర్పంచ్‌లుగా కొనసాగుతున్నారు. శీతనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కట్టా నాగమణి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భర్త కట్టా శ్రీనివాసరావు ఉపసర్పంచ్‌గా ఉండడంతో తానే సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నారు.

పందిరిపల్లిగూడెం, గుమ్మళ్లపాడు గ్రామాల్లో గ్రామ కట్టుబాట్ల మధ్యన పెద్దల ఆదేశాల మేరకు పాలకవర్గం మొత్తం రాజీనామా చేసింది. పెద్దల అవగాహనతో సర్పంచ్ ఒక్కరితో రాజీనామా చేసినట్లయితే ఉపసర్పంచ్ సర్పంచ్‌గా కొనసాగేవారని ఆ గ్రామాల ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఖాళీగా ఉన్న సర్పంచ్ పదవుల కొరకు ఎన్నికల సంఘం మరలా ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే వరకు ప్రత్యేక అధికారుల పాలన సాగుతుంది.

ముస్తాబవుతున్న 'చవితి' పందిళ్లు

కలిదిండి : మండల కేంద్రమైన కలిదిండిలో వినాయక చవితి ఉత్సవాల పందిళ్లు ముస్తాబవుతున్నాయి. వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి పందిళ్లలో మందిరాలను రంగు రంగుల క్లాత్‌లు, విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. పేట, కోట కలిదిండిలో భారీ వినాయకుడి విగ్రహాలను ఏర్పాటుచేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. వినాయక చవితి ఇంకా రెండు రోజులు మాత్రమే ఉండడంతో పండుగ సందడి నెలకొంది. కలిదిండి సెంటర్‌లో వినాయకుడి ప్రతిమలు వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నాయి.

డాక్ సేవకుల సమస్యలు పరిష్కరించాలి



కలిదిండిలో డాక్ సేవకుల ధర్నా

కలిదిండి : పోస్టల్ ఉద్యోగులు తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలిదిండిలో ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కైకలూరు ఎఐజీడీఎస్ అధ్యక్షులు కె.నారాయణరావు, సెక్రెటరీ ప్రతాప్, సీపీఎం నాయకులు పేరయ్య, ఆదినారాయణ, మోహన్‌రావు, గ్రామీణ పోస్టల్‌ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదినోత్సవం

కైకలూరు: సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలను అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కైకలూరు గాంధీబొమ్మ సెంటర్‌లో నియోజకవర్గ మెగాఫ్యామిలీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలను జరిపారు. చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా రానున్న రోజుల్లో పలు సేవా కార్యక్రమాలను చేపడుతామన్నారు. కార్యక్రమంలో అభిమాన సంఘ అధ్యక్షుడు నిమ్మల సాయి, కాళ్ళపాలెం బుజ్జి, పంజా నాగు, శివ, మానికొండ రాజేష్, ముచ్చర్ల వంశీ, ఏసు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

● **కలిదిండి :** మండలంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను చిరంజీవి అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోరుకొల్లులో చిరంజీవి, పవన్‌కళ్యాణ్ అభిమానులు చిరంజీవి బర్త్‌డే కేక్ కట్‌చేసి పంచారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో చిరు అభిమానులు కేశిరెడ్డి బలరామ్, చలపతిరావు(నాని), కొల్లి బాబి, మురళీకృష్ణ, చిన్న, రాము, రామరాజు, వలవల రమేష్, తోట రాముడు తదితరులు పాల్గొన్నారు.

స్తంభించిన బ్యాంక్ లావాదేవీలు


పెదగొన్నూరులోని మూతపడిన ఇండియన్ బ్యాంక్, ముదినేపల్లిలో స్టేట్ బ్యాంక్

ముదినేపల్లి : బ్యాంక్‌ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ముదినేపల్లి మండలంలోని వాణిజ్య బ్యాంక్ ఉద్యోగులు మంగళవారం సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. మండలంలోని ముదినేపల్లి ఎస్‌బీఐ, పెదగొన్నూరు ఇండియన్ బ్యాంక్, శ్రీహరిపురంలోని ఆంధ్రాబ్యాంక్ ఉద్యోగులు, అధికారులు సమ్మెలో పాల్గొనడంతో ఆయా బ్యాంక్‌ల లావాదేవీలు స్థంభించాయి. మండలంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌ల ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

ముదినేపల్లి : వివిధ ప్రభుత్వ కార్పొరేషన్‌ల రుణాలకు సంబంధించి మండలంలో మంగళవారం అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా సుమారు 200 మంది పాల్గొన్నారు. ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, ఎంపీడీవో మణికుమార్ మండల రుణాల కమిటీ సభ్యులు మైనేని మహేంద్ర, పామర్తి సత్యనారాయణ తదితరులు పర్యవేక్షణలో జరిగిన ఈ ఇంటర్వ్యూలలో 37 యూనిట్‌లకు సంబంధించి లబ్దిదారులను ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టారు. అల్లూరు, లింగాల, సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌ల మేనేజర్లు రాజశేఖర్, పట్నాయక్ ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు.

చోరీలపై అప్రమత్తంగా ఉండాలి

కైకలూరు: గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు, చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కైకలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. రవికుమార్ అన్నారు. కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో మంగళవారం నేరాలను అదుపుచేసేందుకు సీసీ కెమెరా ఉపయోగాలపై అవగాహన సదస్సును కైకలూరు టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇటీవల దొంగతనాలు అధికమయ్యాయని ప్రజలు ఆదమరిచి ఉన్న సమయంలో చోరీలకు పాల్పడుతున్నారని అన్నారు. వీటన్నింటిని నిరోధించేందుకు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని సూచించారు. ప్రధాన కూడళ్లల్లో ఈ కెమెరాలు ఉండడం వలన నేరస్తులను సులభంగా గుర్తించవచ్చని అన్నారు. దీంతో గ్రామానికి చెందిన పెద్దలు ప్రధాన సెంటర్‌లు, ఆలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కైకలూరు టౌన్ ఎస్సై షబ్బీర్ ఆహ్మద్, మాజీ సర్పంచ్ కన్నా మునలయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆటపాకలో నేరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ రవికుమార్

అన్నదానం

కైకలూరు: లోకుమూడి దత్తాశ్రమం ఆధ్వర్యంలో సాధువులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్టీ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్ ఆధ్వర్యంలో కైకలూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సాధువులకు సాధుభిక్ష నిర్వహించారు. పొట్లూరి పూజిత పుట్టిన రోజు సందర్భంగా భర్త శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో భిక్ష చేశారు. కార్యక్రమంలో ట్రస్టీ సభ్యులు సమయమంతుల జయరామకృష్ణారావు, దాసరి శివన్నారాయణ, లలితకుమారి సేవలను అందించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి


సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ సుబ్బరాజు

కైకలూరు: గ్రామంలో ప్రజలకు మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ జయమంగళ సుబ్బరాజు అన్నారు. కైకలూరు మండలం పెంచికలమర్రులో గ్రామంలో మంగళవారం రూ. 5 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, 14వ ఆర్థిక సంఘ నిధులతో నిర్మాణం చేసే సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో అనేక రహదారులు సీసీ రోడ్లుగా నిర్మాణం చేశామని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కైకలూరు: కోర్టులో త్వరితగతిన తీర్పులు వెలువడడం వలన నాణ్యత లోపిస్తుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్ అన్నారు. రాష్ట్ర న్యాయవాదుల జేఏసీ పిలుపు మేరకు మంగళవారం కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విధులను న్యాయవాదులు బహిష్కరించారు. ఇటీవల హైకోర్టు 2012 సంవత్సరం లోపు పెండింగ్‌లో ఉన్న కేసులన్ని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించినందులకు నిరసనగా ఈనెల 24వ తేదీ వరకు విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. వెంటవెంటనే వాయిదాలు వేయడం వలన సివిల్ తగాదాలు పరిష్కారం కావని, దీని వలన న్యాయస్థానంపై ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. అనంతరం గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవిందరాజుల శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు కారి శరత్‌బాబు, వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, తెలగంశెట్టి శ్రీనివాసరావు, అడ్డగర్ల రాంబాబు, మోరు శ్రీనివాసరావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

బీసీలు చైతన్యవంతులు కావాలి


సమావేశంలో మాట్లాడుతున్న గంగునేని వరప్రసాద్

కైకలూరు: బీసీలందరూ విద్య, ఆర్థిక, రాజకీయంగా చైతన్యవంతులు కావాలని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు గంగునేని వరప్రసాద్ అన్నారు. కైకలూరు మండలం పందిరిపల్లిగూడెం, శృంగవరప్పాడు గ్రామాల్లో మంగళవారం బీసీ సంఘ సమావేశాలను నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొల్లేరు ప్రజల మనోభావాలకు తగినట్లుగా వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. త్వరలో బీసీ సంఘ గ్రామ కమిటీలను నియామకం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిరుమాల నాగేశ్వరరావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బలే వెంకటేశ్వరరావు, వివిధ నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల హర్షం

కలిదిండి : ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పిస్తున్నట్టు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రకటించడం పట్ల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాజు, కలిదిండి మండల అధ్యక్షుడు అడివి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు శ్రీధర్, గంగయ్య, రవి, కైకలూరు మండల అధ్యక్షుడు రామారావు, కోశాధికారి మూర్తిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

సీఎంకు రుణపడి ఉంటాం : ఆర్ఎంపీలు

తోట్లవల్లూరు : గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు వైద్య సేవలు అందిస్తున్న తమకు చట్టబద్ధమైన గుర్తింపు ఇచ్చేందుకు జీవో జారీ చేసిన సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటామని ఆర్ఎంపీలు అన్నారు. తోట్లవల్లూరులో మంగళవారం ఆర్ఎంపీలు తమ్మన ఉమామహేశ్వరరావు, కె ఏసునాద్, వల్లభాపురపు జగదీష్, ఇ.పాండు, ఎ.వెంకటేశ్వరరావు, డి.బాబూరావు, బి.వెంకట్రావ్ తదితరులు సమావేశమై సీఎం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. 2010లో వైఎస్ రాజశేఖరరెడ్డి తమకు ట్రైనింగ్ ఇవ్వగా తరువాత సీఎంగా వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి పట్టించుకోలేదని, అయితే పాదయాత్ర సమయంలో చంద్రబాబు ఆర్ఎంపీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

న్యాయం చేయండి

ఎమ్మెల్యేకు రమేష్ కుటుంబసభ్యుల వినతి

పామర్రు : కురుమద్దాలిలో ఇటీవల అనుమానాస్పదంగా మృతిచెందిన రమేష్ కుటుంబసభ్యులు తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పనను కోరుతూ వినతిపత్రం అందజేశారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేను కలసి, తమ ఆవేదనను వ్యక్తంచేశారు. కురుమద్దాలిలో గత శుక్రవారం లారీ క్లీనర్ బాలిగ రమేష్ (24) పంటబోదెలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన విషయం తెలిసిందే. అతని మరణంపై తమకు అనుమానాలున్నాయని రమేష్ సోదరులు బాలిగ అంజయ్య, కోటయ్య, దుర్గారావు, ఏసు, ఇతర కుటుంబసభ్యులు తెలిపారు. గుడివాడ డీఎస్పీతో ఎమ్మెల్యే కల్పన ఫోన్‌లో మాట్లాడారు. అనుమానాస్పద మృతిపై విచారణ వేగవంతం చేయాలని కోరారు. న్యాయం చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.



ఎమ్మెల్యే కల్పనకు వినతిపత్రం అందజేస్తున్న రమేష్ కుటుంబ సభ్యులు

సీఎంఆర్ఎఫ్ పత్రాలు అందజేత

పామర్రు టీడీపీ కార్యాలయంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే కల్పన అందజేశారు. టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, పెదపూడి నాగేశ్వరరావు, పరసా సుబ్రహ్మణ్యం, ఉప్పలపాటి అనిల్‌కుమార్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జోగి శ్రీనివాసరావు, ఏపీఎం కాటూరి వీరవసంతరావు, కురుమద్దాలి సర్పంచ్ కొసరాజు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌కు సహకరించాలి

పెదపారుపూడి : బహిరంగ మలవిసర్జన ఓడీఎఫ్‌కు గ్రామస్థులందరూ సహకరించి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తహసీల్దార్ ఆదిల్ అన్నారు. వెంట్రప్రగడలో మరుగుదొడ్ల నిర్మాణాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆదిల్ మాట్లాడుతూ గ్రామంలో 350 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేయాల్సిఉండగా ఇప్పటికీ 200 పూర్తియ్యాయన్నారు. మిగిలిన వాటిని త్వరగా పూర్తిచేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శి పిచ్చియ్య, వీఆర్వో ప్రసాద్, బీసీ శ్రీనివాసరావు, వీఆర్‌ఏ రాధా తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో సినిమాలు

శివరామ: జయ జానకిరామ
గగన్‌మహల్: పటేల్ ఎస్సైఆర్ నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు ఏరోజుకారోజు, ఫోన్:254333 సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 39.00, వంగ 24.00, బెండ 18.00, పచ్చిమిర్చి 26.00, కాకర 15.00, బీర 12.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 20.00, క్యారెట్ 57.00, దొండ 16.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 18.00, దోస 14.00, సొర 6/5.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్ల హైబ్రిడ్ 22.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

ప్రయివేటు వ్యక్తులకు వరం.. ఉచిత ఇసుక విధానం

తోట్లవల్లూరు : ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నప్పటికీ కొన్ని లోపాలు ప్రయివేటు వ్యక్తులకు వరంగా మారాయి. అవి లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకునేందుకు మార్గం కల్పిస్తున్నాయి.

మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీ గతంలో మూడు నెలలు నిర్వహించారు. రెండోసారి మంగళవారం ఉచిత ఇసుక క్వారీని ఎమ్మెల్యే కల్పన ప్రారంభించారు. కరకట్ట నుంచి ఇసుక లోడింగ్ చేసే క్వారీ వరకు మూడున్నర కిలోమీటర్ల రహదారి ఉంది. ఇది పూర్తిగా ధ్వంసమైంది.



క్వారీకి వెళ్ళే రహదారి



రొయ్యూరు క్వారీలో ఇసుక లోడింగ్

ట్రాక్టర్లు నడవాలంటే ఎంతో కష్టంగా ఉంటోంది. ప్రభుత్వం రహదారి అబివృద్ధి వైపు దృష్టిసారించలేదు. ప్రయివేటు వ్యక్తులే ముందుకు రావాల్సిన పరిస్థితి. మంగళవారం రెండో విడత క్వారీ పునఃప్రారంభం కావటంతో ప్రయివేటు వ్యక్తులు రహదారి అభివృద్ధికి గ్రావెల్ తోలారు. కార్మికులు ఇసుక లోడింగ్‌కు రూ.300తోపాటు రహదారి అభివృద్ధి పేరుతో ఒక్కో ట్రాక్టర్ నుంచి మరో రూ.100 వసూలు చేస్తున్నారు. ఈ రహదారిని ప్రభుత్వం అభివృద్ధి చేసే అవకాశం లేకపోవటంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక ప్రయివేటు వ్యక్తికి రహదారి అభివృద్ధి బాధ్యతను అప్పగించాల్సి వస్తోందని చెపుతున్నారు. అదనంగా వసూలు చేసి వంద రూపాయలు వినియోగదారులపై ఆభారం పడుతుందని పలువురు అంటున్నారు.

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సోం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి
2) బి	9) డి	16) ఎ
3) సి	10) డి	17) సి
4) సి	11) ఎ	18) ఎ
5) సి	12) సి	19) ఎ
6) బి	13) డి	20) సి
7) ఎ	14) బి	21) బి

22) డి	31) బి	40) డి
23) సి	32) బి	41) ఎ
24) సి	33) డి	42) ఎ
25) ఎ	34) ఎ	43) బి
26) బి	35) బి	44) సి
27) డి	36) సి	45) సి
28) బి	37) ఎ	46) సి
29) ఎ	38) సి	47) ఎ
30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఎమ్మెల్యే కల్పన జన్మదిన వేడుకలు నేడు

పామర్రు : ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన జన్మదిన వేడుకలు ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బుధవారం నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, పెదపూడి నాగేశ్వరరావు తెలిపారు. పామర్రు నియోజకవర్గంలోనిటీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు. ఎమ్మెల్యే కల్పన సమక్షంలో కేకు కటింగ్, అభినందన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

లక్ష్యానికి దూరంగా 'పొలం పిలుస్తోంది'

● రైతుల్లో చైతన్యానికి వివిధ శాఖలు హాజరుకావాలి ● కేవలం వ్యవసాయశాఖతో సరి

పెదపారుపూడి: సాంకేతికతను అందిపుచ్చుకుని ఎప్పటికప్పుడు రైతులకు అన్ని విధాలుగా చైతన్యపరచడం కోసం ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న 7మిషన్‌లలో పొలం పిలుస్తోందికి మొదటి స్థానం కేటాయించింది. అలాంటి ఈ కార్యక్రమానికి రైతులను చైతన్యపరచడం కోసం, వ్యవసాయంలో మెలకువలకు తెలియజేయడం కోసం వివిధ శాఖల హాజరవ్వాల్సి ఉన్నా వ్యవసాయ శాఖ మాత్రమే హాజరవుతోంది. మిగిలిన శాఖలు హాజరు కాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్, పట్టుపరిశ్రమ, పశుసంవర్ధకశాఖ, పాల ఉత్పత్తిదారుల సంఘం, ఫిషరీస్, చెరుకు పరిశోధన సంస్థ, యూనివర్సిటీ సైంటిస్టులు, వ్యవసాయశాఖ వంటి శాఖలు కార్యక్రమానికి హాజరవ్వాల్సి ఉంది. మండలంలో జరిగే పొలం పిలుస్తోందికి ఏ ఒక్క శాఖ హాజరవ్వడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి అన్ని శాఖలు హారయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.


రైతులు లేక వెల వెలబోతున్న గ్రామసభ

పెదపారుపూడి, ఈదులమద్దాలి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. గ్రామసభకు రైతులు హాజరు కాకపోవడంతో వ్యవసాయ అధికారులు రైతుల ఇళ్లకెళ్లి పిలుచుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామానికి 8 గంటలకే అధికారులు రావాల్సి ఉన్నా 11 గంటల వరకు రావడంలేదంటున్నారు. ఉదయం పంటపొలాలను పరిశీలించి ఆ తరువాత నిర్వహించే గ్రామసభల్లో రైతుల సమస్యలపై సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన అధికారులు కేవలం గ్రామ సభలు పెట్టి తూతూ మంత్రంగా ముగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. శాస్త్రవేత్తల సమక్షంలో రైతులకు నూతన సాంకేతిక విధానాన్ని తెలియజేయాలని, అలాగే రసాయనిక ఎరువులను తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మరలేలా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖపై ఉంది.

గ్రామాల్లో అలా జరగడంలేదని ఆరోపణలున్నాయి. కలెక్టర్ లక్ష్మీకాంతం పెదపారుపూడి మండలంపై ప్రత్యేక దృష్టిసారించినా వ్యవసాయ శాఖలో మాత్రం మార్పు రాకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చే కార్యక్రమాలు చిత్తశుద్ధితో నిర్వహించాలని పులువురు కోరుతున్నారు.

కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పామర్రు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా ఇస్తున్న కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ మల్టీపుల్ డిస్ట్రిక్ట్ జీఎంటీ కో ఆర్డినేటర్ అంబటి సుధాకరరెడ్డి అన్నారు. లయన్స్ సేవా భవనంలో మహిళలకు కుట్టు శిక్షణను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా జీఎంటీ కో ఆర్డినేటర్ డి. శ్రీశాంతి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు కష్టపడితేనే ఆర్థికంగా అభివృద్ధి చెందగలరన్నారు. స్వయంఉపాధి ద్వారా మరికొందరికి ఉద్యోగావకాశాలు కల్పించవచ్చన్నారు. పామర్రు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.వి.అప్పారావు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ప్రతినెలా ఒక రోజు పేదలకు అన్నదానం చేస్తున్నామన్నారు. అధ్యక్షుడు గంగాధరరావు, రీజియన్ 3 ఆర్‌సి జయలలిత, జోన్ ఛైర్మన్ కూనపరెడ్డి చంద్రశేఖర్, కేబినేట్ డిసి తోట రమేష్, బైసాని నాగేశ్వరరావు, లంకపల్లి శ్రీనివాసరావు, బొప్పన స్వర్ణలత, లంకపల్లి అనూరాధ పాల్గొన్నారు.

60 మంది మహిళలకు రెండు బ్యాచ్‌లుగా 3నెలలు శిక్షణ ఇవ్వనున్నామని శిక్షకురాలు కాకర్ల శ్రీరామకుమారి తెలిపారు. జడ్.సి.సుధా, డి.శ్రీశాంతి మూడు కుట్టుమిషన్లను శిక్షణ నిమిత్తం అందజేశారు. శిక్షణలో నైపుణ్యం ప్రదర్శించిన వారికి ఉచితంగా రెండు కుట్టుమిషన్లు అందజేస్తామని కూనపరెడ్డి చంద్రశేఖర్, తోట రమేష్ ప్రకటించారు.


కుట్టుశిక్షణను ప్రారంభిస్తున్న సుధాకరరెడ్డి


వేల్పూరులో మాట్లాడుతున్న ఏవో సౌజన్య

జింకుధాతు లోపాన్ని నివారించండి : ఏవో

పమిడిముక్కల: వేల్పూరు, ఐనంపూడి తదితర గ్రామాల్లో జింకుధాతు లోపం కన్పిస్తోందని, దీని నివారణా చర్యలు వెంటనే తీసికోవాలని మండల వ్యవసాయ అధికారి సి.హెచ్.సౌజన్య అన్నారు. వేల్పూరు, ఐనంపూడి గ్రామాల్లో మంగళవారం సర్పంచ్‌లు తిరుమలశెట్టి బోసుబాబు, నాగమునేంద్రరావు అధ్యక్షతన పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ జింకు ధాతు లోపాన్ని నివారించేందుకు లీటరు నీటికి 2గ్రాములు జింకు సల్ఫేట్‌ను కలిపి పైరు పూర్తిగా తడిచేలా వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. పంట రుణం కావలసిని రైతులు గ్రూపులుగా ఏర్పడాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో కనుమూరి లక్ష్మణరావు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

కలుపు నివారణతో అధిక దిగుబడులు

కూచిపూడి : కలుపు నివారణతో అధిక దిగుబడులు సాధించవచ్చునని విజయవాడ రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ రత్నశ్రీ అన్నారు. సమగ్ర కలుపు యాజమాన్యంపై ఆవిరిపూడిలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వరిలో చీడ, పీడలు పెంపొందించేందుకు కలుపు మొక్కలు రైతులకు ఇబ్బందిగా మారతాయన్నారు. రసాయనాలతో కలుపును నివారించవచ్చునని తెలిపారు. కలుపు నివారణకు రసాయనక మందులు వాడిన అనంతరం పంట ఎర్రబడి పెరుగుదల ఆగిన సమయంలో యూరియా ద్రావకాన్ని పిచికారి చేయాలన్నారు. కలుపు నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏడీఏ రత్నశ్రీ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు మోహనరావు, ఏవో శివప్రసాద్, ఎంపీఈవో రాజు తదితరులు పాల్గొన్నారు.

గురజాడలో అంగన్‌వాడీ కేంద్రాలకు నగదు అందజేత

గురజాడ (పమిడిముక్కల): ప్రభుత్వం అన్న అమృతహస్తం పథకంలో భాగంగా మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక్కో కేంద్రానికి రూ. 5వేలు చొప్పున సర్పంచ్ రాజులపాటి వెంకటరమణ నగదు అందజేశారు.

సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి మీ భూమి

పామర్రు : రైతు సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ శాఖ మీ ఇంటికి మీ భూమి నిర్వహిస్తోందని ప్రత్యేకాధికారి రాజబాబు అన్నారు. విష్ణాలయం కల్యాణ మండపములో గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ ఎం.పద్మాకుమారి మాట్లాడుతూ రెండు విడతలుగా నిర్వహించిన కార్యక్రమాల్లో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. అడంగళ్ళలో మార్పులకు సరైన పత్రాలు సమర్పిస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రత్యేక ఏర్పాటు చేసిన కౌంటర్లో రైతుల నుంచి సిబ్బంది అభ్యంతరాలను స్వీకరించారు. ఎంపీడీవో జానకిదేవి, సర్పంచ్ డి.రోహిణి, సూపరింటెండెంట్ నాగభూషణం, సర్వేయర్ మధుసూదనరావు, ఆర్ఐ అనంద్‌కుమార్, వీఆర్వోలు లంకా మీనా, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

123 అర్జీలు అందజేత

పమిడిముక్కల: మీఇంటికి మీభూమి గ్రామసభల్లో రైతులు 123 అర్జీలను అధికారులకు అందజేశారు. ఐనపూరు, కూడేరు, చెన్నూరువారిపాలెం గ్రామాల్లో మంగళవారం మీఇంటికి మీభూమి గ్రామ సభలు జరిగాయి. ఐనపూరులో 75, కూడేరులో 94, చెన్నూరివారిపాలెంలో 4 అర్జీలు వచ్చినట్టు ఆర్ఐ పద్మప్రియ తెలిపారు. మండల సర్వేయర్ హుమాయూన్‌బేగ్, వీఆర్వో చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపి

పెదపారుపూడి: ఫిజియోథెరపి క్యాంప్‌లను సద్వినియోగం చేసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అంగవైకల్యం కలిగిన 10 మంది చిన్నారులకు శ్యాంప్రసాద్ ఫిజియోథెరపి చేశారు. ఐఈఆర్‌టీ హరిబాబు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం నేడు

పెదపారుపూడిలోని జడ్పీ హైస్కూల్‌లో బుధవారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యలమర్రు సర్పంచ్ సూరపనేని వెంకటసత్యనారాయణ తెలిపారు. యలమర్రు టీడీపీ కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

దోమల మందు పిచికారి



పంచాయతీ పరిధిలో దోమల నివారణకు మందును పిచికారి చేస్తున్నట్లు సర్పంచ్ నాదెళ్ల శశికళ తెలిపారు. పంచాయతీ సిబ్బంది గుర్రాలంక, లింగమూర్తి బజారులో దోమల మందును పిచికారి చేశారు. డ్రెయిన్‌లు, పచ్చికపైన, ఇళ్ల ఖాళీ ఆవరణలో, మురుగునీటి ప్రాంతాల్లో స్ప్రేయర్‌తో మందును పిచికారి చేశారు. - **పమిడిముక్కల**

మట్టి గణపతినే పూజిద్దాం

పామర్రు: మట్టి గణపతినే పూజించి కాలుష్య నివారణకు సహకరిద్దామంటూ మంగళవారం పామర్రు కేఆర్‌ఆర్ జడ్పీ హైస్కూల్లో కళాజాత ఇచ్చారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విభూతి బ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ వీధినాటకాన్ని ప్రదర్శించింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలు, కరగని రంగులు, ఇనుము, పాదరసం, క్రోమియం, సీసం, లెడ్ వంటి విషపూరిత రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలు నిమజ్జనం చేయడంతో నీరు కలుషిత మవుతుందన్నారు. కళాకారులు వి.లోవరాజు, వై.చిరంజీవి, వి.జయశంకర్, వి. సాయిశంకర్, ఉపాధ్యాయ కార్యదర్శి జవహర్‌బాబు పాల్గొన్నారు.


పామర్రు హైస్కూల్లో ప్రదర్శన ఇస్తున్న కళాజాత సభ్యులు

సినిమాలు

కమల : జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ : లై
సాయికృప : నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం : రూ. 29,950 (24 క్యారెట్లు-10గ్రా)
: రూ. 27,554 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి : రూ.40,250 (కేజీ)

నత్తనడకన ఎత్తిపోతల పనులు

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని ఎత్తిపోతల పథకాల పనులు నత్తనడకన సాగడంతో ఆయా పథకాల కింద ఉన్న రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ పథకాల పనులు ఎక్కడివి అక్కడ ఉండటంతో వాటిపై ఆశలు వదులుకున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి బోరులు మోటార్ పంపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. అవకాశం లేని ప్రాంతాలలో అద్దెకు ట్యాంకర్లు తీసుకుని మొక్కలు నాటుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలకు కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నా క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, దృష్టి సారించకపోవడంపై రైతులు అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు. ఇటీవల ప్రభుత్వం వేదాద్రి ఫేజ్-2, ధర్మవరప్పాడుతండా, రావిరాల తదితర గ్రామాల్లోని ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయించినప్పటికీ అటు పాలకులు, ఇటు ఉద్యోగులు అ పనులు పూర్తి చేయించడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికార పార్టీ కార్యకర్తలు మాత్రం ఈ ఎత్తిపోతల పథకాలను త్వరగా పూర్తిచేయకపోతే వచ్చే ఎన్నికలలో ఆయా గ్రామాల్లో రైతులల్లో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సత్వరం ప్రజాప్రతినిధులు స్పందించి పనులు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.


వేదాద్రిలో బోరు ఏర్పాటు చేసుకుంటున్న రైతులు


ధర్మవరప్పాడుతండాలో ట్యాంకర్లతో నీరు తెచ్చుకుని మొక్కలు వేస్తున్న రైతులు

పోలీసుల అనుమతి తప్పనిసరి



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో వినాయక పందిళ్లను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి తెలిపారు. ఆ మేరకు మంగళవారం గ్రామాల్లో మైకుల ద్వారా ప్రచారం చేయించారు.
- జగ్గయ్యపేటరూరల్

ఎన్నికల ప్రచారంలో ఉదయభాను, రక్షణనిధి

జగ్గయ్యపేట: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను కోరారు. కాకినాడలో మంగళవారం పలు వార్డుల్లో వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీని ఓడించి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ప్రచారంలో తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో కె.అగ్రహారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంపెనీ వైద్యాధికారి కేశవప్రసాద్ 90 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సర్పంచ్ ఐదుమళ్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.
- జగ్గయ్యపేటరూరల్

రోహన్ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో....



విశ్వభారతి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక రోహన్ మల్టీ స్పెషాలిటి డెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. దంత సంరక్షణపై డాక్టర్ సంజయ్‌కృష్ణ అవగాహన కలిగించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జె.తిరుపతిరావు పర్యవేక్షించారు. - జగ్గయ్యపేట

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

జగ్గయ్యపేట: బైక్‌పై వెళ్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని బండిపాలెం గ్రామ నివాసి ఒంటిపులి నరసింహారావు కుటుంబానికి చంద్రన్నబీమా పథకం కింద మంజూరైన రూ.5లక్షల పరిహారాన్ని ఎమ్మెల్యే సోదరుడు, వ్యాపారవేత్త శ్రీరాం సాయిప్రసాద్ మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మృతుడి తండ్రి చెన్నయ్యకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ నేతలు కె.రమేష్, టి.శివరామ్, జె.శేషగిరి, జె.సత్యం, జి.నరేంద్ర, బి.కృష్ణ పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సోదరుడు సాయిప్రసాద్

ప్రభుత్వ నిర్ణయం... అక్రమార్కులకు వరం


ట్రాక్టర్ రశీదులను పరిశీలిస్తున్న వీఆర్వో



కర్మాగారం పేరుతో ఉన్న రశీదు

జగ్గయ్యపేటరూరల్: మీ సేవలో డబ్బులు చెల్లించి ఉచిత ఇసుక తరలింపునకు ప్రభుత్వం కొత్తగా తీసుకున్న నిర్ణయం అక్రమార్కులకు వరంగా మారుతుందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రభుత్వం ప్రయోజిత పథకాల నిర్మాణాల కోసం అందుబాటులో ఉన్న క్వారీల నుంచి ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతులు మంజూరు చేసింది. మండలంలోని వేదాద్రి, రావిరాల ఇసుక క్వారీలకు ప్రభుత్వ అనుమతి లేనప్పటికీ మండల అధికారులు అక్కడి నుంచి ఇసుక తరలింపునకు కూపన్లు లబ్ధిదారులకు అందచేసే విషయంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. లబ్ధిదారుల కంటే ముందే ట్రాక్టర్ యాజమానులకే స్లిపులు ఇచ్చారు. మండల పరిధిలోని ఒక కర్మాగారానికి సోమవారం ఉచిత ఇసుక తరలించేందుకు నిబంధనలు తొక్కి వందలాదిగా కూపన్లు ఇచ్చారు. దాన్ని ఆసరా చేసుకున్న ట్రాక్టర్ యజమానులు ఒక కూపన్‌కు ఒక ట్రిప్పు తోలాల్సి ఉన్నప్పటికీ పట్టించుకునే వారు లేకపోవడంతో ఒకే స్లిపు మీద ఐదు నుంచి ఆరు ట్రిప్పులు ఇసుక తరలించారు. పెద్దయెత్తున ట్రాక్టర్లు తిరగడంపై సమాచారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది ట్రాక్టర్ల వద్ద ఉన్న స్లిప్పులను పరిశీలించగా అవి అన్ని ముక్త్యాల సమీపంలోని ఒక కర్మాగారానికి తోలుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. దీనిపై ఎంపీడీవో ప్రసాద్‌ను వివరణ కోరగా నేటి నుంచి కూపనులు నిలిపివేశామని, అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం నిబంధల మేరకు మీ సేవలో నగదు చెల్లించి ఇసుక తోలుకోవాలని సూచించారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

వత్సవాయి: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి చేపట్టే మిలియన్ మార్చ్ వాల్‌పోస్టర్లను ఉపాధ్యాయ సంఘ నాయకులు పీడీఎల్ నరసింహారావు మంగళవారం, భీమవరం జడ్పీహెచ్ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు అజ్మీరు శ్రీనివాసరావు, ఎస్‌కె హుస్సేన్, ఆనంద్, రవి, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.


సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా సాయిప్రసాద్ జన్మదినోత్సవం

జగ్గయ్యపేట: ఎమ్మెల్యే సోదరుడు, వ్యాపారవేత్త శ్రీరాం సాయిప్రసాద్ జన్మదినోత్సవాన్ని అభిమానులు, టీడీపీ కార్యకర్తలు మంగళవారం నిర్వహించారు. జగ్గయ్యపేట ఏఎంసీ డైరెక్టర్ నూకల బాలకృష్ణ, ఆర్యవైశ్య యువజన సంఘం జాయింట్ సెక్రటరీ పబ్బిశెట్టి బాబ్జీ తదితరులు సాయితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు.

సీఐ నాయుడు శుభాకాంక్షలు

జగ్గయ్యపేట: ప్రముఖ వ్యాపారవేత్త, ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాం సాయిప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు స్థానిక శ్రీలక్ష్మీ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో జరిగాయి. జగ్గయ్యపేట సీఐ వి.వి.వి.ఎల్.నాయుడు, కౌన్సిలర్ చారుగుండ్ల కొండా, జిల్లా ఆర్యవైశ్య సంఘం నేత కొత్తా పురుషోత్తం, వాసవీ క్లబ్ అధ్యక్షుడు సీఎస్సార్ ప్రసాద్, కోశాధికారి కొత్తా సురేష్ సాయితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.


సాయికి స్వీటు తినిపించి శుభాకాంక్షలు చెబుతున్న ఏఎంసీ డైరెక్టర్ బాలకృష్ణ, బాబ్జీలు


సాయిప్రసాద్‌తో కేక్ కట్ చేయిస్తున్న సీఐ నాయుడు

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	15.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	16.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	17.8.17 వరకు	08654 - 225666	9848824365

దమ్ము ట్రాక్టర్లతో ఇక్కట్లు

రహదారుల ధ్వంసంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



అనిగండ్లపాడులో దమ్ముచక్రాలతో ట్రాక్టర్ నడుపుతున్న రైతు



దమ్ము చక్రాల ట్రాక్టర్ వల్ల ధ్వంసమైన అనిగండ్లపాడు శివాపురం రహదారి



అనిగండ్లపాడులో పాడైపోయిన ఊరు ముందు రోడ్డు

పెనుగంచిప్రోలు: దమ్ము చక్రాలతో ట్రాక్టర్‌లను రోడ్లపై తిప్పడం వల్ల రహదారులు పాడై పోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దమ్ము చక్రాలను దమ్ము చేసే మాగాణి పొలంవద్దకు వెళ్లిన తరువాత ఆ చక్రాలను తగిలించుకుని దమ్ము చేసు కోవాలి అయితే ట్రాక్టర్ డ్రైవర్‌ల అశ్రద్ధ వల్ల ఇళ్లవద్దనే దమ్ము చక్రాలను తగిలించుకుని మాగాణి పొలాలకు వెళ్లడంతో లక్షలాది రూపాయలతో వేసిన రహదారులు తక్కువ కాలంలోనే పాడైపోతున్నాయి. ఒకరిద్దరు ట్రాక్టర్ డ్రైవర్లు చేసిన తప్పుకు లక్షలాది రూపాయలతో వేసిన తారురోడ్లు ధ్వంసమై పోతున్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడటంతోపాటు రహదారుల మరమ్మతులకు ఆర్‌అండ్‌బి శాఖపై అదనపు భారం పడుతుంది. ఇప్పటికైనా ట్రాక్టర్ డ్రైవర్లు దమ్ము చక్రాల తో ట్రాక్టర్‌లను రహదారులపై నడపవద్దని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎస్సై అవినాష్ మాట్లా డుతూ దమ్ము చక్రాలతో రహదారులపై ట్రాక్టర్లు నడిపితే సంబంధిత యజమాని, డ్రైవర్‌లపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ముచ్చింతాల గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్‌లపైకేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సీపీఎస్ రద్దే అంతిమ లక్ష్యం

సెప్టెంబర్ 1న మిలియన్ మార్చ్



మిలియన్ మార్చ్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



గండ్రాయి స్కూల్ కాంప్లెక్స్ వద్ద సీపీఎస్ ఉద్యోగులు...



జగ్గయ్యపేట స్కూల్ కాంప్లెక్స్ వద్ద వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కౌన్సిలర్ టీఎల్ నరసింహారావు తదితరులు

జగ్గయ్యపేట/జగ్గయ్యపేట రూరల్: సీపీఎస్ విధానం రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కౌన్సిలర్ టి.ఎల్.నరసింహారావు పిలుపు నిచ్చారు. జగ్గయ్యపేట, గండ్రాయి స్కూల్ కాంప్లెక్స్‌ల్లో మంగళవారం జరుగుతున్న ప్రాథమిక ఉపాధ్యాయుల టెలి కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమం విరామ సమయంలో మిలియన్ మార్చ్ చేయాల్సిన ఆవశ్యకతను ఉపాధ్యాయులకు టీఎల్ వివరించి, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు ఎం.నరసింహారావు, సీహెచ్ వెంకటేశ్వరరావు, ఇందిర, ఉపాధ్యాయులు నరసింహారావు, అరుణ, రమేష్, రాంబాబు, రమాదేవి, రాంప్రసాద్, మాధవి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

● సీపీఎస్ విధానం రద్దుకై సెప్టెంబర్ ఒకటవ తేదీన నిర్వహించ తలపెట్టిన మిలియన్ మార్చ్ శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ పలువురు ఉద్యోగులు మంగళవారం పెనుగంచిప్రోలులో ప్రచారం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తహసీల్దార్ కార్యాలయంతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల వద్ద సీపీఎస్ నాయకులు మర్రి ప్రభాకరరావు, ముప్పాళ్ల శ్రీను, వేగినాటి వెంకటేశ్వర్లు, రాము పాల్గొన్నారు. -పెనుగంచిప్రోలు



రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 39, వంగ 26, వంగ (గుండ్రం)22, బెండ 16, పచ్చిమిర్చి 19, బజ్జిమిర్చి 22, కాకర 14, బీర 15, క్యాబేజి 20, క్యారెట్ 45, దొండ 20, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు, 20, దోస 12, సొర 7/6, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 38/28, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు2.50, కంద 25, బీట్‌రూట్ 22, కీర దోస 20, ఫ్రెంచ్ బీన్స్ 58, కాప్సికం 47, బఠాణి కాయలు--, ఆకాకర 130, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 26, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 16/14, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 12/6 పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ --, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) -- కోడిగుడ్డు -1 రూ.3.85

రహదారి విస్తరణ పనుల పరిశీలన

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు ప్రధాన రహదారిలో జరుగుతున్న రోడ్డు విస్త రణ పనులను ఆర్‌అండ్‌బీ డీఈ సత్యనారాయణరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి విస్తరణ పనులు త్వరగా జరిగేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

ఆహార సలహా కమిటీ సమావేశం రేపు

వత్సవాయి : ఆహార సలహా కమిటీ సమావేశాన్ని ఈ నెల 24న తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు. రేషన్ షాపు డీలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

అధికారుల అనుమతి తీసుకోవాలి



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న తహసీల్దార్ నాగేశ్వరరావు

పెనుగంచిప్రోలు: వినాయక చవితి పందిళ్లు వేసేవారు తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలని తహసీల్దార్ కె. నాగేశ్వరరావు పేర్కొన్నారు. జగ్గయ్యపేట గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి మేరకు తహసీల్దార్ మంగళవారం తన కార్యాలయంలో ఎస్సై అవినాష్‌తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను నిర్వహించాల్సిన వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసి తగిన అనుమతి పొందాలని, కమిటీ సభ్యుల పేర్లను తమకు తెలియజేయాలని, డీజేలను పరిమితికి మించి సౌండ్ పెడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. సమావేశంలో వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని మట్టి విగ్రహాలనే వాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

డీఎం వైఖరి మార్చుకోవాలి: ఈయూ

జగ్గయ్యపేట: కార్మికుల పట్ల డీఎం వైఖరి మార్చుకోవాలని ఎంప్లాయీస్ యూనియన్ నేతలు కేవీ కృష్ణారావు, పీ.శ్రీనివాస రావులు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసి డిపో గేటు వద్ద మంగళ వారం ఈయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. చట్ట విరుద్ధం గా విజయవాడ డ్యూటీ ఆఫ్ చార్ట్‌ను రద్దు చేయాలని, విజయవాడ సెక్టార్ డ్యూటీలను డ్యూటీఆఫ్‌లుగా మార్చటంపై కార్మిక నేతలు అభ్యంతరం తెలిపారు. సర్వీసులకు తగ్గట్టు టిమ్స్‌ను, టికెట్ రోల్స్‌ను అందజేయాలని, కండక్టర్, డ్రైవర్ చార్ట్‌లను భర్తీ చేయాలని, డిపోలో కొత్త సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరారు.



ఆర్టీసి డిపో గేటు ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనదీ?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలు వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనదీ?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న దార్శనికుడు, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్‌ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్‌ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమ తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఎ/ ఎంసిఎ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

భారీ ఫ్లైయాష్ ట్యాంకరు తొలగింపు

విజయవాడ నుంచి హైదరాబాదు వెళ్లే మార్గంలో కంచికచర్ల - కీసర గ్రామాల మధ్య రెండు రోజుల క్రితం పల్టీ కొట్టిన భారీ ఫ్లైయాష్ ట్యాంకరును ఎట్టకేలకు మంగళవారం పైకి లేపారు. నాలుగు భారీ క్రేన్లతో ట్యాంకరును పైకిలేపి రోడ్డు మీదకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఈరూటులో కొద్దిసేపు ట్రాఫిక్ నిలిపివేశారు. **(కంచికచర్ల)**



భూ సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి మీ భూమి'

కంచికచర్ల: మీ ఇంటికి మీ భూమి వల్ల భూ సమస్యలు తరితగతిన పరిష్కారం అవుతున్నాయని తహసీల్దార్ విజయకుమార్ చెప్పారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ వెబ్ ల్యాండ్‌లో పేర్లు తప్పులు, విస్తీర్ణంలో తేడాలు, పాసుపుస్తకాల్లో తప్పులు తదితర భూ సమస్యల పరిష్కారానికి రైతులు ఆర్జీలు అందజేయాలన్నారు. పలువురి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. భూ వివాదాలకు సంబంధించి మొత్తం ఆరు ఆర్జీలు వచ్చాయి. ఈ సభలో సర్పంచ్ గద్దె ప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మి నారాయణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు నన్నపనేని నరసింహారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లాడి కోటేశ్వరరావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేమా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

● **నందిగామ:** రైతుల దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం మీఇంటికి మీభూమి చేపట్టిందని తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో 22 దరఖాస్తులు అందజేశారు. జొన్నలగడ్డ గ్రామంలో 9, రామిరెడ్డి పల్లి గ్రామంలో 13 దరఖాస్తులు అందాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఈ పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు అబ్బూరి నాగమణి, లగడపాటి పుష్పరేణి, ఎంపీటీసీ సభ్యురాలు లగడపాటి సువర్చల, నాయకులు అబ్బూరి వెంకటేశ్వరరావు, లగడపాటి బాబి, పుల్లారావు, ఆర్ఐ జె.వెకంటేశ్వరరావు, సర్వేయర్ బస్వేశ్వరరావు తదితరులు పాలొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయకుమార్



మిర్చి కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు

మిర్చి కొనుగోళ్ల పరిశీలన

నందిగామ: నందిగామ మార్కెట్ యార్డులో 37 వందల టిక్కీల మిర్చిని కొనుగోలు చేశారు. మంగళవారం జరిగిన వేలంలో అత్యధికంగా 78 వందల ధర లభించగా, అత్యల్పంగా 37 వందల రూపాయల ధర లభించింది. ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు కొనుగోళ్లు జరిగిన తీరును పరిశీలించారు. ఈకార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.



పరామర్శ

జ్వరాలతో బాధపడుతున్న పలువురిని మంగళ వారం ఎంపీపీ వేల్పుల ప్రశాంతి పరామర్శించారు. విజృంభించిన వైరల్ జ్వరాలపై 'పల్లెలు మూలుగుతున్నాయి' అంటూ ఆంధ్ర జ్యోతిలో వచ్చిన కథనానికి ఎంపీపీ ప్రశాంతి స్పందించారు. జ్వరాల బాధపడుతున్న రోగుల వివరాలు సేకరించారు. విజయ వాడలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం లోపం లేకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా పంచా యతీ కార్యదర్శులను ఆదేశించామన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధి కారుల్లో కూడా కదలిక వచ్చింది. రోగుల వివరాలు సేకరిస్తున్నారు. **- కంచికచర్ల**

ఎన్జీవో నాయకుల హర్షం



కాంట్రాక్టు ఉద్యోగుల వయో పరిమితిని పెంచటం, ఇంటర్ పూర్తిచేసిన వారికి కూడా కారుణ్య నియామకాల్లో అవకాశం కల్పించేవిధంగా నిబంధనలు సడలించటం పట్ల స్థానిక ఎన్జీవో నాయకులు హర్షం వెలిబుచ్చారు. మంగళవారం సమావేశమైన కంచిక చర్ల తాలూకా ఎన్జీవోస్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదలచేసిన జీవోల గురించి విపులంగా చర్చించారు. ఉద్యోగులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటూ పలు జీవోలు విడుదల చేయటం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకు, ఏపీ ఎన్‌జీవోస్ అధ్యక్షుడు పి.అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌లకు కృత జ్ఞతలు తెలిపారు.

- కంచికచర్ల

ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు

● **తహసీల్దార్ రామకృష్ణ**

నందిగామ: ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని, గృహ అవసరాలకు, అభివృద్ధి పనులకు ఇసుక అవసరమైన వారు సర్టిఫికెట్లు తీసుకోవాలని తహసీల్దార్ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గృహ అవసరాలకు ఇసుక కావల్సిన వారి కోసం కంచల నుంచి రవాణా చేసుకొనే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అయితే విధిగా ఆప్రాంత వీఆర్వో నుంచి సర్టిఫికెట్ పొందాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు ఇసుక కావల్సిన వారు సంబంధిత ఇంజనీర్ నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకురావాలన్నారు. కంచల నుంచి నందిగామ పట్టణానికి ఇసుక తోలుతున్న ట్రాక్టర్ యజమానులు వ్యాపారం చేస్తు న్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు.



చిరు అభిమానుల రక్తదానం

ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా మంగళవారం కంచికచర్లలో చిరంజీవి అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు మాట్లాడుతూ, రక్తదానం ప్రాముఖ్యత గురించి వివరించారు. రక్తం దానం చేసేవారు, ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడే ప్రాణదాతలని పేర్కొన్నారు. మొత్తం 135 మంది చిరంజీవి అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి బర్త్‌డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. **- కంచికచర్ల**



నందిగామ పట్టణంలో మంగళవారం భారీ వర్షం పడింది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతం కావడంతో చీకట్లు కమ్మాయి. వర్షంతో రోడ్లన్నీ జలయమమయ్యాయి. మెయిన్ బజార్ కాలువను తలపించింది. **- నందిగామ**

ఆర్‌టీఏ కార్యాలయంలో ఎల్‌ఎల్‌ఆర్ మేళా రేపు

నందిగామ: రోడ్డు భద్రతను దృష్టిలో పెట్టుకొని ఆటోడ్రైవర్లకు ఆటో ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ జారీ చేసేందుకు ఈనెల 24న నందిగామ ఆర్‌టీఏ కార్యాలయంలో ఎల్‌ఎల్‌ఆర్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్‌టీవో డి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల వయస్సు నిండడంతో పాటు నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌లో ఒక సంవత్సరం అనుభవం కలిగియుండాలన్నారు. ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ కావాలని అందుబాటులో లేని స్వీయ ధ్రువీకరణ పత్రం ఇచ్చినా ఫర్వాలేదని తెలిపారు. ఒరిజనల్ డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు ఫొటో, మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకురావాలని కోరారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఎల్‌ఎల్‌ఆర్ పొందాలన్నారు.

కొనసాగుతున్న గ్రామీణ డాక్ సేవక్‌ల సమ్మె

కంచికచర్ల: తమ డిమాండ్ల సాధనకు గ్రామీణ ప్రాంతాల్లోని తపాలాశాఖ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. ఉద్యోగుల సమ్మె వల్ల గ్రామాల్లో తపాలా సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పలు గ్రామాల్లో ప్రజలకు పోస్టాఫీసుల్లో సేవింగ్స్ ఖాతాలు ఉన్నాయి. నగదు జమ చేయటం, తీసుకోవటం చేస్తుంటారు. ప్రస్తుతం లావాదేవీలు జరగకపోవటంతో ఖాతాదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఉత్తరాల బట్వాడా పూర్తిగా స్థంభించింది. సబ్ పోస్టాఫీసులు, రెగ్యులర్ ఉద్యోగులు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే తపాలా సేవలు రెగ్యులర్‌గా నడుస్తున్నాయి. ఏడు రోజుల నుంచి సమ్మె జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాల్లో కదలిక లేదు. తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో పనిచేసే తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, పోస్టాపీసులు నడిచేలా చూడాల్సిందిగా ఖాతాదారులు, ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

భారీ ఫ్లైయాష్ ట్యాంకరు తొలగింపు

విజయవాడ నుంచి హైదరాబాదు వెళ్లే మార్గంలో కంచికచర్ల - కీసర గ్రామాల మధ్య రెండు రోజుల క్రితం పల్టీ కొట్టిన భారీ ఫ్లైయాష్ ట్యాంకరును ఎట్టకేలకు మంగళవారం పైకి లేపారు. నాలుగు భారీ క్రేన్లతో ట్యాంకరును పైకిలేపి రోడ్డు మీదకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఈరూటులో కొద్దిసేపు ట్రాఫిక్ నిలిపివేశారు. **(కంచికచర్ల)**





మిర్చి కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు

మిర్చి కొనుగోళ్ల పరిశీలన

నందిగామ: నందిగామ మార్కెట్ యార్డులో 37 వందల టిక్కీల మిర్చిని కొనుగోలు చేశారు. మంగళవారం జరిగిన వేలంలో అత్యధికంగా 78 వందల ధర లభించగా, అత్యల్పంగా 37 వందల రూపాయల ధర లభించింది. ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు కొనుగోళ్లు జరిగిన తీరును పరిశీలించారు. ఈకార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.



పరామర్శ

జ్వరాలతో బాధపడుతున్న పలువురిని మంగళ వారం ఎంపీపీ వేల్పుల ప్రశాంతి పరామర్శించారు. విజృంభించిన వైరల్ జ్వరాలపై 'పల్లెలు మూలుగుతున్నాయి' అంటూ ఆంధ్ర జ్యోతిలో వచ్చిన కథనానికి ఎంపీపీ ప్రశాంతి స్పందించారు. జ్వరాల బాధపడుతున్న రోగుల వివరాలు సేకరించారు. విజయ వాడలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం లోపం లేకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా పంచా యతీ కార్యదర్శులను ఆదేశించామన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధి కారుల్లో కూడా కదలిక వచ్చింది. రోగుల వివరాలు సేకరిస్తున్నారు. **- కంచికచర్ల**

ఎన్జీవో నాయకుల హర్షం



కాంట్రాక్టు ఉద్యోగుల వయో పరిమితిని పెంచటం, ఇంటర్ పూర్తిచేసిన వారికి కూడా కారుణ్య నియామకాల్లో అవకాశం కల్పించేవిధంగా నిబంధనలు సడలించటం పట్ల స్థానిక ఎన్జీవో నాయకులు హర్షం వెలిబుచ్చారు. మంగళవారం సమావేశమైన కంచిక చర్ల తాలూకా ఎన్జీవోస్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదలచేసిన జీవోల గురించి విపులంగా చర్చించారు. ఉద్యోగులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటూ పలు జీవోలు విడుదల చేయటం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకు, ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడు పి.అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌లకు కృత జ్ఞతలు తెలిపారు.

- కంచికచర్ల

భూ సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి మీ భూమి'

కంచికచర్ల: మీ ఇంటికి మీ భూమి వల్ల భూ సమస్యలు తరితగతిన పరిష్కారం అవుతున్నాయని తహసీల్దార్ విజయకుమార్ చెప్పారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ వెబ్ ల్యాండ్‌లో పేర్లు తప్పులు, విస్తీర్ణంలో తేడాలు, పాసుపుస్తకాల్లో తప్పులు తదితర భూ సమస్యల పరిష్కారానికి రైతులు ఆర్జీలు అందజేయాలన్నారు. పలువురి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. భూ వివాదాలకు సంబంధించి మొత్తం ఆరు ఆర్జీలు వచ్చాయి. ఈ సభలో సర్పంచ్ గద్దె ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మి నారాయణ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు నన్నపనేని నరసింహారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అల్లాడి కోటేశ్వరరావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

● **నందిగామ:** రైతుల దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం మీఇంటికి మీభూమి చేపట్టిందని తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో 22 దరఖాస్తులు అందజేశారు. జొన్నలగడ్డ గ్రామంలో 9, రామిరెడ్డి పల్లి గ్రామంలో 13 దరఖాస్తులు అందాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఈ పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు అబ్బూరి నాగమణి, లగడపాటి పుష్పరేణి, ఎంపీటీసీ సభ్యురాలు లగడపాటి సువర్చల, నాయకులు అబ్బూరి వెంక టేశ్వరరావు, లగడపాటి బాబి, పుల్లారావు, ఆర్ఐ జె.వెకంటేశ్వరరావు, సర్వేయర్ బస్వేశ్వరరావు తదితరులు పాలొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయకుమార్

ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు

● తహసీల్దార్ రామకృష్ణ

నందిగామ: ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని, గృహ అవసరాలకు, అభివృద్ధి పనులకు ఇసుక అవ సరమైన వారు సర్టిఫికెట్లు తీసుకోవాలని తహసీల్దార్ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గృహ అవసరాలకు ఇసుక కావల్సిన వారి కోసం కంచల నుంచి రవాణా చేసుకొనే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అయితే విధిగా ఆప్రాంత వీఆర్వో నుంచి సర్టిఫికెట్ పొందాల్సి ఉం దన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు ఇసుక కావల్సిన వారు సంబంధిత ఇంజనీర్ నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకు రావాలన్నారు. కంచల నుంచి నందిగామ పట్టణానికి ఇసుక తోలుతున్న ట్రాక్టర్ యజమానులు వ్యాపారం చేస్తు న్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు.



చిరు అభిమానుల రక్తదానం

ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సం దర్భంగా మంగళవారం కంచికచర్లలో చిరంజీవి అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు మాట్లాడుతూ, రక్తదానం ప్రాముఖ్యత గురించి వివరించారు. రక్తం దానం చేసేవారు, ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడే ప్రాణదాతలని పేర్కొన్నారు. మొత్తం 135 మంది చిరంజీవి అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి బర్త్‌డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. **- కంచికచర్ల**



భారీ వర్షం

నందిగామ పట్టణంలో మంగళవారం భారీ వర్షం పడింది. సాయంత్రం నాలుగు గం టల సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘామృతం కావ డంతో చీకట్లు కమ్మాయి. వర్షంతో రోడ్లన్నీ జలయమమయ్యాయి. మెయిన్ బజార్ కాలువను తలపించింది. **- నందిగామ**

ఆర్‌టీఏ కార్యాలయంలో ఎల్ఎల్ఆర్ మేళా రేపు

నందిగామ: రోడ్డు భద్రతను దృష్టిలో పెట్టుకొని ఆటోడ్రైవర్లకు ఆటో ట్రాన్స్‌పోర్టు లైసెన్స్ జారీ చేసేందుకు ఈనెల 24న నందిగామ ఆర్‌టీఏ కార్యాలయంలో ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్‌టీవో డి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల వయస్సు నిండడంతో పాటు నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌లో ఒక సంవత్సరం అనుభవం కలిగియుండాలన్నారు. ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ కావాలని అందుబాటులో లేని స్వీయ ధ్రువీకరణ పత్రం ఇచ్చినా ఫర్వాలేదని తెలిపారు. ఒరిజనల్ డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు ఫొటో, మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకురావాలని కోరారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఎల్ఎల్ఆర్ పొందాలన్నారు.

కొనసాగుతున్న గ్రామీణ డాక్ సేవక్‌ల సమ్మె

కంచికచర్ల: తమ డిమాండ్ల సాధనకు గ్రామీణ ప్రాంతాల్లోని తపాలాశాఖ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. ఉద్యోగుల సమ్మె వల్ల గ్రామాల్లో తపాలా సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పలు గ్రామాల్లో ప్రజలకు పోస్టాఫీసుల్లో సేవింగ్స్ ఖాతాలు ఉన్నాయి. నగదు జమ చేయటం, తీసుకోవటం చేస్తుంటారు. ప్రస్తుతం లావాదేవీలు జరగకపోవటంతో ఖాతాదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఉత్తరాల బట్వాడా పూర్తిగా స్తంభించింది. సబ్ పోస్టాఫీసులు, రెగ్యులర్ ఉద్యోగులు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే తపాలా సేవలు రెగ్యులర్‌గా నడుస్తున్నాయి. ఏడు రోజుల నుంచి సమ్మె జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాల్లో కదలిక లేదు. తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో పనిచేసే తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, పోస్టాపీసులు నడిచేలా చూడాల్సిందిగా ఖాతాదారులు, ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనేరాజు.. నేనే మంత్రి
విజయ : లై
మయూరి : ఆనందో బ్రహ్మ

● **కంచికచర్ల..**

పీవీఆర్ సినీప్లెక్స్ **స్క్రీన్ 1 :** నేనేరాజు నేనే మంత్రి **స్క్రీన్ 2 :** జయజానకి
శ్రీనివాస ఏసీ : ఆనందోబ్రహ్మ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	21 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	21 వరకు	275238	9848824365

పైప్‌లైన్ పనులు వేగవంతం చేయాలి

వీరులపాడు : వీరులపాడు మండలం పొన్నవరం దత్తత గ్రామాల్లో జరిగే పనులను వేగవంతం చేయాలని కేంద్రమంత్రి సుజనా చౌదరి ఓఎస్‌డి భవాని శంకర్ అధికారులకు సూచించారు. మంగళవారం పొన్నవరంలో పర్యటించిన ఆయన గ్రామంలో జరుగుతున్న ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ నెల 29న జరగాల్సిన మంత్రి పర్యటన వాయిదా పడిందన్నారు. సుజనా చౌదరి విదేశీ పర్యటన కారణంగా వాయిదా పడిందని, సెప్టెంబర్ రెండవ వారంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆయన మరికొన్ని పనులకు మంత్రి భూమి పూజ చేస్తారన్నారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన గ్రామంగా పొన్నవరంను తీర్చిదిద్దేందుకు మంత్రి ఎంతగానే కృషి చేస్తున్నారన్నారు. ఆయనతోపాటు సుజనా పౌండేషన్ సీఈవో ఎ.కె.రావ్, గ్రామ సర్పంచ్ కోయ సాయిరాజా, ఎంపీడీవో రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు కడియాల నరసింహారావు, జన్మభూమి కమిటీ సభ్యులు కంఠమనేని రాజశేఖర్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పొన్నవరంలో తాగునీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఓఎస్‌డీ భవాని శంకర్



ముస్లిం సంక్షేమ పథకాలను తెలియజేస్తూ బ్యానర్‌లను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

మైనార్టీల అభ్యున్నతికి చంద్రబాబు పెద్ద పీట

నందిగామరూరల్: మైనార్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని మండల టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని మాగల్లు ఖాశింఅండ్ ఖాశిం వృద్ధాశ్రమంలో నందిగామ చందర్లపాడు మండలాల మసీదు కమిటీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను గ్రామాల్లో ముస్లింలకు తెలియజేయాలన్నారు. మసీదులకు ప్రహరీలు, శ్మశానవాటికలు, ఫెన్సింగ్, ఈద్గాల అభివృద్ధిపై కమిటీ సభ్యులతో మాట్లాడారు. సెప్టెంబర్ 3 నుంచి మైనార్టీ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో ఇంటికి ఇంటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దుల్హన్, స్కాలర్‌షిప్‌లు, ఇమామ్‌మౌజ్‌లకు జీతభత్యాలతోపాటు ముస్లిం విద్యార్థుల ఉన్నత విద్యపై సబ్సిడీతో కూడిన పథకాలపై రిక్షా బ్యానర్‌లను వారు ఆవిష్కరించారు. రిక్షావాలాలకు బ్యానర్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ నాయకులు సుల్తాన్ బాషా, నాగుల్‌మీరా, మహబూబ్, పక్రుద్దీన్, జానిమియా, మీరాహుస్సేని తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

కంచికచర్ల: కంచికచర్ల మండలంలో నాలుగు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరైనట్టు పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్ చెప్పారు. కంచికచర్ల, బత్తినపాడు, పేరకలపాడు గ్రామాల్లో నిర్మాణ పనులు ప్రారంభించామని, మున్నలూరులో త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఒక్కొక్క పంచాయతీ భవనాన్ని 15 లక్షలతో నిర్మిస్తున్నామన్నారు. వీటిలో గ్రామ పంచాయతీ నిధులు 1.50 లక్షల రూపాయలు కాగా, మిగతా 13.50 లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి కేటాయించినట్టు చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజకుమారి తదితరులు

‘మీ ఇంటికి మీ భూమి’ని సద్వినియోగం చేసుకోండి

వీరులపాడు: మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని భూమి సమస్యలు ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజకుమారి అన్నారు. మంగళవారం వీరులపాడు మండలం జగన్నాథపురంలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అడంగల్, వన్‌బీలలో తప్పులు ఉంటే ఈ కార్యక్రమంలో సవరించుకునే వీలుందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులకు ఒన్‌బీలు అందించామని, వాటిని పరిశీలించుకునే రైతులు సమస్యలుంటే దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేవు వెంకట్రావమ్మ, టీడీపీ నాయకులు నన్నపనేని వెంకటేశ్వరరావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల			
టమాటో	38	38	ఉల్లిపాయలు	23	21
వంగ	24	24	గోరు చిక్కుళ్లు	20	20
బెండ	15	16	దోస	10	10
పచ్చిమిర్చి	14	14	సొరకాయ	8	8
బజ్జీ మిర్చి	20	20	అరటికాయ	8	8
కాకర	12	13	చామ దుంప	26	25
బీర	14	14	మునగకాయ	5	5
కాలిఫ్లవర్	19	17	కంద	25	26
క్యాబేజి	19	19	బీట్‌రూట్	22	22
క్యారెట్	49	49	కీరదోస	20	20
దొండ	18	18	బీన్స్	56	56
బంగాళ దుంప	14	14	కాప్సికం	48	45
			చిలకడ దుంప	22	26



పత్తి చేనును పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

పత్తిలో అంతర పంటలు సాగు చేయాలి

చందర్లపాడు : పత్తిలో అంతర పంటలను సాగు చేయాలని విజయవాడ వ్యవసాయ శిక్షణా కేంద్రం అధికారి పద్మజ అన్నారు. మంగళవారం మండలంలోని పున్నవల్లి గ్రామంలో సమగ్ర పంట యాజమాన్యంపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. ప్రధానమంత్రి పసల బీమాయోజన, పంట సంజీవని కార్యక్రమాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రసాద్, ఏఈవో రమేష్, లక్ష్మణ్, సర్పంచ్ కోట భాస్కరరావు, ఉప సర్పంచ్ వాసిరెడ్డి వంశీ తదితరులు పాల్గొన్నారు.



కంచికచర్ల మండలంలో ఉపాధి హామీ పథకం అమలుపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కూలీల వేతనాలు, రిజిష్టర్ల నిర్వహణ, పంట కుంటలు ఏర్పాటు, మొక్కల పెంపకం, శ్మశానాల అభివృద్ధి గురించి సమీక్షించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వైపీ రెడ్డి, ఏపీడీ వై.సుభాషిణి, ఏపీవో మీనాక్షి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.
(కంచికచర్ల)



గణపతి ఉత్సవాల్లో పాటించాల్సిన నియమాలను ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేస్తున్న సీఐ

గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

నందిగామ : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో కమిటీ సభ్యులు నిబంధనలను పాటించాలని సీఐ పి.వి.రమణ పేర్కొన్నారు. నందిగామ మండలంలో గణపతి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు నిర్వహణపై పోలీసులకు తెలియజేయాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించే డీజే సౌండ్ బాక్సులను ఉపయోగించకూడదని హెచ్చరించారు. విగ్రహాల నిమజ్జనాల వివరాలను కమిటీ సభ్యులు తెలపాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి వేళ కమిటీ నిర్వాహకులు విగ్రహాల వద్ద సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారీగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలి, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురల వాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న రాజ్యాంగవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్‌ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్‌ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిఏ/ఏస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సినిమాలు

కమల : జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ : లై
సాయికృప : నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,950 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,554 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,250 (కేజీ)

నత్తనడకన ఎత్తిపోతల పనులు

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని ఎత్తిపోతల పథకాల పనులు నత్తనడకన సాగడంతో ఆయా పథకాల కింద ఉన్న రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ పథకాల పనులు ఎక్కడివి అక్కడ ఉండటంతో వాటిపై ఆశలు వదులుకున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి బోరులు మోటార్ పంపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. అవకాశం లేని ప్రాంతాలలో అద్దెకు ట్యాంకర్లు తీసుకుని మొక్కలు నాటుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలకు కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నా క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, దృష్టి సారించకపోవడంపై రైతులు అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు. ఇటీవల ప్రభుత్వం వేదాద్రి ఫేజ్-2, ధర్మవరప్పాడుతండా, రావిరాల తదితర గ్రామాల్లోని ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయించినప్పటికీ అటు పాలకులు, ఇటు ఉద్యోగులు అ పనులు పూర్తి చేయించడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికార పార్టీ కార్యకర్తలు మాత్రం ఈ ఎత్తిపోతల పథకాలను త్వరగా పూర్తిచేయకపోతే వచ్చే ఎన్నికలలో ఆయా గ్రామాల్లో రైతులల్లో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సత్వరం ప్రజాప్రతినిధులు స్పందించి పనులు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.



వేదాద్రిలో బోరు ఏర్పాటు చేసుకుంటున్న రైతులు



ధర్మవరప్పాడుతండాలో ట్యాంకర్లతో నీరు తెచ్చుకుని మొక్కలు వేస్తున్న రైతులు

పోలీసుల అనుమతి తప్పనిసరి



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో వినాయక పందిళ్లను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి తెలిపారు. ఆ మేరకు మంగళవారం గ్రామాల్లో మైక్‌ల ద్వారా ప్రచారం చేయించారు.
- జగ్గయ్యపేటరూరల్

ఎన్నికల ప్రచారంలో ఉదయభాను, రక్షణనిధి

జగ్గయ్యపేట: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను కోరారు. కాకినాడలో మంగళవారం పలు వార్డుల్లో వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీని ఓడించి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ప్రచారంలో తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో కె.అగ్రహారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంపెనీ వైద్యాధికారి కేశవప్రసాద్ 90 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సర్పంచ్ ఐదుమళ్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.
- జగ్గయ్యపేటరూరల్

రోహన్ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో....



విశ్వభారతి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక రోహన్ మల్టీ స్పెషాలిటి డెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. దంత సంరక్షణపై డాక్టర్ సంజయ్‌కృష్ణ అవగాహన కలిగించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జె.తిరుపతిరావు పర్యవేక్షించారు. - జగ్గయ్యపేట

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

జగ్గయ్యపేట: బైక్‌పై వెళ్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని బండిపాలెం గ్రామ నివాసి ఒంటిపులి నరసింహారావు కుటుంబానికి చంద్రన్నబీమా పథకం కింద మంజూరైన రూ.5లక్షల పరిహారాన్ని ఎమ్మెల్యే సోదరుడు, వ్యాపారవేత్త శ్రీరాం సాయిప్రసాద్ మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మృతుడి తండ్రి చెన్నయ్యకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ నేతలు కె.రమేష్, టి.శివరామ్, జే.శేషగిరి, జే.సత్యం, జి.నరేంద్ర, బి.కృష్ణ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సోదరుడు సాయిప్రసాద్

ప్రభుత్వ నిర్ణయం... అక్రమార్కులకు వరం



ట్రాక్టర్ రశీదులను పరిశీలిస్తున్న వీఆర్వో



కర్మాగారం పేరుతో ఉన్న రశీదు

జగ్గయ్యపేటరూరల్: మీ సేవలో డబ్బులు చెల్లించి ఉచిత ఇసుక తరలింపునకు ప్రభుత్వం కొత్తగా తీసుకున్న నిర్ణయం అక్రమార్కులకు వరంగా మారుతుందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రభుత్వం ప్రయోజిత పథకాల నిర్మాణాల కోసం అందుబాటులో ఉన్న క్వారీల నుంచి ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతులు మంజూరు చేసింది. మండలంలోని వేదాద్రి, రావిరాల ఇసుక క్వారీలకు ప్రభుత్వ అనుమతి లేనప్పటికి మండల అధికారులు అక్కడి నుంచి ఇసుక తరలింపునకు కూపన్లు లబ్ధిదారులకు అందచేసే విషయంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. లబ్ధిదారుల కంటే ముందే ట్రాక్టర్ యాజమానులకే స్లిపులు ఇచ్చారు. మండల పరిధిలోని ఒక కర్మాగారానికి సోమవారం ఉచిత ఇసుక తరలించేందుకు నిబంధనలు తొక్కి వందలాదిగా కూపన్లు ఇచ్చారు. దాన్ని ఆసరా చేసుకున్న ట్రాక్టర్ యజమానులు ఒక కూపన్‌కు ఒక ట్రిప్పు తోలాల్సి ఉన్నప్పటికీ పట్టించుకునే వారు లేకపోవడంతో ఒకే స్లిపు మీద ఐదు నుంచి ఆరు ట్రిప్పులు ఇసుక తరలించారు. పెద్దయెత్తున ట్రాక్టర్‌లు తిరగడంపై సమాచారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది ట్రాక్టర్‌ల వద్ద ఉన్న స్లిప్పులను పరిశీలించగా అవి అన్ని ముక్త్యాల సమీపంలోని ఒక కర్మాగారానికి తోలుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు.

దీనిపై ఎంపీడీవో ప్రసాద్‌ను వివరణ కోరగా నేటి నుంచి కూపనులు నిలిపివేశామని, అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం నిబంధల మేరకు మీ సేవలలో నగదు చెల్లించి ఇసుక తోలుకోవాలని సూచించారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

వత్సవాయి: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి చేపట్టే మిలియన్ మార్చ్ వాల్‌పోస్టర్లను ఉపాధ్యాయ సంఘ నాయకులు పీవీడీఎల్ నరసింహారావు మంగళవారం, భీమవరం జడ్పీహెచ్ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు అజ్మీరు శ్రీనివాసరావు, ఎస్‌కె హుస్సేన్, ఆనంద్, రవి, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.



సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా సాయిప్రసాద్ జన్మదినోత్సవం

జగ్గయ్యపేట: ఎమ్మెల్యే సోదరుడు, వ్యాపారవేత్త శ్రీరాం సాయిప్రసాద్ జన్మదినోత్సవాన్ని అభిమానులు, టీడీపీ కార్యకర్తలు మంగళవారం నిర్వహించారు. జగ్గయ్యపేట ఏఎంసీ డైరెక్టర్ నూకల బాలకృష్ణ, ఆర్యవైశ్య యువజన సంఘం జాయింట్ సెక్రటరీ పబ్బిశెట్టి బాజ్జీ తదితరులు సాయితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు.

సీఐ నాయుడు శుభాకాంక్షలు

జగ్గయ్యపేట: ప్రముఖ వ్యాపారవేత్త, ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాం సాయిప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు స్థానిక శ్రీలక్ష్మీ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో జరిగాయి. జగ్గయ్యపేట సీఐ వి.వి.వి.ఎల్.నాయుడు, కౌన్సిలర్ చారుగుండ్ల కొండా, జిల్లా ఆర్యవైశ్య సంఘం నేత కొత్తా పురుషోత్తం, వాసవీ క్లబ్ అధ్యక్షుడు సీఎస్సార్ ప్రసాద్, కోశాధికారి కొత్తా సురేష్ సాయితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.



సాయికి స్వీటు తినిపించి శుభాకాంక్షలు చెబుతున్న ఏఎంసీ డైరెక్టర్ బాలకృష్ణ, బాజ్జీలు



సాయిప్రసాద్‌తో కేక్ కట్ చేయిస్తున్న సీఐ నాయుడు

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 22వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 22వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి
తిరుమల -ఆనందోబ్రహ్మ
సత్యనారాయణ - జైజానకినాయక
మినీసత్యనారాయణ - ఫిదా



బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో మూతపడిన ఇండియన్‌బ్యాంకు

బ్యాంకుల బంద్

నూజివీడు టౌన్: ఉద్యోగుల సమ్మెతో నూజివీడు పట్టణంలోని ప్రభుత్వరంగ బ్యాంకులు మూతపడ్డాయి. బ్యాంకులవిలీన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరుతూ దేశవ్యా ప్తంగా సమ్మెకు తొమ్మిదిబ్యాంకు ఉద్యోగుల ఉమ్మడి సంఘం యునైటెడ్ ఫోరమ్‌ఆఫ్ బ్యాంకుయూనియన్స్ పిలుపునివ్వడంతో అన్నిబ్యాంకులు మూతపడ్డాయి.

చాట్రాయిలో: చాట్రాయి మండలంలోని మంగళవారం భారతీయస్టేట్‌బ్యాంకు, కేడీసీసీ బ్యాంకు, సప్తగిరిబ్యాంకు, చనుబండ, కోటపాడుల్లో ఇండియన్‌బ్యాంకులు, పోలవరం ఆంధ్రా బ్యాంకు మూతపడ్డాయి. సీఐటీయూ మండలకార్యదర్శి ఆదిమూలం నాగమోహనశర్మ, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి కొమ్ముఆనంద్, ధనుష్ తదితరులు సమ్మెచేస్తున్న ఉద్యోగులకు మద్దతు తెలిపారు.

విస్సన్నపేటలో: విస్సన్నపేటలో బ్యాంకులవద్ద సీఐటీ యూ ఆందోళన చేపట్టింది.ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి వి.నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరణ, విలీనం చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆకుల శ్రీనివాసరావు, బంకాకానూ సన్యాల్, గోపి, మేకల జ్ఞానరత్నం, ఎం.రమేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న డాక్‌సేవక్‌ల ఆందోళన

నూజివీడు: సమస్యలసాధనకు సమ్మెబాటపట్టిన గ్రామీణ డాక్‌సేవక్‌ల ఆందోళన 7వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామీణ్‌డాక్‌సేవక్ సంఘఅధ్యక్షులు జగన్నాధంవాకిలయ్య మాట్లాడుతూ డాక్‌సేవక్‌ల సిబ్బందికి 8గంటల పనిని కల్పిస్తూ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, లక్ష్యాల అమలు పై వత్తిడిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్‌సేవక్‌సంఘం కార్యదర్శి ప్రత్తిపాటి చిన్నప్ప, వేల్పుల వెంకటేశ్వర్లు, పి.నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సారథి, ప్రసాద్ పాల్గొన్నారు.



తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత దావులూరి లక్ష్మీనారాయణకు నివాళులర్పిస్తున్న అట్లూరి రమేష్

టీడీపీ సీనియర్ నేత 'దావులూరి' మృతి

నూజివీడు రూరల్: నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో తెలుగుదేశంపార్టీ సీనియర్‌నేత దావులూరి లక్ష్మీనారాయణ మంగళవారం మృతిచెందారు. ఆయనమృతి టీడీపీకి , పల్లెర్లమూడి గ్రామానికి తీరనిలోటని, ఆయన పార్టీకిఎనలేని సేవలు అందించారని పార్టీనాయకులు నివాళులర్పించారు. టీడీపీ నేతలు అట్లూరి రమేష్, యనమదల దాసు, పొలిమెట్ల శివ, పెదర్ల సోమబ్రహ్మం, పలువురు పార్టీ కార్యకర్తలు లక్ష్మీనారాయణ మృతికి తమప్రగాడసానుభూతిని తెలియజేస్తూ నివాళులర్పించారు.

కమ్ముకుంటున్న కరువు ఛాయలు

- వర్షాభావంతో ప్రశ్నార్థకంగా మెట్టసాగు
- పంటలకు అందని సాగునీరు ■ తగ్గిన వరిసాగు విస్తీర్ణం
- నీరు లేక బోసిపోతున్న చెరువులు
- ఆగిరిపల్లి మండలంలో గుదిబండగా మారిన వ్యవసాయం

(ఆగిరిపల్లి)

మెట్టరైతు కరువుకోరల్లో చిక్కుకునే ఛాయలు కనిపిస్తున్నాయి. ఖరీఫ్ ఆరంభంనుంచి వర్షాభావ పరిస్థితులు వల్ల వ్యవసాయం ఒడిదుడుకుల్లో సాగుతోంది. అడపాదడపా కురిసిన వర్షాలపై ఆశతో రైతులు సాగుకు ఉపక్రమించారు. తగిన మోతాదులో వర్షాలు లేకపోవడంవల్ల ఏఒక్క సాగునీటి చెరువులోకి నీరుచేరలేదు. ఫలితంగా రైతులు వరిసాగుకు ప్రత్యామ్నాయంగా మెట్టపైర్లు సాగుచేశారు. అయినా ఆరుతడిపంటలకు సరిపడా చినుకులు కూడా రాలకపోవడంతో ఈ పంటలను కాపాడుకోవడం కూడా రైతులకు కష్టసాధ్యంగా మారింది. జూన్‌మాసంలో 110 మిల్లీమీటర్లవర్షపాతానికి 87మిల్లీమీటర్లు, జులైలో 224 మిల్లీమీటర్లకు 224 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదుకాగా ఆగస్టమాసంలో మాత్రం 220మిల్లీమీటర్ల సగటువర్షపాతానికి కేవలం 80 మిల్లీమీటర్లవర్షపాతమే ఇప్పటివరకు నమోదైంది. దీంతో వ్యవసాయం రైతుకు గుదిబండగా మారింది. గత మూడేళ్ళుగా ఈ ప్రాంతంలో వర్షపాతం తగ్గుముఖం పట్టడంతో వరిసాగు క్షీణిస్తూ వచ్చింది. సరాసరి మండలంలో 2,300హెక్టార్‌లలో సాగుచేయాల్సిన వరి ఈ ఏడాది సరాసరి 1690 హెక్టార్‌లకు పడిపోయింది. ఇందులోనూ ఇప్పటికి 1100 హెక్టార్‌లలో మాత్రమే వరిసాగవ్వగా 2,500 హెక్టార్‌లలో వరికి ప్రత్యామ్నాయంగా వేరుశెనగ, మొక్కజొన్న, మినుము, జొన్న, పత్తివంటి పంటలను సాగుచేశారు.



అమ్మవారిగూడెంలో నీరులేక బోసిపోయిన ఊర చెరువు

సకాలంలో వర్షాలులేక పోవడానికి తోడు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతుండటంతో కురుస్తున్నకొద్దిపాటి వర్షాలు మెట్ట పైర్లను ఆదుకోలేక పోతున్నాయని రైతులు వాపోతున్నారు. వర్షాల మందగమనంతో బోర్లు కింద సాగుకూడా ప్రశ్నార్థకంగా మారింది. భూగర్భజలాల మట్టం పూర్తిగాపడిపోయి బోర్లనుంచి కూడా నీరురాని పరిస్థితి ఏర్పడింది. రైతులు విచక్షణారహితంగా వాడిన రసాయన ఎరువులఫలితంగా భూమిలో సేంద్రియకర్బనశాతం తగ్గిపోయి నేలస్వభావం దెబ్బతిని పోషకాల లోపంతోకూడా పైర్లు ఎదుగుదల లేకుండా పోతున్నాయి. మండలంలో పలుప్రాంతాల్లో ఇప్పటికే 200నుంచి 250 అడుగులలోతుకు బోరుబావులనీటిమట్టం పడిపోయింది. ఈ పరిస్థితుల్లో మెట్ట పైర్ల సాగుఅగమ్యగోచరంగా మారింది.

వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగుచేయాలి

ఆగిరిపల్లి: మెట్టప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్న దృష్ట్యా వరికిప్రత్యామ్నాయంగా ఆరుతడిపంటలు సాగుచేసుకుంటే మేలని మండల వ్యవసాయశాఖ అధికారి జి.విశ్రీనివాసరావు చెప్పారు. కొమ్మూరుగ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవరిలో స్వల్పకాలిక రకాలను నేరుగావితడం వల్ల నీరు, సమయం, ఖర్చు ఆదాఅవుతుందన్నారు. గ్రామంలో వేరుశెనగవిత్తనాలను గొర్రుద్వారా విత్తేపద్ధతిని పరిశీలించారు. ఈ పద్ధతిలో విత్తడం వల్ల విత్తన మోతాదు తగ్గటమే కాకుండా విత్తనాలు వరుసలోనూ, సమానదూరంలోనూ, సమాన లోతులోనూ పెట్టడం ద్వారా అధికదిగుబడులు వస్తాయన్నారు.ఈ



గొర్రు ద్వారా వేరుశెనగ విత్తనాలు వేసే విధానాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణ అధికారి కె.ధనబాబు, ఎంపీఈవో పి.సూర్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

కూరగాయల సాగులో అధిక దిగుబడులు

నూజివీడు రూరల్: ఆధునికసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తక్కువ విస్తీర్ణంలో కూరగాయల సాగులో అధికదిగుబడులను సాధించే విధానంపై నూజివీడు మండలవ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చిత్తూరుజిల్లా నుంచి వచ్చిన సీఆర్పీ కె.గంగాధర్‌రావు రైతులకు వివరించారు. మంగళవారం మండలంలోని తుక్కులూరు గ్రామంలోని కారుమంచిరాజుకు చెందిన పదిసెంట్లస్థలంలో మోడల్‌కూరగాయల సాగువిధానాన్ని పరిశీలించారు. పదిసెంట్ల స్థలంలో ముల్లంగి, క్యారెట్, బంగాళదుంప, బీర, సొర, చిక్కుడు, తోటకూర, పాలకూర, గోంగూరు, బెండ, వంగ, కంది, ఆముదం, మునగ, కరివేపాకు, పండ్లమొక్కలు సాగుచేసి అధిక లాభాలను ఆర్జించవచ్చున్నారు. గడ్డిజాతి, తీగజాతి, ఆకుకూరలు, కూరగాయలు, బహువార్షికాలు తక్కువ స్థలంలో సాగుచేయటం ద్వారా దిగుబడులు పొందవచ్చున్నారు.. రైతుకు నికర ఆదాయంతోపాటు ఇంటిల్లపాది ఆరోగ్యకరమైన కూరగాయలు,పండ్లు తినటం వల్ల మంచిఆరోగ్యంతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎమ్ రేణుక, వ్యవసాయశాఖ అధికారులు



మోడల్ కూరగాయల సాగు విధానం పై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ బృందం

ఆంజనేయకుమార్, ఈ పద్ధతిపై అవగాహన కల్పించగా వ్యవసాయసహ యసంచాలకులు ఎమ్డీ నిషాద్‌అహ్మాద్, ఏవో భవానీ, ఏఈవో శివపార్వతి, ఎంపీఈవో పూర్ణ చంద్రరావు, జిల్లాలోని పలువురు సాఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

బయోమెట్రిక్ పక్కా అమలుకు చర్యలు

ఎంఈవో పి.రత్నకుమార్

(ఆగిరిపల్లి)



ప్రశ్న:ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రి క్‌అమలు అపహాస్యం పాలవుతోంది. దీన్ని గాడిలోపెట్టేందుకు ఎటువంటి చర్యలు చేప డుతున్నారు?

జ: కొన్నిగ్రామాల్లో సిగ్నల్స్‌అందక బయోమెట్రిక్ అమలుకావడం లేదు. ఆయా ప్రాంతాల్లో సిగ్నల్స్‌వున్న సిమ్‌లు ఏర్పాటుచేసి బయోమెట్రిక్ పక్కాగా అమలుచేస్తాం. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు కూడా బయోమెట్రిక్‌ను అమలుచేస్తున్నాం. రాష్ట్రంలో బయోమెట్రిక్ అమల్లో ఆగిరిపల్లి మండలం 3వ స్థానంలో ఉంది.

ప్రశ్న: కొత్తగా ఏర్పాటుచేసిన పాఠశాలలకు నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారా?

జ: మండలపరిధిలోని నరసింగపాలెం ఎస్సీకాలనీలో వట్టిగుడిపాడు శాంతినగర్‌లో కొత్తగా పాఠశాలలు ఏర్పాటు అయ్యాయి. ఈ పాఠశాలలకు పక్కాభవనాల నిర్మాణంకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరుకావాల్సి ఉంది.

ప్రశ్న: ప్రాథమిక పాఠశాలస్థాయిలో క్రీడాభివృద్ధికోసం ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

జ: చిన్నారుల్లో క్రీడానైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అన్నిప్రాథమిక పాఠశాలలకు క్రీడావస్తువులతో కూడిన కిట్‌లు ఇప్పటికే పంపిణీ చేశాం. ప్రతిరోజూ విద్యార్థులతో ఆటలు ఆడించాలని ఆదేశాలిచ్చాం.

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 23	పచ్చిమిర్చి - రూ.22	కంద - రూ.28
బెండ - రూ.17	బంగాళదుంప - రూ.16	క్యారెట్ - రూ.28
బీర - రూ.15	చామదుంప - రూ.29	దొండ - రూ.22
కాకర - రూ.13	ఉల్లిపాయలు - రూ.24	ఆకుకూర కట్టలు - రూ.2
టమాట - రూ.40	దోస - రూ.13	చిక్కుడు - రూ.32
		బీట్‌రూట్ -25
		బీన్స్ - రూ.60

ఉపాధ్యాయులకు శిక్షణ

ఆగిరిపల్లి: నిర్మాణాత్మక విద్య పై మంగళవారం స్థానిక జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.టెలికాన్ఫరెన్స్ నిర్వహించి బోధనా అంశాల పై తరగతులు నిర్వహించారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట



ఆర్డీవో రంగయ్యను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ముసునూరు: రైతులసంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి సమర్ధవంతంగా అమలుచేస్తుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నూజివీడు ఆర్డీవో చెరుకూరిరంగయ్య అన్నారు. మంగళవారం కొర్లకుంట లో సర్పంచ్ మనోజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన మీఇంటికి మీభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు గ్రామసభలో రైతులనుంచి వచ్చిన అర్జీలు, ఎన్నిసమస్యలు పరిష్కరించారు, తదితర వివరాలను తహసీల్దార్ కె.బీసీతారామ్‌ను అడిగి ఆర్డీవో తెలుసుకున్నారు. గ్రామసభలను ఉద్దేశించి ఆర్డీవోరంగయ్య మాట్లాడుతూ రైతులభూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ఈ గ్రామసభలను ప్రభుత్వం రెవెన్యూశాఖ ద్వారా చేపట్టిందని, భూములకు సంబంధించిన ఎటువంటి సమస్యలైనా రైతుల అర్జీలరూపంలో సమర్పించాలన్నారు. గ్రామసభలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించటం జరుగుతుందన్నారు. తహసీల్దార్ బీసీతారామ్‌ను కొర్లకుంట నాయకులు, ఆర్డీవోరంగయ్యలు ఘనంగా సన్మానించి అభినందించారు.

మీ ఇంటికి మీ భూమి గ్రామ సభలో ఆర్డీవో చెరుకూరి రంగయ్య

అదేవిధంగా ఎంపీపీ మల్లిపెద్దివిజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, సొసైటీఅధ్యక్షులు మూల్పూరి నాగవల్లేశ్వరరావు, సర్పంచ్ మనోజ్‌కుమార్ తదితరులు ఆర్డీవోరంగయ్యను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ గ్రామసభలో పాస్‌పుస్తకాల మంజూరు కోసం 37అర్జీలు, అడంగల్ సవరణకు 59 అర్జీలు, ఆధార్ అనుసంధానానికి 17అర్జీలు వచ్చాయి.

నూజివీడులో

నూజివీడు రూరల్: స్థానిక విక్టోరియాటౌన్‌హాల్లో మంగళవారం మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ డి.వనజాక్షి మాట్లాడుతూ నూతన పాస్‌పుస్తకాల కోసం 15అర్జీలు, పాస్‌పుస్తకాల్లో సవరణల కోసం రెండుఅర్జీలు, అడంగల్లో సవరణల కోసం 11 అర్జీలు, భూమిసర్వేకోసం రెండుఅర్జీలు అందినట్టు తెలిపారు. గొల్లపల్లి రఘునాథస్వామిదేవాలయ ఈవో పామర్తిసీతారామయ్య, రైతులు పాల్గొన్నారు.

పోతనపల్లి గ్రామంలో

చాట్రాయి: పోతనపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన మీఇంటికి మీభూమిగ్రామసభలో 30మంది రైతులు తమభూముల రికార్డులలోని తప్పులనుసరిచేయాలని దరఖాస్తులు అందజేశారు. తహసీల్దార్ జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డిరాఘవరెడ్డి, జన్మభూమికమిటీసభ్యులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

పిన్నమరెడ్డిపల్లిలో

ఆగిరిపల్లి: పిన్నమరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన మీఇంటికి మీభూమి గ్రామసభలో రైతులు రెండుదరఖాస్తులు సమర్పించారు. తహసీల్దార్ సి.హెచ్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ గ్రామసభలో ఆరుగురు కౌలురైతులకు రుణఅర్హతపత్రాలు, ఇద్దరు రైతులకు ఈపట్టాదార్‌పాస్‌పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ కొవ్వలిమాధవితదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురంలో పల్లెనిద్ర



సీతారాంపురంలో మొక్కలునాటుతున్న అటవీశాఖ అధికారి బెనర్జీ

ఆగిరిపల్లి: జిల్లాఅటవీశాఖ అధికారి పి.జె బెనర్జీ మండలపరిధిలోని సీతారాంపురం గ్రామంలో మంగళవారం రాత్రిపల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో మొక్కలునాటి ఆరోగ్యఉపకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. గ్రామస్థులతో మమేకమై గ్రామాభివృద్ధి ప్రణాళికపై మండలస్థాయి అధికారులతో సమీక్షించారు. గ్రామానికి అవసరమైన మౌలికసదుపాయాల కల్పనలో అధికారులు కీలకపాత్ర పోషించాలని, ప్రతిచిన్నసమస్యను పరిష్కరించేందుకు చొరవచూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సి.హెచ్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో గౌసియాబేగం, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరావు, గ్రామసర్పంచ్ అత్తిమురళీమోహన్‌రావు పాల్గొన్నారు.

వేల్పుచర్ల గ్రామంలో

ముసునూరు: వేల్పుచర్ల గ్రామంలో సోమవారం రాత్రిమండలప్రత్యేక అధికారి వి.ఎస్ సత్యనారాయణ, తహసీల్దార్ కె.బీసీతారామ్, ఎంపీడీవో కె.పార్థసారథిలు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలుకాలనీల్లో సమావేశాలు ఏర్పాటుచేసి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్థులుపలుసమస్యలను అధికారులదృష్టికి తీసుకువచ్చారు.

అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయండి

ముసునూరు: బీజేపీ జాతీయఅధ్యక్షుడు అమిత్‌షా విజయవాడ పర్యటనను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని జిల్లాయువజన ప్రధాన కార్యదర్శి పేర్లప్రశాంత్ అన్నారు. మంగళవారం మండల బీజేపీ సమావేశాన్ని కటారి సుశేశ్వరరావు అధ్యక్షతన ముసునూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఈనెల 28,29, 30 తేదీల్లో అమిత్‌షా విజయవాడ పర్యటన సందర్భంగా గన్నవరం నుంచి విజయవాడకు భారీబైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఈ ర్యాలీలో యువకులు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఆముదాల ఇస్సాకు, మాదలచినవెంకటేశ్వరరావు గుడివాడ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



చాట్రాయి: చనుబండ జడ్పీ హైస్కూల్ నుంచి వేరువేరు పాఠశాలలకు బదిలీఅయిన 8మంది ఉపాధ్యాయులకు మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. హెచ్.ఎం చంద్రకుమార్ మాట్లాడుతూ బదిలీ అయిన 8మంది ఉపాధ్యాయులు ఎంతో అంకితభావంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారని వారి సేవలను ఈ ప్రాంతప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు.

ట్రిపుల్‌ఐటీలో అవగాహన సదస్సు

నూజివీడు టౌన్: దొంగతనాలను నివారించేందుకు పోలీస్‌శాఖ రూపొందించిన లాక్డ్‌హౌస్ మోనటరింగ్ సిస్టమ్ యాప్‌పై నూజివీడు ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో అవగాహన సదస్సును నిర్వహించారు. పట్టణ ఎస్సై వెంకట్‌కుమార్ ఆధ్వర్యంలో ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లోని విద్యార్థినీ విద్యార్థులకు ఈ యాప్‌పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ వి.విదాను, పీఆర్వో సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా

నూజివీడు టౌన్:సాంకేతికకారణాలతో నూజివీడు పట్టణంలో తాగునీటి సరఫరా రోజువిడిచి రోజు నిర్వహించనున్నట్లు నూజివీడు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జునరావు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీనుండి నీటిసరఫరా పట్టణంలో రోజురోజు విడిచి రోజు జరుగుతోందని పట్టణవాసులు ముందు స్తుచర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

స్థల పరిశీలన

విస్సన్నపేట: అంగన్‌వాడీకేంద్రాల్లో ఆరోగ్యవంతమైన ఆకుకూరలు పెంచి వాటిని బాలింతలకు, గర్భవతులకు, పిల్లలకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగావున్న స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో జి.రాణి, సిడిపివో ఇందిరాకుమారి ఈ స్థలాన్ని పరిశీలించారు.

కూలీల అధిక వేతనాలకు కృషి చేయాలి

చాట్రాయి: జాతీయ ఉపాధిహామీ పథకం కూలీలకు అధికవేతనాలు అందించేందుకు ఫీల్డ్‌అసిస్టెంట్‌లు శ్రద్ధవహించాలని ఎమ్డీవో నాగేశ్వరరావు కోరారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఉపాధిహామీ పథకం ఫీల్డ్‌అసిస్టెంట్‌ల సమావేశంలో ఎమ్డీవో మాట్లాడుతూ మండలంలో ఉపాధిహామీకూలీలకు రోజువేతనం రూ.80నుండి రూ.130వరకు మాత్రమే పొందుతున్నారని తగినంత పనిచేస్తే రూ.197వరకు చెల్లించటానికి అవకాశం ఉందన్నారు. ఉపాధిపనులు ఉదయం నుంచి 3 గంటలు మాత్రమే చేస్తున్నారని, ఇంకా గంటనుంచి 2 గంటల సమయం పనిచేస్తే రూ.197వరకు కూలీ వస్తుందని వారికి అవగాహన కల్పించాలన్నారు.



అక్విడెక్ట్ పనులు పరిశీలించిన 'అట్లూరి'

చాట్రాయి: చింతలపూడి ఎత్తిపోతల పొడిగింపు పథకం నిర్మాణపనుల్లో భాగంగా మండలంలోని చీపురుగూడెం గ్రామంవద్ద తమ్మిలేరుపై నిర్మించనున్న అక్విడెక్ట్ మట్టిపరీక్షల పనులను మంగళవారం అట్లూరి రమేష్‌చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ అట్లూరి రమేష్ పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జలవనరులశాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చొరవతో చింతలపూడి ఎత్తిపోతల పొడిగింపు పథకం ద్వారా 2.45లక్షల ఎకరాల భూములు సస్యశ్యామలం కానున్నాయన్నారు. ఈ పథకం ద్వారా 12వేల చెరువులకు నీరు అందుతుందని, ఏడాదిలో రెండుపంటలు పండి ఈ ప్రాంతం డెల్టాగా మారుతుందని, రైతుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బొట్టు రామచంద్రరావు, టీడీపీ నాయకులు విజయచౌదరి, చీకటి చెన్నారావు, మండలవు జగదీష్, బొట్టు లక్ష్మణరావు, సర్పంచ్ ఘంటసాల మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పంచాయతీ పారిశుధ్య సిబ్బంది, నీటిసరఫరా సిబ్బంది

జీతాలు విడుదల చేయాలని ఆందోళన

విస్సన్నపేట: విస్సన్నపేట గ్రామపంచాయతీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్న తమకు గత రెండునెలలుగా జీతాలు చెల్లించటం లేదని ఎంపీడీవో జి.రాణికి కాంట్రాక్ట్‌సిబ్బంది వినతిపత్రం అందజేశారు. విస్సన్నపేట గ్రామపంచాయతీలో ని పారిశుధ్యసిబ్బంది, నీటిసరఫరా సిబ్బంది మొత్తం 22మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమకు రెండునెలలుగా జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఎంపీడీవో తెలిపారు. కార్యనిర్వహణ అధికారిని అడగ్గా టెండర్లు ఇంకా జరగలేదని, జీతాలు చెల్లింపు అప్పటివరకు సాధ్యం కాదని తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు జీతాలు వెంటనే విడుదల అయ్యేలాగా చర్యలు తీసుకోవాలన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో రాణి, బ్యాంకర్లు

కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

విస్సన్నపేట: కార్పొరేషన్‌రుణాల కోసం మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో జి.రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుట్రేల, కలగర, వేమిరెడ్డిపల్లి, తెల్లదేవరపల్లి, చంద్రుపట్ల, కొర్లమండ పంచాయతీలపరిధిలోని దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారు. సుమారు 500మందికి పైగా దరఖాస్తుచేసుకోగా 251మంది ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారు. ఎస్సీకార్పొరేషన్ కు 96మంది, ఎస్టీ కార్పొరేషన్ కు 44మంది, బీసీ కార్పొరేషన్ కు 68మంది, కాపు కార్పొరేషన్‌కు 38మంది, ముస్లిం మైనార్టీలకు సంబంధించి ఐదుగురు హాజరు అయ్యారు.

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా

2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం

3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా

4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్

5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ

7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ

8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు

10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ

12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్

14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్

15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ

16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43

17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)

18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అసోం

19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ

20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ

22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్

23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ

24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ

26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు

27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ

29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ

31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు

35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు

36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)

37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976

39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్

40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500

41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ

42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)

45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు

46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50

47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ

48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్‌ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్‌ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
● శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - పిదా
శ్రీకృష్ణ - ఆనందోబ్రహ్మ
వెంకట్రామా - జయ జానకి నాయక

శిథిలావస్థలో నాడెపు తొట్టెలు


ఆంజనేయపురంలో ధ్వంసమైన నాడెపు తొట్టె

■ నిర్మించిన కొద్ది రోజులకే ధ్వంసం ■ ప్రభుత్వ లక్ష్యానికి గ్రహణం
■ పరపతితో పనులు కైవసం ■ నాశిరకంగా నిర్మాణం
■ బిల్లుల కోసం అధికారులపై ఒత్తిడి
■ తిరువూరు మండలంలో ప్రజాధనం దుర్వినియోగం

(తిరువూరు)

మండలంలో ఉపాధిహామీ పథకంకింద పలు గ్రామాల్లో చేపట్టిన నాడెపు కంపోస్టు తొట్టెల నిర్మాణం మూణ్నాళ్ల ముచ్చటగా తయారైంది. నిర్మాణంలో తగు నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతో అవి నిర్మించిన కొద్దిరోజులకే శిథిలావస్థకు చేరుతున్నాయి. గ్రామాల్లోని చెత్తనుంచి ఎరువులు తయారీకి ఈ నాడెపు కంపోస్టులు ఉపయుక్తంగా ఉంటాయి. మండలంలో మొత్తం 1054 నాడెపుతొట్టెలు మంజూరు అవ్వగా ఇప్పటి వరకు 213 తొట్టెల నిర్మాణం పూర్తిచేశారు. మరో 138 తొట్టెలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఒక్కొక్క తొట్టి నిర్మాణానికి రూ.15వేలు కేటాయిస్తారు. కొన్ని గ్రామాల్లో కొందరు నాయకులు అధికారులపై తమ పరపతి ఉపయోగించి నాడెపు తొట్టెల నిర్మాణ పనుల్ని చేజిక్కించుకున్నారు. ఈ నాయకులు నాశిరకంగా తొట్టెలు నిర్మించడంతో పనులు పూర్తిఅయిన కొద్దిరోజులకే శిథిలం అవుతున్నాయి. ఇటీవల కొందరు నాయకులు నాడెపు తొట్టెల బిల్లుకోసం అధికారులపై వత్తిడి తెస్తుండటంతో అధికారులు బిల్లులు చేస్తే తమ పీకకు ఏంచుట్టుకుంటుందో అనే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఒక గ్రామ స్థాయి నాయకుడు తాను నాశిరకంగా నిర్మించిన నాడెపుకంపోస్టు తొట్టెలు పగుళ్లు ఇచ్చినా వాటికి బిల్లులు చెయ్యాలని స్థానిక అధికారుల్ని వత్తిడి చేస్తుండటంతో పాటు అధికార పార్టీకి చెందిన ఒక ప్రజాప్రతినిధితో సిఫార్సు చేయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



బ్యాంక్ ఉద్యోగుల ఆందోళన

తిరువూరు: బ్యాంక్‌లు ప్రైవేటీకరణ యోచన విరమించాలని డిమాండ్ చేస్తు స్థానిక బ్యాంక్ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. మంగళవారం స్థానిక స్టేట్‌బ్యాంక్ వద్ద తిరువూరు, గంపలగూడెం, తదితర బ్యాంక్‌ల ఉద్యోగులు నినాదాలు చేశారు. బ్యాంక్‌ల విలీనం వలన ఉద్యోగుల సంఖ్య తగ్గడంతో పాటు వారిపై పనిభారం పడుతుందని, ఇటువంటి విధానం విడనాడాలని ఉద్యోగులు నినదించారు. బ్యాంక్ ఉద్యోగుల 17 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్‌చేశారు.

ఉత్సవాల నిర్వాహణలో జాగ్రత్తలు పాటించండి

తిరువూరు: వినాయక చవితి పురస్కరించుకొని నవరాత్రి ఉత్సావాలు నిర్వహించే భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివిధ ప్రాంతాల్లో వినాయకవిగ్రహాల ఏర్పాటుకు అనుమతులు కోరుతున్న ఉత్సావ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

టాటాట్రస్టు సేవలు సద్వినియోగం చేసుకోవాలి


సదస్సులో ప్రసంగిస్తున్న స్వామిదాసు

తిరువూరు: నిరుపేదలకు సత్వర వైద్యసహాయం అందించేందుకు విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శ్రీనివాసరావు(నాని)టాటాట్రస్టు ద్వారా లక్షరూపాయల వరకు వైద్యసేవలు పొందేందుకు అవకాశం కల్పించారని, ఈ ట్రస్టు సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు అన్నారు. మంగళవారం స్థానిక షిర్డిసాయి కల్యాణ మండపంలో టాటాట్రస్టు సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో స్వామిదాసు మాట్లాడుతూ పేదలకు వైద్యసహాయం అందించడంలో వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. ఏఎంసీ ఛైర్మన్ తాళ్ళూరి రామారావు మాట్లాడుతూ టాటాట్రస్టు రూరల్ ప్రాంతాలకే పరిమితం అవ్వడంతో సెమీ అర్బన్ అయిన తిరువూరు ప్రాంత లోని పేదలకు ట్రస్టు సేవలు అందటం లేదన్నారు. ఏఎంసీ సూచనను ట్రస్టు ప్రతినిధులు ట్రస్టు నిర్వాహకుల దృష్టికి తెస్తామన్నారు. తిరువూరు, గంపలగూడెం జడ్పీటీసీ సభ్యులు కిలారు విజయబిందు, దిరిశాల వెంకటకృష్ణారావు, ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు ప్రసంగించారు.

రైతులకు సత్వర సేవకే గ్రామసభలు


ఈపాస్‌పుస్తకం అందిస్తున్న తహసీల్దార్

తిరువూరు: రైతులకు చెందిన సాగుభూముల సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు మీఇంటికి మీభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అక్కపాలె గ్రామంలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. సభలో పలువురు రైతులకు మంజూరు అయిన ఈపాస్‌పుస్తకాలు అందించారు. సర్పంచ్ దోమతోటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



ఎ.కొండూరు: మీ ఇంటికి మీభూమి కార్యక్రమం ద్వారా రైతులకు నేరుగా సేవలు అందుతాయని ఎవరూ కూడా దళారులను నమ్మి మోసపోవద్దని ఎ.కొండూరు తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు. రామచంద్రాపురం పంచాయతీ కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. సదస్సులో రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉటుకూరు, దుందిరాలపాడులో



గంపలగూడెం: ఉటుకూరు, దుందిరాలపాడులో మంగళవారం మీ ఇంటికి మీభూమి గ్రామసభలను నిర్వహించారు. ఈసందర్భంగా ఉటుకూరులో 129 అర్జీలు, దుందిరాలపాడులో 69 అర్జీలు రైతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై.వి ప్రసన్నలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ షేక్ హుస్సేన్, సర్పంచ్‌లు చావా నిర్మల, మోదుగు శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు విధుల బహిష్కరణకు నిర్ణయం

తిరువూరు: స్థానిక కోర్టు బార్‌రూమ్‌లో బార్‌అసోసియేషన్ అత్యవసర సమావేశం బార్ అధ్యక్షుడు రాజవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ హైకోర్టు 2012 సంవత్సరానికి ముందు నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులు రోజువిడిచి రోజు వాయిదాలు వేస్తు పరిష్కరించాల్సిందిగా ఇటీవల జారీ చేసిన సర్క్యులర్ వల్ల కక్షిదారులు, న్యాయవాదులు ఇబ్బందులకు గురైయ్యే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఈ సర్క్యులర్‌కు నిరసనగా జిల్లా బార్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా ఈనెల 23, 24 తేదీలలో కోర్టు విధులు బహిష్కరించాలని బార్ సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గోగిరెడ్డి కృష్ణారెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

రుణాలు నేరుగా అందించాలి


నిమ్మనపూడికి వినతిపత్రం ఇస్తున్న క్షవర వృత్తిదారులు

తిరువూరు: క్షవర వృత్తిదారులకు నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ రుణాలు బ్యాంక్‌లనుంచి కాకుండా నేరుగా అందించాలని కోరుతూ రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ నిమ్మనపూడి విజయకుమార్‌కు క్షవర వృత్తి దారులు వినతి పత్రం అందించారు. మంగళవారం ఎ.కొండూరు మండలం, స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని వృత్తి దారులు తమ సమస్యలను వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ నాయీబ్రాహ్మణసంఘం అధ్యక్షుడు సోమవరపు వీరాస్వామి, తరిగొప్పల హుస్సేన్, జమలారావు ఆంజనేయులు, సుంకర కృష్ణ, బుద్దవరపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్పీ ఎడమకాలువకు నీరు వదలాలి

గంపలగూడెం: తాగునీటి అవసరాలకు కృష్ణానదీ యాజమాన్య కమిటీ బోర్డు ఛైర్మన్ శ్రీవాత్సవ్‌ను విజయవాడ గేట్‌వే హోటల్‌లో ఎన్ఎస్పీ ఎడమకాలువ కమిటీ ఛైర్మన్ వై. పుల్లయ్య చౌదరి, తదితరులు మంగళవారం కలిశారు. ఈసందర్భంగా తాగునీటి అవసరాల నిమిత్తం సాగర్ నుంచి ఎన్ఎస్పీ ఎడమకాలువకు నీరు వదలాలని శ్రీవాత్సవ్‌ను కోరారు. ఈకార్యక్రమంలో బోర్డు డైరెక్టర్ చటర్జీ, కుడికాలువ కమిటీ ఛైర్మన్ భుజంగరాయుడు, అపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ళగోపాలకృష్ణ, గొరసాని రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్వ్యూల సందర్భంగా మాట్లాడుతున్న ఎంపీపీ

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ఎ.కొండూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలోని పంచాయతీ సెక్రటరీలు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అర్హత పత్రాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ వాసం మునియ్య, ఈవోపీఆర్డీ రూహిన్నీరాణి, గ్రామసర్పంచ్ నాగపద్మ, గడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


పత్తిపంట ను పరిశీలిస్తున్న ఏఓ సురేష్‌కుమార్, తదితరులు

పత్తి పైరులో ఎర్రనల్లి, తెల్లదోమ

గంపలగూడెం: పత్తిపైరులో ఎర్రనల్లి, తెల్లదోమ ఉనికిని గుర్తించామని వ్యవసాయాధికారి వల్లభనేని హరీష్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆర్లపాడు, గుళ్ళపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భం గా ఏఓ మాట్లాడుతూ వీటి నివారణకు మెగాఫిక్స్ డైడ్ లీటరు నీటికి 2 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎండుతెగులు నివారణకు ట్రైకోడెర్మావిరిడి ద్రావణాన్ని వాడి దీనిని అరికట్టవచ్చన్నారు. అనంతరం గంపలగూడెం వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండలంలోని పురుగుమందుల డీలర్ల సమావేశంలో ఏఓ మాట్లాడుతూ అనుమతిలేని ఉత్పత్తులను విక్రయించడం, అనుమతి లేకుండా పోషకాలను విక్రయించడం నేరమన్నారు.